

అలనాడు సమర్థ రామదాసుగా ఛత్రపతి శివాజీని తయారుచేసి ప్రపంచానికి అందిస్తూ, పృథ్వీమీద అనేకచోట్ల హనుమంతుని మందిరాలు నిర్మించారాయన, హనుమదోపాసన ఆనాటి వారికి అందించిన ఆ మహనీయుడే నేడు శ్రీరామశర్మఆచార్యగా తిరిగి జన్మించి గాయత్రిని గుర్తుచేస్తూ, వేలవేల గాయత్రీ శక్తి పీఠాల్నీ - ప్రజ్ఞాపీఠాల్నీ నిర్మింపజేసి గాయత్రి మంత్రాన్నందిస్తూ నేటి మానవాళిని రక్షించేది దీనికి మించి మరొకటిలేదని చెప్తూ, మనల్ని ఈ విషపూరిత వాతావణం నుంచి కాపాడేందుకు ఆ దయామయుడు **తక్షణం మానవ అయస్కాంతాన్ని తయారుచేసుకో**మని ప్రత్యేక సూచననందించారు. ఈ గాయత్రీ శక్తిధారలు ఎంత అద్వితీయమైన మహిమోపేతమైనవంటే మనల్ని అద్భుతమైన అయస్కాంతాల్లాగా మార్చి వేయగలవు. నిరంతరము సూర్య కిరణాల ద్వారా మొత్తం పృథ్విని తడుపుతూ మునుపటి కంటే ఎన్నో వేల రెట్లు శక్తివంతమై ఈ విశేష కాల ప్రభావంతో మనచుట్టూ వెల్లువలా ప్రవహిస్తున్నాయి. **యిలాంటి సమయము గతంలో రాలేదు.** పృథ్వీగ్రహ చరిత్రలో మొట్టమొదటిసారిగా వచ్చిన ఈ అపూర్వ అవకాశాన్ని జారవిడుచుకొని ఎవరైనా చేయగలిగిందేమీ లేదు తీవ్ర పశ్చాత్తాపంతో కోట్ల సంవత్సరాలు కుమిలిపోవడం తప్ప. నాలుగు భాగాల ఈ **'శ్వాస మహావిజ్ఞాన్'** లోని అనేక **రహస్యమయ ఆధ్యాత్మికాంశాలు** యింకా ప్రపంచానికి తెలియనే తెలియవు. అందరికీ అందించాలనే బాధ్యత తీసుకున్న వారు పరమ గురువులకు మిక్కిలి ప్రీతి పాత్రులవుతారు.



**- సమర్థ సద్గురు వేదపీఠం**
తెనాలి

# గాయత్రీ మహామంత్రము
# మెరుస్తోన్న రహస్య వజ్రాలు



ద్వితీయ ముద్రణ :
అరవిందో జయంతి సందర్భముగా .......
అగష్టు 15 - 2003

సర్వస్వామ్యములు ప్రకాశకులవి

వెల : రూ. 24/-

## శుభాభినందనలు

కమల ఆర్ట్ ప్రింటర్స్ సిబ్బంది ఎంతో ఉత్సాహంగా
ప్రింటింగ్ పనులు వగైరా సకాలంలో పూర్తిచేసి
మాకెంతో సహకరించనందుకు వారికి
మా ప్రత్యేక శుభాభినందనలు తెలుపుకొంటున్నాము.



ఏ జన్మలోని పూర్వపుణ్యమో
దివ్యాత్మల దర్శనభాగ్యము మాత్రమే కాక
మహామహితాత్మల దివ్యవాణిని వినగలిగే శక్తినిస్తూ
వారి మహత్తర మహావాక్యాల్ని పుస్తకరూపంలోకి
మార్చే అమోఘ ప్రయత్నాన్ని సఫలం చేస్తూ
ఏమీ తెలీనివారిలా ఉంటూ
అజ్ఞానంతో పిచ్చి అడుగులేస్తోన్న మాకు
ప్రేమగా, తోడుగా ఉంటూ నడిపిస్తోన్న
శ్రీ భగవాన్ మారెళ్ల శ్రీ రామకృష్ణ
గురుదేవుల పాదపద్మములకు
శతసహస్రాధిక పాదాభివందనాలర్పిస్తున్నాము.

— అక్కరాజు వెంకటేశ్వర ప్రసాద్
" సురేష

ప్రతులకు
**సమర్థ సద్గురు వేదపీఠము**
చిన్న మసీదు వెనుక, ప్లాట్ నెం. బి 135,
అమరావతి ప్లాట్స్ తెనాలి - 522 202
☎ 08644 - 25947, 55287 ☎



నా చేత
హిమాలయాలలో నివసిస్తున్న గురుసత్తా
అనేక సాధనలను చేయించి వాటికి కావలసిన
వనరులను ఎలా సమకూర్చి పెట్టిందో,
కుండలినీ జాగరణకు
పాత్రత పెంచుకుంటున్న సాధకులకు తగిన రీతిలో
మార్గదర్శన చేసే సంపూర్ణ బాధ్యత
రాబోయే 200 సం॥ వరకు నాది.

- శ్రీరామశర్మఆచార్య



## సమర్థ సద్గురు వేదపీఠము ద్వారా ప్రచురింపబడిన మహా గ్రంథాలు

| | |
|---|---|
| ☛ అశ్వినీ సూక్త సహిత శ్వాస మహా విజ్ఞాన్ (ఓ అత్యవసర రహస్యమయ విజ్ఞానము) ఒకటవ భాగము | 24 - 00 |
| ☛ ఓ అత్యవసర రహస్యమయ శ్వాస మహా విజ్ఞాన్ (రెండవ భాగము) | 33 - 00 |
| ☛ తక్షణం మానవ అయస్కాంతాన్ని తయారుచేసుకోండి ! (శ్వాస మహా విజ్ఞాన్ మూడవ భాగము) | 33 - 00 |
| ☛ గాయత్రీ మహా మంత్రము - మెరుస్తోన్న రహస్య వజ్రాలు (శ్వాస మహా విజ్ఞాన్ - నాల్గవ భాగము) | 24 - 00 |
| ☛ త్వరత్వరగా యోగికులంలో చేరండి ! యోగిక్ ఫ్లయింగ్ (సమర్థ సద్గురుని రహస్య ఆహ్వానమిది) (శ్వాసమహావిజ్ఞాన్ - ఐదవ భాగము) | 33 - 00 |
| ☛ సాయినాథునికి ఆకలిగా ఉందట ! అన్నం పెట్టగలవా ? (ఓ అత్యవసర రహస్యమయ సందేశము) | 5 - 00 |
| ☛ రహస్యవాణి ద్వారా సమర్థ సద్గురు స్పర్శ | 42 - 00 |
| ☛ సాయికి నీవు శిష్యుడివా ? భక్తుడివా ? (సాహసవంతులకు సమర్థ సద్గురుని రహస్య సందేశము) | 24 - 00 |
| ☛ రహస్య కిరణాలు | 33 - 00 |
| ☛ మహామహిమోపేత మహాస్తోత్రాలు | 24 - 00 |
| ☛ మహాశూన్యోపాసన (ఓ మహత్తర రహస్యోపాసన) | 33 - 00 |
| ☛ ఋషి ప్రణాళికలో సంధ్యావందనము మరియు శ్రీ విద్యా రహస్యనామ లాలిత్యానుగ్రహదీపిక | 15 - 00 |
| ☛ గోప్యాతి గోప్యమైన, పరమ రహస్యకరమైన శ్రీ దత్తాత్రేయ వజ్రకవచము మరియు సకల ఆపదల నుంచి వజ్రకవచంలా కాపాడే స్థల ప్రదక్షిణలు | 24 - 00 |
| ☛ విద్యార్థులను వివేకానందులుగా మార్చే అశ్వినీసూక్త మహిమ (విద్యార్థి లోకానికే సంచలనాత్మక శుభవార్త) | 24 - 00 |
| ☛ శ్రీ యోగమాయా మహాత్మ్యం (భక్తులను శిష్యులుగా మార్చే కీలక స్తోత్రాలు) | 24 - 00 |

# ముందుమాట

**ప్రియమైన ఆత్మబంధువులారా !**

భారతదేశానికి రత్నగర్భ అనే పేరుంది. అనంతమైన సంపద భారతీయుల సొంతము. దాని వారసులం మనమే. యిక్కడున్న హిమాలయాలలో అనేకమంది ఋషీశ్వరులు వేల వేల సంవత్సరాల నుంచీ సంతతధారగా అమృతమయమైన మహావిద్యల్ని మనవైపు ప్రసరింపజేస్తున్నారు. గురుపరంపర నేటికీ మన మధ్య మసలుతూ పాత్రత కలిగిన మానవులను వారిలో చేర్చుకుంటూ వస్తున్నారు. ఈ గురు సాంప్రదాయం కూడా మన భారతీయతలోనే కనిపిస్తుంది. ప్రపంచంలో యింకెక్కడాలేదిది. నేడు ఈ కలియుగ కలుషిత వాతావరణ ప్రభావం వల్ల గురువు యొక్క ప్రాముఖ్యత - ప్రాధాన్యత మర్చిపోయాం మనం. ఆ 'గురు' శబ్దాన్ని చాలా అసహ్యకరమైన వాతావరణంలో అలవోకగా వాడిపారేస్తున్నాం. దాన్ని బట్టి కూడా మనకర్థమౌతుంది మనం గురువునెంత చులకన చేస్తున్నామో ! తిరిగి ఆ గురు సాంప్రదాయాన్ని యింటింటా ప్రతిష్ఠింపజేసేందుకు, పృథ్విని స్వర్గంగా మార్చివేసేందుకు అమోఘమైన ఋషి ప్రణాళిక చకచకా సాగిపోతోంది. మన మధ్య చిత్ర విచిత్రమైన మార్పులు జరుగుతున్నాయి. మీరు గమనించుకోవట్లేదు. మీరు గమనించనంత మాత్రాన ఋషి ప్రణాళిక ఆగదు. అపురూపమైన, అతి శక్తివంతమైన మహావిద్యలు సైతం విరివిగా అందరికీ అందించబడు తున్నాయి. ఈ విషయంలో అనేక ఆధ్యాత్మిక సంస్థలు నిద్దర్లుపోతున్నాయి. బహుశ వారికివేవీ తెలుసుండకపోవచ్చు. ఎవరినీ కించపరిచేందుకు యిలా వ్రాయడంలేదు. సహజంగానే అద్భుతాలుగానీ, మహాకార్యాలుగానీ యిలా నిశ్శబ్దంగా జరిగిపోతాయి. ఓ అద్భుతమైన రక్షణ వలయంలో

'హిమాలయన్ మాస్టర్స్' బృహత్ప్రణాళికతో కార్యక్రమాన్ని రూపొందించుకొని నిర్వహిస్తూ పోతున్నారు. వారి ప్రేరణతోనే యిలా అనేక విషయాలు కొందరి ద్వారా నిశ్శబ్దంగా, అతి మామూలుగా అందించ బడుతున్నాయి. శ్రీ కృష్ణుని కన్నతల్లి యశోదకు ఆ జగద్గురువు తన విశ్వరూపం చూపించినా మళ్ళీ మర్చి పోయి మామూలు తల్లిలా మారిపోయి అయన్ను రోటికి కట్టేసింది. అర్జునుడే పక్కనున్న అవతార పురుషుణ్ణి గుర్తుపట్టలేదు. మరి మనమోలెఖ్ఖ ?

సూర్యుణ్ణించి యోగవిద్యను అందుకున్న పతంజలి మహర్షికంటే యోగి ఎవరున్నారు ?

*సహపూర్వేషామపిగురుః - కాలేన అనవచ్ఛేదాత్ - తస్యవాచకః ప్రణవః*

గురువులందరికీ గురువు ఓంకారమే. ఏ గురువైనా ఆ ఓంకారం లోంచి పుట్టినవాడే అని చెప్పాడాయన. 'అ'కార 'ఉ'కార 'మ' కారాలతో ఏర్పడ్డ ఆ 'ఓం' కారాన్ని మనం ప్రేమతో దత్తాత్రేయుడని పిలుచుకుంటాం. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపాల్లో ఉన్న ఆ గురువే ఆకాశాన సూర్యుడిగా కనిపిస్తుంటాడు. ఆ సూర్యుడియొక్క అత్మ 'సవిత'. దాన్ని ఉపాసన చేసే గతంలో అనేకమంది అక్షయపాత్రల్నీ, శమంతకమణుల్నీ పొందారు. శ్రీరాముడంతటి వాడికే అదిత్య హృదయం సమయానికుపయోగపడింది. అలాంటి మహావిద్యను నేడు మీకందిస్తూ 'తక్షణం మీరా వలయంలోకి దూరిపొండ'ని ప్రత్యేక సూచన చేస్తున్నారు.

**పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు 21వ శతాబ్దం ఉజ్వల భవిష్యత్తు అని చెప్పారు.**

ఎవరికీ ఉజ్వల భవిష్యత్తు ? ఆయనందించిన అమృతవిద్యను అందుకున్న వారికి. ఓ క్లాసులో 60 మంది పిల్లలుంటే అందరూ పాసవరు కదా ! గురువు చెప్తొన్న వాటిని అవగాహన చేసుకుంటే సరిపోదు. అచరణలో పెట్టగలగాలి. ఈ అయస్కాంత విద్యను త్వరత్వరగా ఎవరు నేర్చుకుంటారో రాబోయే అతి సమీప కాలంలో వారే గురువులు. ప్రపంచమంతా వారి చుట్టూ ఈ విద్యను నేర్చుకునేందుకు తహతహలాడుతూ తిరుగుతుంటుంది. అమరత్వాన్నిచ్చే అమృతవిద్యను నేర్పుతాం రమ్మంటే దాని పట్ల ఉత్సాహం చూపలేకపోతున్నామంటే ఏమనాలి ? అది మీ తప్పుగాదు. అర్జునుడే తప్పించుకోబోయాడు. జగద్గురువును పక్కనుంచుకొని కూడా 'నా వల్ల కాదు. నేను చేయలేన'ని చతికిలబడ్డాడు. అప్పుడు జగద్గురువు మన ప్రతినిధి అయిన అర్జునుడితో చెప్పిన మాటలు కాస్త గుర్తు చేసుకుందాం.

"అర్జునా యిది నేను చేయలేను అని కదా ! అంటున్నావు ? దాని వల్ల ఎంత ప్రమాదంలో యిరుక్కుంటావో తెలుసా ? నీకు యిహము - పరము రెండూ పోతాయి - భ్రష్టుడివౌతావు ఆలోచించుకో" అన్నాడు. సరిగ్గా ఆ పదాలు నేటి మానవజాతికి చక్కగా వర్తిస్తాయి. భయపడకండి ! పారిపోకండి ! మీ జీవితాలు ధన్యమై, మీ భవిష్యత్తులు ఉజ్వలంగా గొప్పగా మారాలంటే నిర్లక్ష్యంతో పక్కకెళ్ళిపోకండి !" మీరెక్కడున్నారో అక్కడే వుండి గురువులేం చెప్తున్నారో విని ఆత్మసాక్షిగా, శక్తి వంచన లేకుండా ఆచరణలో పెట్టండి ! మీ శరీరాలు అయస్కాంతంగా మారిపోతాయి. ఏ రోగమూ మిమ్మల్ని బాధించదు. యితరుల రోగాల్ని మీరు పోగొట్టగలుగుతారు. ఏ సమస్యా మిమ్మల్ని వేధించదు. యితరుల సమస్యల్నీ, కష్టాల్నీ మీరే పోగొట్ట గలుగుతారు. మీ ద్వారా అనేకమంది సంస్కరింపబడతారు. మీ ద్వారానే భారతదేశం జగద్గురుపీఠాన్ని అధిరోహించబోతోంది. ఆచంద్రార్కం మీరు యిప్పుడు చూపించిన ధైర్యము, సాహసము, ఉత్సాహములు చిరస్థాయిగా మిగిలిపోతాయి. అతి సమీపకాలంలో ఆ విషయాన్ని ప్రపంచం గుర్తిస్తుంది. మీ వంశీయులంతా మిమ్మల్ని గురించి చాలా గొప్పగా చెప్పుకుంటారు.

యింకోటి కూడా జరగబోతోంది. ప్రపంచ దేశాలన్నీ మనదేశం వైపు గుంపులు గుంపులుగా రాబోతున్నారు యీ విద్య నేర్చుకొనేందుకు.

యిక్కడికొచ్చి నేర్చుకొన్న ఈ అయస్కాంత విద్యనే అక్కడివారికి విరివిగా పంచిపెడతారు. యిదంతా కేవలం కొద్దిపాటి కాలంలో మన కళ్ళముందే గబగబా జరిగిపోతుంది. మీరు యిప్పుడు గనుక యీ మహావిద్య పట్ల నిర్లక్ష్యవైఖరి చూపిస్తే - మీరు రాబోయే రోజుల్లో యిదే అమృతవిద్యను ఏ విదేశీయులనుంచో, ఏ పిల్లల నుంచో (వయస్సులో మీ కంటే చిన్నవారినుంచో) నేర్చుకోవలసి రావచ్చు. అదీ అనారోగ్యాలతో, అశాంతితో కుమిలిపోతూ నలిగిపోతూ చేసేది లేక నేర్చుకోవల్సివస్తుంది. ఆలోచించుకోండి ! అప్పుడే నేర్చుకొంటారో - యిప్పుడు త్వరపడి యీ వలయంలోకి జొరబడిపోతారో గురువులంతా మీకే వదిలేశారు. యథేచ్ఛసితథాకురు. 'మీకేది బాగుందనిపిస్తే అదే చేయండి'.

దీనికి కులమతాలవంటివేమీ ఆటంకం కాదు. వయో పరిమితి లేదు. మన గత జీవితచరిత్రతో సంబంధం లేదు. యీ విశేష సమయంలో పుట్టడమే మన అదృష్టము. యింతకు మించిన మరో అవకాశం యింతలా వస్తుందనేందుకు నాకైతే నమ్మకం లేదు. అదృష్టవంతులు ఎవరో వారే అమృత విద్యకు వారసులు.

పరిత్రాణాయ సాధూనాం వినాశాయుచ దుష్కృతాం
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే ॥

జగద్గురువు యొక్క అశ్వాసన యిది. శ్రీ శ్రీరామశర్మ ఆచార్యుల వారాశించే ఉజ్జ్వల భవిష్యత్ ఖచ్చితంగా ఏర్పడి తీరుతుంది. సూక్ష్మ జగత్తులో ఎప్పుడో జరిగి పోయిందది. ఎటొచ్చీ ఆ సువర్ణమయ దైవీయ వాతావరణంలో మీరుంటారో లేదో అది చూసుకోండి ! సాధువులకు అనుకూలమైన వాతావరణమది. మరి మనం అలాంటి సాత్వికత, దైవీ లక్షణాలతో ఉండ గలిగితే చాలు. అవి మనకున్నాయో లేదో ఎవరికి వారే పరిశీలించుకోవాలి మరి.

మీ

# గాయత్రీమంత్రము - మెరుస్తోన్న వజ్రాలు

నేడు మానవజాతి మొత్తం విలక్షణమైన విచిత్ర పరిస్థితుల్లో చిక్కుకుపోయివుంది. పేలబోతోన్న అగ్నిపర్వతం చుట్టూ యాదాలాపంగా మసలుతోన్న మనమూ, మన అమాయకపు చేష్టలు ముంచుకు రాబోతోన్న ప్రమాదాన్ని గుర్తించలేకున్నాము. అశాంతితో, అస్థవ్యస్థతతో, అననుకూల వాతావరణంతో యింత భీభత్సంగా తయారవడానికి మనమే కారణం. మన అపసవ్య ఆలోచనలే ఈ బాహ్య పరిస్థితుల నేర్పరచాయి. బాహ్య పరిస్థితులన్నీ కూడా అంతరంగిక మనోభూమి యొక్క ప్రతిబింబాలే అని మనమెంత తొందరగా అర్థం చేసుకుంటామో అంత తొందరగా ఈ వినాశకర పరిస్థితులనుంచి బయట పడగలం. అసలీ సూత్రం మీదే మొత్తం ఆధ్యాత్మికత కూడా ఆధారపడివుంది.

యింకో రకంగా చెప్పాలంటే పృథ్వీగ్రహ చరిత్రలోనే మొట్ట మొదటిసారి వచ్చిన ఈ పరిస్థితులు యావత్ మానవజాతికీ ప్రకృతి యిస్తోన్న ఓ సవాల్. ఎప్పుడూ కూడా సమర్థవంతుడికే సవాల్ ఇవ్వబడుతుంది. ఎటొచ్చి మన సమర్థత మనకి తెలియడం లేదు. మనిషిగా మనకివ్వబడ్డ శక్తి భాండాగారాన్ని మనం గుర్తించడం లేదు.

చిన్నప్పుడు కుట్టించుకున్న బట్టలు ఇప్పుడు సరిపోవు. పై తరగతిలో చేరినపుడు ఆ స్థాయి పుస్తకాల్ని సమకూర్చుకోవాలి. సమయం ఎప్పుడూ ఒకేలా వుండదు. ప్రాచీనకాలంలో మనిషి రాళ్ళతో ఆయుధాలు తయారు చేసుకొనేవాడు. తరువాత బాణాలు, ఖడ్గాలు తయారుచేసుకున్నాడు. మరి ఈనాడు? నేడు మనమున్న ఈ చిత్ర విచిత్ర మలుపు గురించి, ఈ విశేష సమయాన్నీ గురువ్వులుగా చలామణీ అవుతున్న వారే గుర్తించడంలేదు. అందుకే గురుదేవులు ఈ విషయం

చెప్తూ ఎంతో కలవరపాటుతో పీఠాధిపతులు నిద్దర్లు పోతున్నారు. అనేకమంది గురువృలు సైతం దీన్ని ఊహాయాలు సమయుంగానే భావిస్తున్నారు. మరికొంతమంది ఉపయోగపడని పనికిరాని ప్రాచీన సంప్రదాయాల్నీ పూర్వజుల ప్రతిష్ఠను నిలపడానికే మొండిగా తాము పాటిస్తూ, తెలివిగా సాటివారి చేతకూడా అదే చాదస్తాలు, అర్ధరహిత చేష్టలు చేయిస్తున్నారు. తీరా వీరంతా యీ విశేష సమయం దాటి పొయాక చేయగలిగేదేముంది? పశ్చాత్తాపంతో కుమిలిపోవడమేగా?

అనేకమంది ఋషులు, మహాత్ములు, దివ్యద్రష్టలు ఈ కాలాన్ని సంధికాలమని తెలిపారు. షోపెన్‌హర్, మదర్ షిప్టన్, జీన్ డిక్సన్, కీరో, ఎడ్గర్‌కేశీ, ప్రొఫెసర్ హరార్, హెచ్‌డబ్ల్యు, అరవిందులు, వివేకానంద, ఆర్మ్‌స్ట్రాంగ్, సయ్యద్ కుత్బు, నోస్టర్‌డామస్ వంటి దివ్యదృష్టి సంపన్నులు రానున్న కాలాన్ని తమ అతీంద్రియ స్ఫురణతో స్పష్టంగా దర్శించగలిగారు. వారి వాక్యాల్నిబట్టి మనం వెంటనే మేలుకోవాలి. మానసిక స్థితి మార్చుకోవాలి. లేకపోతే మిగిలేది ఏటీ ఉండబోదు.

అంతేగాక శ్రీ మద్భాగవతం, వాల్మీకి రామాయణం, హరి వంశపురాణము, మహాభారతము, బ్రహ్మంగారి కాలజ్ఞానము, ఖురాన్, ఓల్డ్ టెస్ట్‌మెంట్, బైబిలు, హనుమత్ కాలజ్ఞానము మొదలైన ధర్మగ్రంథాల్లో నేడు మన ముందున్న వాతావరణము, పరిస్థితులు కళ్ళకు కట్టినట్టుగా వర్ణించబడింది. యుగం మారేముందు ఎలా వుంటుందో ఆ సంధికాలం గురించి వర్ణింపబడిన మహద్వర్ణన నేడు మనమున్న ఈ పరిస్థితులకు అతికినట్లు సరిపోతాయి. దాని ప్రకారము ప్రచండ విషవాయువులు కమ్ముకురాబోతున్నాయి. మనం కాస్త విజ్ఞతనుపయోగించి చక్కటి నిర్ణయంతో మహాత్ముల వచనాల్ని ఆలకించాలి ! అలాగాక వారి సత్యవాక్కులను నిర్లక్ష్యపరిస్తే మనల్నెవరు కాపాడగలరు ?



ఈమధ్య మన విద్యార్థుల్లో ఓ కొత్తవర్గం బయలుదేరారు. ఆధ్యాత్మిక విషయాలు చెవిన పడగానే 'మీరు దేవుడ్ని చూశారా?' అంటూ కొన్ని ప్రశ్నలను అడుక్కుంటూపోతున్న ఓ విచిత్ర వ్యాధిగ్రస్థులు వారు. దీన్ని 'వివేకానంద ఫోబియో'గా గుర్తించారు మహాత్ములు. గ్రహగోళాల్ని, నక్షత్రమండలాల్ని దీనికి సంబంధించిన జ్యోతిర్విజ్ఞానాన్ని అషామాషీగా మాట్లాడుకుంటూ, అవకాశం ఉన్నప్పుడు అవహేళన చేస్తూ, పరమ పవిత్రమైన మహావిజ్ఞానాన్ని అవగాహనా లోపంతో బుర్రకెక్కించుకో లేకపోతున్నారు. జ్యోతిశ్శాస్త్ర రీత్యా ఈనాటి గ్రహస్థితి కూడా మనల్ని త్వరపడమని సూచిస్తోంది. ఏ మాత్రం ఆలస్యం చేసినా పశ్చాత్తాపపడవల్సి వస్తుందన్నారు.

మంచి మిత్రుడు. అమ్మవారి భక్తుడు. ప్రకృతినే గురువుగా తల్లిగా ఆరాధించే చక్కటి అవగాహనావేత్త జరిగేవన్నీ మంచికనీ Nature is always right అనే సూత్రాన్ని నమ్మిన కైలాష్ పట్నాయక్ ఓ కథ చెప్పేవారు. నిజానికి అది కథకాదు జరిగిన సంఘటనే. ఓ రోజు రాత్రి రెండుపిల్లులు పోట్లాడుకొంటూ, భీకరంగా అరుచుకొంటూ ప్రమాదవశాత్తు బావిలో పడ్డాయి. అర్ధరాత్రి జరిగిందది. తెల్లారేసరికల్లా ఒక పిల్లి ఎలాగోలా బయటకొచ్చేసింది. రెండోది బావిలోనే వుండిపోయి బయటపడాలని విఫలప్రయత్నం చేస్తోంది. మధ్యమధ్య హృదయ విదారకంగా అరుస్తోంది. ఆ అరుపుల్ని విన్న కైలాష్ బావి దగ్గర కొచ్చి లోపలికి తొంగిచూశాడు. బావిలో పిల్లి బయటపడేందుకు మార్గాన్ని చూస్తోంది. అంచుపట్టుకొని నీళ్ళలో పడిపోకుండా ఉండేందుకు ప్రయత్నిస్తోంది. జారిపడిపోతూ తిరిగి బావి అంచునున్న ఇటుక పట్టుకు వ్రేలాడుతోంది. ఎలా దీన్ని బైటకు తీయాలా అని ఓ బక్కెట్‌ని చిన్నగా దానికి సమీపంగా జారవిడిచాడు కైలాష్. ఎంత ప్రయత్నించినా ఆ బక్కెట్‌వైపు వచ్చేందుకు ప్రయత్నం చేయటం లేదాపిల్లి. ఆ బక్కెట్‌లో

పాలుపోసి వదిలాడు. పాలన్నం కలిపి పెట్టి పంపాడు. ఇలా రకరకాలుగా ప్రయత్నించాక ఇక విసిగిపోయి మానేశాడు. రెండు రోజులైంది. ఓ రోజు మధ్యాహ్నం భోజనం చేస్తోన్న అతనికి బావిలోంచి నీరసంగా వినిపించింది పిల్లి అరుపు. భోంచేయబుద్ధికాలేదు. వెంటనే తిరిగి మళ్ళీ దాన్ని బయటకు తీసే ప్రయత్నం చేశాడు. చిన్న తట్ట లాంటి దాంట్లో పాలన్నం కలిపిన పళ్ళెం వుంచి చిన్నగా పిల్లికి అందుబాటులోకి దించాడు. కదిలించకుండ చాలాసేపు అలా ఎదురుచూశాక మెల్లగా తట్టమీదకు వచ్చింది పిల్లి మహారాణి. ఆకలిగా ఉంది కాబోలు ఆదరాబాదరా తట్టలోని అన్నం తినటం మొదలు పెట్టింది. అదే అదననుకొని చిన్నగా తట్టను బైటకు లాగేశాడు కైలాష్.

ఇది చెప్పుకొనేందుకు పిల్లి కథలా అనిపించినా నిజానికిది మన కథే. దివ్యాత్ములు, మహర్షులు రకరకాలుగా మనల్ని ఈ మురికి కూపంనుంచి బైటపడేయ్యాలని చూస్తుంటే మనం మాత్రం ఆ చూరుపట్టుకోనో, ఆ మొత్తపట్టుకోనో వ్రేళ్ళాడుతూ వారి దివ్య హస్తాలను అందుకోకున్నాము. వారి ప్రయత్నాల్ని విఫలం చేస్తూ వారి ఆవేదన అర్థం చేసుకోకుండ, మధ్యమధ్యన గురువులను, దైవాన్ని నిందిస్తూ బ్రతుకులు వెళ్ళదీస్తున్నాము. ఇది ఎంతో విచారకరము కదా !

కాలానుసారము ఈ సమయంలో రెండు రకాలైన ఒత్తిడి పరిస్థితులేర్పడతాయి. మహా కాలపురుషుని నిర్దేశానుసారము రెండు ప్రచండ శక్తి ధారలు మనవైపు ప్రవహిస్తున్నాయి. విధ్వంసాత్మక శక్తిధారలు - సృజనాత్మకమైన శక్తిధారలు. మొదటివి నష్టపరచే ప్రభావం గలవి. రెండోవి స్వస్థపరిచే శక్తి గలవి. 1. సర్వత్రా వ్యాపించివున్న అవాంఛ నీయతలను ఎదిరించి ఓడించడం. 2. నవయుగసృజన - వ్యవస్థను ఆచరణలో పెట్టే సమర్థత చూపించడం.



మానవులందరూ చూట్టానికి ఒకేలా వున్నప్పటికీ వారి వారి స్థాయిల్లో చాలా తేడాలు కనిపిస్తాయి. కేవలం యితరులమీదే ఆధారపడే వారు ఎక్కువమంది కనిపిస్తారు. అలాంటివాళ్ల ఉన్నతి - పతనము వాళ్ల పక్కవాళ్లమీదే ఆధారపడివుంటుంది. రెండో శ్రేణి వాళ్లు తెలివైన వారైనప్పటికీ వారి ఆలోచనాసరళి కటిక స్వార్థమై ఉంటుంది. వారేది చేసినా దీనివల్ల నాకెంతొస్తుంది? ఆ పని చేయటంవలన నాకేమొస్తుంది? అనే ఆలోచనలే ఎక్కువగా చేస్తుంటారు. ఆఖరికి ఈ జపం చేస్తే నాకేం లాభం? ఆ యజ్ఞం చేయటం వల్ల నాకెంత ప్రయోజనం? అనే స్థాయి వరకు ఆలోచించగలిగే తెలివైన వారున్నారు. యిక మూడోరకం వారు ప్రతిభావంతులు. నియమాలను పాటిస్తూ సామూహిక ప్రయోజనాలకై పనులు చేస్తుంటారు. ఒక దేశంగానీ, రాష్ట్రంగానీ ఇలాంటివారి మీదే ఆధారపడి ప్రగతి సాధిస్తుంది.

ఈ మూడు రకాలకంటే హెచ్చుస్థాయిలో వున్నవాళ్ళు యింకోళ్ళున్నారు. వీరినే దేవ మానవులంటారు. మహాపురుషులన్నా వీళ్ళే. వీరిలో ప్రతిభ చాలా ఎక్కువగా ఉంటుంది. దాన్ని వాళ్ళు లోకకళ్యాణం కోసం, ఆత్మ పరిష్కారం కోసం వినియోగిస్తారు. అలాంటి మహాత్ముల్లో పరమపూజ్య గురుదేవులు శ్రీశ్రీరామశర్మ ఆచార్య మొట్టమొదటి శ్రేణికి తగిన వారనిపిస్తుంది. మనకోసం ఆయన ప్రతీ ఆర్షసాహిత్యాన్నీ సరళమైన భాషలో అనువదించి అందించారు. అదేమంత సామాన్య విషయంగాదు. వేదవ్యాసమహర్షి వ్రాసిన ప్రతి ఒక్క గ్రంథాన్నీ విడిచిపెట్టకుండా అనువదించి అందించారాయన మనకోసం.

అంతేగాదు వారి గురుదేవులు చెప్పిన నియమం ప్రకారం గాయత్రీ మంత్రజపం రోజుకి 8 గంటలు చేశారాయన. **అదీ మనకోసమే.**

భూమీమ్మీదున్న 800 కోట్లమంది సంతానానికి చెందేలాగున ఆ మాతృహృదయుల జపం సాగేది. అదయ్యాక దేశంలో వున్న ప్రముఖ గ్రంథాలయాలు కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, బొంబాయిల వంటి ప్రాంతాలనించి ఆయా గ్రంథాలయాల్లో ఉన్న ప్రతి పుస్తకాన్నీ చదివారాయన. ఇదంతా కాకుండా అతి సామాన్యుడికీ కూడా అర్థమయ్యేట్టు చక్కటి సున్నితమైన పదాలతో 3,652 పైగా పుస్తకాలు వ్రాశారాయన. అవీ మన కోసమే. గాయత్రీ పరివార్, యుగనిర్మాణ యోజన, శాంతికుంజ్, గాయత్రీ తపోభూమి, బ్రహ్మవర్చస్ అనే ఐదు పేర్లతో అత్యద్భుత ఆధ్యాత్మిక సంస్థల్ని స్థాపించి వాటిని నియంత్రిస్తూ దేశం మొత్తంలో 24,000 శక్తి పీఠాల్ని స్థాపించారాయన. అవన్నీ మనకోసమే. యింతేకాక వారి గురుదేవుల ఆదేశానుసారము కొంత కాలము స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్నారు. జైలుకు వెళ్ళారు. లాఠీ దెబ్బలు తిన్నారు. ఆ సందర్భంలో కొన్ని ముఖ్యమైన ఉత్తరాల్ని కొంతమంది నాయకులకు అందజేసే పనిలో పట్టుబడి చావుదెబ్బలు తిన్నారాయన. అది కూడా మనకోసమే. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, శంకర్ దయాళ్ శర్మ లాంటి వారి చేత పశ్చాత్తాప పడేలా చేశారాయన. 'నాకు కొద్ది కాలం ముందు ఈ మహర్షి యొక్క జ్ఞాననవనీతం లభించి వుంటే నా జీవితం యింకోలా వుండివుండేది' అని ఎంతో ఆవేదనకు లోనయ్యారు.

ఆయనంతటి ప్రతిభా సంపన్నులుగా మనల్ని మార్చేందుకు, తీర్చిదిద్దేందుకు మహత్తర సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ వైపు ఉత్సాహం చూపే అదృష్టవంతుల కోసం సాక్షాత్తూ మహాకాలుడే అన్వేషిస్తున్నాడు. ఎక్కడెక్కడి వాళ్ళనీ వెతికి పట్టుకుంటున్నాడు. ఋషి ప్రణాళికలో భాగంగా పృథ్వీగ్రహాన్నీ స్వర్గంగా మార్చివేయబోయే ఈ మహత్తర విశేష శుభసమయంలో శ్రీ రామశర్మఆచార్య మనల్నందరినీ



భాగం పంచుకునేందుకు ఆహ్వానిస్తున్నారు. వారి ఆహ్వానాన్నీ ఆవేదననీ, తపననీ అర్థం చేసుకోవాల్సివుంది. అది శుభ సూచకముగా గ్రహించాలి !

జంతు మానవుడిగా పరమ తుచ్ఛమైన స్థితిలో ఉన్న మనల్ని మానవులుగా, మహా మానవులుగా, దేవ మానవులుగా మార్చే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. పృథ్వీగ్రహ చరిత్రలో మొట్ట మొదటిసారి వచ్చిన ఈ విశేష సమయంలో పరిణామక్రమం వేగవంతం చేయబడుతోంది. యింతటి అపూర్వమైన ఈ మహదవకాశం కోసం యింతకాలం నిరీక్షించిన గురువులంతా మనల్ని పెద్దసంఖ్యలో భారీ ఎత్తున సంస్కరించేందుకు విఫలప్రయత్నాలు చేస్తున్నారు. వారి సంతానమైన మనల్ని ఋషులు దేవతలుగా తీర్చిదిద్దే సన్నాహాలు చేస్తున్నారు. రాబోయే సమీపకాలంలో సంభవించబోయే వినాశనం నుంచి మనల్ని కాపాడడం కోసం ఎన్నో మహామహా విద్యల్నీ, గొప్పగొప్ప విషయాల్నీ బహిర్గతం చేస్తున్నారు. ఏ విద్యైనా మొట్టమొదటిసారి అందచేయబడే ప్రయత్నంలో అది అందుకుంటున్నవాళ్ళు చాలా అదృష్టవంతులు. అదేవిధంగా ఆ మహా విద్యను అందుకుంటున్న వారికి దాని గొప్పతనం పట్ల సరియైన అవగాహన ఉండదు కూడా.

ప్రపంచాన్ని తన ఉపన్యాసాలతో ఒక ఊపు ఊపిన వివేకానంద, దానికి ముందు శ్రీ రామకృష్ణ పరమహంస నిర్యాణం తరువాత ఓ అద్దెయింట్లో వుంటూన్నప్పుడు కేవలం ఓ 8, 9 మంది మాత్రమే ఆయన ద్వారా దీక్ష పొందారు. వాళ్ళలో ఆయన గొప్పదనాన్ని గానీ, ఆయనచే స్వీకరించిన దీక్ష యొక్క విలువగానీ సంపూర్ణంగా అవగాహన ఐన వారెందరో ? అలాగే మనం కూడా ఋషులందిస్తున్న ఆ అమృతతుల్య అవకాశాన్ని జారవిడుచుకుంటే ఆ తరువాత కొన్ని కోట్ల సంవత్సరాలపాటు పశ్చాత్తాప పడవలసి వస్తుంది. ఋషులు,

**పరమగురువులు అందిస్తోన్న ఈ అమృత భాండాన్ని అందుకోలేకపోతే నష్టపోయేది అందిస్తోన్నవారు కాదు. ఖచ్చితంగా మనమే.**

సమర్థసద్గురు వేదపీఠం - తెనాలి నుండి ప్రకటింపబడుతున్న ఈ సమాచారము వారు కనిపెట్టినది కాదు. ప్రతీ వాక్యమూ గురువులయొక్క అహేతుకీ కృపకు నిదర్శనము. ఋషుల ఆవేదనకు అద్దం పట్టే ప్రయత్నమే తప్ప మరోటి కాదు. చెప్పినదే తిరిగి ఒకటి రెండుచోట్ల చెప్పినట్లనిపించినా పాఠకులు (సాధకులు) పెద్దమనసుతో అర్థం చేసుకోవాలి. ఈ యుగసంధి కాలంలో మనం ఏ మాత్రం శ్రద్ధ చూపించినా మన జీవిత గమ్యాన్ని చేర్చేందుకు అనువైన పరిస్థితుల్ని ప్రకృతి సిద్ధం చేసి వుంచింది. ఏ అర్హతలూ లేకుండా, కఠినమైన నిబంధనలతో పనిలేని విలక్షణ ఉత్తీర్ణతా పద్ధతి (Direct గా single sitting లో Degree పొందడం లాంటిది) 24 కోట్ల సంవత్సరాల తరువాత ఒక్కసారి మాత్రమే వస్తుంది. గురుతత్వాన్ని అందరికీ అందించే మహత్తరవకాశం యుగసంధి కాలంలోనే సుగమమౌతుంది. అలాంటి బ్రహ్మాండమైన కాలం తెరమరుగయ్యేలోగా ఋషుల మహావాక్యాల్ని అందరికీ పంచగలమోలేదో అనే కలవరపాటు వల్ల అక్కడక్కడా పుస్తకాల్లో అచ్చుతప్పులూ, వాక్యనిర్మాణంలో కొద్దిపాటి అస్పష్టత కన్పించవచ్చేమో. రచయితల్లా రచనను నడిపించే శైలి, తీరు కనపడకపోవచ్చు కూడా. కేవలం దివ్యాత్మలందించిన అత్యవసర రహస్యమయ సమాచారాన్ని వీలైనంత మేరకు ప్రపంచానికి అందజేయాలనే తపన తప్ప ఎవరి మెప్పుకోసమో, గొప్పకోసమో కానేకాదని తెలియజేసుకుంటున్నాము. అలాగే పరమ గురువుల యథాతథ వాక్యాల్లోని విషయాలు కొందరికి కష్టమనిపించవచ్చు. మనసుకు బాధ కలిగించవచ్చు. అయినా వాటి ద్వారా ఎవరినీ కూడా కించపరచాలనే ఉద్దేశ్యముతో కాదు అని ఈ సందర్భముగా సవినయముగా మనవి చేసుకుంటున్నాము.



ప్రపంచానికి భారత దేశం ఎంతో గొప్పదనీ, భారతీయ సంస్కృతి అంతకన్నా పరమ గొప్పదనీ - వేదభూమి అనీ చెప్పుకుంటుంటాం. మరి ఏ కారణం వల్లనో భారతీయ ఆధ్యాత్మికతలో కూడా కాలుష్యం జొరబడింది. ఆధ్యాత్మికత అనేది భౌతికానికి విరుద్ధమైనదనీ, ఈ ఉద్యోగాలు, వ్యాపారాల వంటి భౌతికమైన వాటిని అనుభవించాక, కార్యక్రమాలు పూర్తయ్యాక ఆధ్యాత్మికత అనే యింకో మైదానంలోకి వెళ్ళాలనుకోవడం పరమమూర్ఖత్వానికి నిదర్శనం. **ఆధ్యాత్మికత - భౌతికత అనేవి రెండు లేవసలు. ఈ మహాసత్యాన్ని ఎంత తొందరగా మనం అర్థం చేసుకోగలిగితే మన లక్ష్యాన్ని అంత తొందరగా చేరుకోగలం.** పనిపాటలులేని కొందరు సోమరులు, బాధ్యతలగురించి తెలీని కొందరు బద్ధకస్థులు బహుతెలివితేటలతో వ్యవహరించి భారతీయ ఆధ్యాత్మికతను అపహాస్యం పాలు చేయాలని చూశారు. నేటికీ వారి చర్యలు అక్కడక్కడా కనిపిస్తూనే వున్నాయి. ఆధ్యాత్మికత గురించి, ఆత్మిక విజ్ఞానాన్ని గురించి ఏ మాత్రం రుచి తెలియని వారు- ఆ అనుభూతులను యిసుమంతైనా అనుభవించని వారు కొన్ని పడికట్టు శాస్త్ర పదాలతో పలుచోట్ల ప్రసంగించిన పిచ్చివాగుళ్ళు నేటి వర్ధమాన సాధకుల్ని అయోమయంలో పడేయడమే గాకుండా మొత్తం భారతీయ ఆధ్యాత్మికత పట్లనే అవిశ్వాసం కలిగేలా చేశాయి. **ఓ విషయంపట్ల ఎబిసిడిలు కూడా తెలియని వాడు ఆ విషయం మీద అనర్గళంగా మాట్లాడడం వల్ల మొత్తం ఆ విషయమే కలుషితమౌతుంది.** మనిషిగా పుట్టిన ప్రతి వాడిలో ప్రతిభ దాగివున్నది. సూక్ష్మరూపంలోని దాన్ని బహిర్గతపరిస్తే వాడే మహామానవుడౌతాడు. అలాంటివారు కోకొల్లలుగా ఋషులకు, పరమగురువులకూ నేడెంతో అవసరము. అలాంటి వారిగా మనల్ని మారమని ప్రాధేయపడ్తున్నారు అర్థిస్తున్నారు.

వాహనము రోడ్డుమీద పోవడానికి దాని భాగాలన్నీ సక్రమంగా పనిచేయడానికి పెట్రోలు మంట శక్తిగా ఎలా పనిచేస్తోందో అలాగే

మనిషియొక్క అంగప్రత్యంగాలన్నీ సక్రమంగా పనిచేయాలంటే బ్రహ్మరంధ్రం నుంచి లోనికి ప్రవహించే విద్యుత్ప్రవాహమే కారణము. ఆ బ్రహ్మరంధ్రాన్ని కూడా నిర్దేశిస్తున్న ఓ మహాశక్తి ఈ అఖండ బ్రహ్మాండంలో విశ్వవ్యాప్తమైవుంది. నడినెత్తినగల బ్రహ్మరంధ్రంనుంచి లోనికి ప్రవహిస్తోన్న విద్యుత్ప్రవాహాన్ని పెద్దమొత్తంలో ఆకర్షించుకొని వినియోగించుకోగలగాలి. అప్పుడు మామూలు మనుషులమైన మనమే పరమాద్భుతాలను చేయగలుగుతాం.

శరీరంలో ఓజస్సును, మనసులో తేజస్సును, ఆత్మలో వర్చస్సును నింపే గాయత్రి ద్వారా సవితతో సంబంధం పెట్టుకోవడం వల్ల మన శరీరంలో విపరీతస్థాయిలో విద్యుత్ప్రవాహము అధికమై అనేక రిద్ధిసిద్ధులు గాను, దివ్య విభూతులుగాను ఊడిగం చేస్తాయి. ప్రతిభా సంపన్నులుగా మారిపోయిన మనకు దేవతలే సేవకులుగా మారిపోతారు. అలాంటి అద్భుతమైన గాయత్రీమంత్రాన్ని సరియైన అవగాహనతో సిద్ధించుకోలేకపోతే యింకెందుకు? కాస్త పట్టుదల తెచ్చుకోవాలి. సాధనతో సాధించాలి.

బ్రిటిష్‌వాళ్ళు రాజ్యాలేలుతున్నప్పుడు అననుకూలమైన పరిస్థితుల్లో భగత్‌సింగ్, గాంధీజీలవంటివారు ఆ ప్రతికూల వాతావరణంలో పనిచేయగలిగినపుడు, పరమ దయామూర్తులు, కారుణ్య స్వరూపులు, మాతృహృదయులు ఐన సకల సమర్థ సద్గురువులు ముఖ్యంగా వరమపూజ్య గురుదేవులు పండిత శ్రీశ్రీరామశర్మ ఆచార్యులు మనకు తోడుండగా, మనతో ఉండగా ఆపాటి పట్టుదల చూపించలేమా ? లక్ష్యాన్ని సాధించలేమా ?

గురువుల దయాదృష్టి ఎలాంటిదో మనం మాటలతో వర్ణించలేము. అరణ్యంలో బుద్ధుడు పర్యటిస్తూండగా, ఓ పశువుల కాపరిపై ఆయన దృష్టిపడింది. రెండుమైళ్ళ దూరంలోఉన్న ఆ పశువుల కాపరిని ఆ సద్గురుని దృష్టి 48 జన్మలని అవలీలగా దాటించి ఆ తరువాత అతన్నెంతో ఉన్నతుణ్ణి చేయడానికి ప్రయత్నించింది. ఆ పశువుల కాపరే 48 జన్మల తరువాత గురువులు యొక్క దృష్టి ప్రభావానికి లోనైన జిడ్డుకృష్ణమూర్తి. అలాంటి అద్భుతశక్తివంతమైన గురువులే స్వయంగావచ్చి యింత యిదిగా ప్రాధేయపడుతూ మార్గదర్శనం చేస్తామంటున్నా ఈ అవకాశాన్ని వినియోగించుకోలేకపోతే అదెలాంటి దౌర్భాగ్యమో కాస్త ఆలోచించుకోండంటున్నారు.



మీకెలాంటి సమస్యలున్నా, ఏ విధమైన రోగాలున్నా ఎంతటి విపత్కర పరిస్థితులున్నా ఎలాంటి అననుకూల వాతావరణమున్నా అశాంతి వున్నా అవేవీ మిమ్మల్నేం చేయలేవు. అవేవైనా గానివ్వండి మీపై దాని ప్రభావం ఉండనే ఉండదు అంటూ ఓ అద్భుతమైన విద్యనందిస్తోన్న ఋషులు ప్రాథమికంగా గాయత్రినందించారు.

*'గయాన్ త్రాయతి యితి గాయత్రి'*

*'ప్రాణాలను రక్షించేది గాయత్రి'*

మన ప్రాణాలను రక్షిస్తోంది ఏది ? ఊపిరి-మన శ్వాస. ఏ వ్యక్తైనా ఏ ప్రాణైనా జీవించి వున్నారని ఎలా తెలుస్తుంది? శ్వాసచేత. గాయత్రి అంటే శ్వాసన్నమాట. ఈ శ్వాస యొక్క టెక్నాలజీ గాయత్రి మంత్రంలో ఉంది. ఆ సద్గురుని పాదాలకు సమర్పణ చేసుకోనిదే మనకు ఏ విద్యా అంతుపట్టదు. కుడి ఎడమ నాసికలగుండా ప్రవహిస్తోన్న మన శ్వాసే ఆ సద్గురుని పాదకమలములు. అట్టి పాదపద్మములపై దృష్టినుంచుకొని ఈ గాయత్రీ విద్యను అభ్యసించాలి. మన దృష్టి మన శ్వాసమీదున్నంత కాలము అంటే శ్రీ గురుని పాద కమలముల మీద ధ్యాస ఉన్నంతసేపూ మనకు గాయత్రీమంత్ర జప ఫలితం సంపూర్ణంగా సంక్రమిస్తుంది. ఆ శ్వాసకు-గాయత్రికి ఉన్న సంబంధం

తెలిస్తే మీరు అమరులైపోతారు. మీరు మృత్యువును దాటి దైవత్వాన్ని పొందుతారు.

"షిర్డిసాయికి మృత్యువులేదు. వెంకయ్యస్వామికి మృత్యువు లేదు. వారేగాదు గురుపరంపరలో ప్రతిఒక్కరూ అమరులే. అందరూ గాయత్రిని అర్థం చేసుకున్నవారే." అని చెప్తూ పూజ్యగురుదేవులు మనకో అద్భుత రహస్యాన్ని కూడా వెల్లడిచేశారు. ఎంతో ఉత్సాహాన్నిచ్చే విషయమేమంటే ఈ శ్వాస మహావిజ్ఞాన ప్రక్రియ మీరనేక జన్మలబట్టి చేస్తూనే ఉన్నారు. మీలో చాలామందికి ఆ విజ్ఞానం పరిపక్వస్థితికి రాబోతోంది. యిదేదో కొత్తగా మొదలు పెడుతున్నామనే భ్రాంతి పడకండి. నేటి చదువులు కేవలం బట్టీ సామర్థ్యాన్నీ పెంపొందించేవిగా వున్నా, అంతకు మించి మరేవిధమైన ప్రయోజనాన్ని అందించేదిగా లేకపోయినా ఓ డిగ్రీస్థాయి రావాలంటే సంవత్సరాలు పడుతుంది. ఏ బియ్యేనో, బి.ఇనో బట్టీపట్టి పేరుకు చివర ఆ రెండక్షరాలు అతికించుకోవాలంటే సంవత్సరాలు పడుతుంది. మరలాంటిది ఋషులందించే అమృతతుల్య మహావిద్య అంత అషామాషీగా అందించబడుతుందా? కష్టపడాలిమరి. "తీవ్రసంవేగానాం ఆసన్నః దయామయులైనటువంటి వారి మాటలివి. 'తీవ్రమైనటువంటి తపనుంటే ఆ క్షణమే అందివ్వబడుతుంది'. పతంజలి మహర్షి యొక్క గ్యారెంటీ స్టేట్మెంటది.

ఎవరైనా జీవించిఉండాలంటే శ్వాస ఎంత ముఖ్యమో, కష్టాలు బాధలు ఉండకుండా ఉండాలన్నా కూడా శ్వాసను సవ్యంగా ఉంచుకోవడం అంతే ముఖ్యం అని చెప్తూ మీ శారీరకమైన, మానసికమైన కష్టాలకు మాత్రమేకాదు - ఈ తుఫానులు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలకు కూడా ఈ శ్వాసే కారణము. మీ శ్వాసలలోని దోషాలవల్లే వ్యక్తిగతంగానే గాక సమాజపరమైన ఆపదలు



కూడా సంభవిస్తున్నాయి. ఉదాహరణకు శ్వాసయొక్క దోషం వల్ల మూలాధారం పాడైపోయిన వాళ్ళందరూ ఎక్కువమంది ఎక్కడుంటే అక్కడ భూకంపాలు వస్తాయి. స్వాధిష్ఠాన చక్రం మలినమైతే జల ప్రళయాలు వస్తాయి. మణిపూరకం - అగ్నిప్రమాదాలకి, అనాహతం- ప్రచండ తుఫానులకు, వడగాల్పులకు, విశుద్ధి చక్రం దోషంవల్ల - ఆర్థిక సంక్షోభాలు, విద్యుత్కొరతలు, ఆధ్యాత్మికత పట్ల అవగాహనాలోపాలు యిలాంటి అవకతవకలన్నీ ఏర్పడతాయి. ఈ మన శ్వాసలు మారాలంటే, సవ్యమైనవిగా తీర్చిదిద్ద బడాలంటే ఆసనాలు, ప్రాణాయామాలు తప్పనిసరి . తప్పదుమరి. సామూహికంగా చక్కటి అవగాహనతో చేసే ఈ కార్యక్రమాలు యింకా ఎంతో అత్యద్భుత ఫలితాలను యిస్తాయి.

ఎంత గొప్పఋషి ఐనా, మహాత్ముడైనా, సద్గురువైనా మామూలు స్థాయినుంచి, అంటే మనమిప్పుడున్న స్థాయి నుంచీ అంత ఎత్తుకెదిగి గారు. యిప్పుడు వారే రకరకాలుగా చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. మన సంగతి మనకన్నా వాళ్ళకే బాగా తెలుసు. విన్నంతమంది వింటారు. వారికి ఉజ్జ్వల భవిష్యత్తు. వినని వారు వినరు. వారిది దుర్భర భవిష్యత్తు. అర్జునుడితో శ్రీ కృష్ణుడు చెప్పిన మాటే తిరిగి మళ్ళీ చెప్పబడుతోంది. యథేచ్ఛసి తథాకురు వింటేవిను లేకపోతే లేదు. ఎవరైనా బలవంతంగా చేయించలేరుకదా ! అని చెప్తూ యిలా అన్నారు ఓ సందర్భంలో. యింత చెప్పినా వినకపోతే ఏంచేయాలో ప్రకృతే నిర్ణయిస్తుంది. మీలో చాలామందికి అవగాహనలేనటువంటి విషయం ఒకటుంది. యావత్ మానవజాతిపై నేడు ప్రకృతి ఎంతో కోపంగా ఉంది. దాన్ని మాటలతో చెప్పలేం. కేవలం ఋషుల యొక్క అనుగ్రహం వల్ల మాత్రమే ఆ మంటలు మీకు సోకటం లేదు. లేకపోతే ఈ మానవాళి ఆ ప్రకృతి కోపాగ్నికి దహించుకుపోయుండేది. పరమగురువుల అనుగ్రహం అలాంటిది. తీరా మీ నిర్లక్ష్య వైఖరివల్ల ఆ దయామయుల అనుగ్రహవర్షం

తెలిసిపోయాక చేసేదేముంది? నిప్పంటుకున్నాక బావి తవ్వుతాన న్నట్లుంటుంది. కాస్త ఆలోచిద్దాం. ఆ దయామయుల ఆవేదనను అర్థం చేసుకోడానికి ప్రయత్నిద్దాం !

భారతీయ ఆధ్యాత్మికతలో మనం జీవించాల్సినటువంటి విధానం యొక్క రహస్యాన్ని మనకర్థమయేలా చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. అమోఘప్రదమైన వారి మహావాక్యాల్లోని పరమసత్యాన్ని గ్రహించేందుకు ప్రయత్నిద్దాం. మొట్టమొదటవారు చెప్తోందేమంటే మీరు బతకడానికి ఏ ప్రయత్నమూ చేయక్కరలేదు. ఏ ఉద్యోగాలూ చేయక్కరలేదు. ఏ వ్యాపారాలూ అవసరంలేదు. కేవలం ప్రాచీన ఋషులు అడవుల్లో వుండేవారు, దొరికిందేదో తినే వారు. మహామహా రాజులొచ్చినా ఆ క్షణంలోనే వారిక్కావలసినవి అమర్చిపెట్టేవారు. వశిష్ఠుడి దగ్గర విశ్వామిత్రుడంతటి వాడు ఖంగు తిన్నదక్కడే కదా! పోనీ యుద్ధం చేద్దామంటే ఏ అస్త్రాలు, శస్త్రాలు వారి ముందసలు పనిచేయవు గాయత్రి శక్తి అది.

శ్రీ రామకృష్ణపరమహంస చేసినా, CVV చేసినా, అరవిందో చేసినా, షిర్డిసాయి చేసినా, లాహిరీ మహాశయ చేసినా, పరమహంస యోగానందచేసినా వీళ్ళందరి యొక్క ప్రయత్నాలు ఒక్కటే. గాయత్రిని అందించడం. ఆ సవిత యొక్క మూడు విశేషమైన శక్తులను మనకు పరిచయం చేశారు. ఈ మూడు విశేషమైన శక్తులూ కూడా మన కోరికలు తీర్చేవే. మన కామమయ శరీరానికి సంబంధించిన మహాశక్తులవి. 1. పరశువేది 2. కల్పవృక్షము 3. కామధేనువు. ఈ మూడు మహాశక్తులూ ప్రతి మహాత్ముడి దగ్గరా వున్నాయి. ప్రతి ఋషీ ఈ మహాశక్తుల్ని వశం చేసుకున్నవాడే. మనలో ఉన్నటువంటి విశేషమైనటువంటి ప్రజ్ఞను మార్చుకుంటే ఈ మహాశక్తులు మనకు వాటంతటవే లభిస్తాయి అన్న సూత్రాన్ని గురుమూర్తులందించారు.



పరశువేది :- దీన్నే చింతామణి అనికూడా అంటారు. దాని స్పర్శలోకి వచ్చిన ఏ పనికి మాలిన దాన్నైనా (ఇనుమును) బంగారంగా మార్చేస్తుందని చెప్తూ ఈ పరశువేది అనేది ఓ మానసికస్థితి. అదే ప్రేమ అని చెప్పారు. ప్రేమగనక ఉంటే మీ పరిధిలోని వారందరూ మీలాగే మారిపోతారు. అభిమాన సంఘాలని వింటుంటాం. సినీయాక్టర్స్‌కీ, వాళ్ళకీ ఉన్న అభిమానులు సంఘాలుగా ఏర్పడతాయి. అభిమానమన్నా ప్రేమన్నా ఒకటే. అభిమానమంటే పైకి ప్రదర్శించేటు వంటిది. ప్రేమంటే లోపల్నించి ఉద్భవించే ఓ విశేషమైన ఆర్తి.

చింతామణి అనేది ఒక మణి. ఖనిజ జగత్తులోంచి వచ్చిందది. దారిద్ర్యాన్ని నాశనం చేసేయడానికి ఆ మణి ఒక్కటుంటే చాలు. మనక్కావలసినవన్నీ బంగారంగా మార్చేసుకోవచ్చు. మరలాంటిది చింతామణి గృహం ఉందనుకోండి! 'చింతామణి గృహాంతస్థా' అని లలితా సహస్రనామాలలో వస్తుంది. చింతామణులతో నిర్మించిన గృహంలో ఉండే ఆ తల్లి సహజప్రేమ రూపిణి అని భావము.

భారతీయ ఆధ్యాత్మికత ఎక్కడ దెబ్బతిందంటే భక్తులు లేకకాదు. జ్ఞానంతో కూడిన భక్తిలేక. స్వాధ్యాయం లేక. మాస్టర్ సివివి అనుకోండి చాలు. ఏంటి చాలు ? యింకేమక్కర్లేదు. సంవత్సరాలకి సంవత్సరాలు గడిపేస్తాం అలా అనుకుంటూ. అంతటి సివివి భక్తులమై వుండీ ఓ చిన్న విషయం ఆలోచించం. మాస్టర్ సివివి నమస్కారమ్ అనుకుంటే సరిపోయేదానికి ఆయనేమన్నా పిచ్చివాడా ? అన్ని పుస్తకాలు రాశారెందుకో ? అసలాయన పుస్తకాలు వ్రాశారని తెలీనే తెలీని పరమ అజ్ఞాన భక్తులు అలాగ జీవితాల్ని నెట్టేసుకుంటున్నారు. ప్రేమతత్వాన్ని గురించి ఆ కరుణామూర్తి పెట్టిన ఘోష ఎందరికందింది ?

అలాగే నీవేం చేయక్కరలేదు. గాయత్రీ మంత్రం చేసుకో చాలు, నిజమే మాస్టర్ సివివి నమస్కారమన్నా, గాయత్రీ మంత్ర జపమన్నా

వచ్చే ఫలితాలు మామూలుగా ఉండవు. నిజమే. అదే చాలు అనుకొన్న ఆ గురువు అన్నేసి గ్రంథాలు, పుస్తకాలు అసలెందుకు రాసినట్టో ? ఆలోచనకే రాదు. అలాగని నీవు ఆ LKG లోనే ఎన్నాళ్ళుంటావు ? అదేదో సినిమాలో 'నీతోపాటు చదువుకున్నవాడు లెక్చరరయ్యాడు. మరి నీవెప్పుడౌతావు ?' అన్నట్టుగా ఆధ్యాత్మికత ముసుగులో మనల్ని మనం మభ్యపెట్టుకొని ఆత్మవంచన చేసుకుంటున్నాము. ఎక్కువ తెలుసుకున్నప్పటి నించీ యిబ్బంది. 'సివివి గారు ఆయన పుస్తకాల్లో ఏవైనా సాధనలు చేసి తీరాల్సిందే అన్నారేమో. అవి చదవడందేనికి ?చేయలేక పోతున్నామని దిగులుపడడమెందుకు ? చదవకుండా వుంటేసరి ఏ గొడవా వుండదు.' యిలా సాగుతాయి మన ఆలోచనలు. తెలివి తేటలకు పరాకాష్ఠ.

ఏ గురువు చెప్పినా ఈ పరశువేది గురించే చెప్పాడు. ఈ ప్రేమతత్వం గురించే నేర్పారు. ప్రేమతత్వం గనక మీలో లేకపోతే మీఆధ్యాత్మిక జీవితం మొత్తం పరమ శూన్యమైనటువంటి ఫలితాలనిస్తుంది. ఆ పరశువేది అనే ప్రేమతత్వం మీ దగ్గర లేకుండా మీరు ఎన్ని సాధనలు చేసినా ఎన్ని శ్లోకాలు చదివినా ఎన్ని స్తోత్రాలు చేసినా అవన్నీ వట్టివృధా !

యితరుల పట్ల మనం ప్రేమ చూపించలేకపోవడానికి కారణం ఏమంటే యితరులు మనపట్ల చూపించటంలేదు.వారు చూపించని ప్రేమ మనమెందెకు చూపించాలి ? దీన్ని వ్యాపార ప్రేమంటారు. కొన్నాళ్ళక్రితం కొడుకు ఇంట్లోంచి తరిమేశాడు. ఆశ్రమంలో ఉంటున్నాడు. ఆ కొడుక్కేదో కష్టమొచ్చిందనో, భయంకరమైన వ్యాధి వచ్చిందనో మాష్టారి దగ్గర కొచ్చాడు. తన బిడ్డకొచ్చిన కష్టాన్నిగురించి చెప్పుకున్నాడు. మాష్టారాయన్నడిగారు. 'ఛీఫో అన్నాక కూడా అతని గురించి ఎందుకడుగుతున్నావని ?' ప్రేముంది కనుక.

mission RK
SSS-Hyderabad,



గురుదేవులు ఓ కథ చెబుతుంటారు. ఓ యువకుడు ఎలాగో ఓ వేశ్యామోహంలో పడ్డాడు. ఆమెని విడిచివుండలేని స్థితికొచ్చాడు. అలాంటి మోహగ్రస్థుడైన ఆ యువకుడినించి అతని ఐశ్వర్యాన్ని, సర్వసంపదల్నీ మెల్లిమెల్లిగా కాజేయడం ప్రారంభించింది వేశ్య. ఇది గ్రహించిన ఆ యువకుడి తల్లి తల్లడిల్లిపోయింది. పరిపరివిధాల చెప్పింది. వేశ్యావ్యామోహంలోంచి తనయుడ్ని తప్పించేందుకు విఫల ప్రయత్నం చేసింది. పరాయిసొత్తు తినమరిగిన వేశ్య ఓ పథకం వేసింది. ఆ యువకుడి తల్లి గుండెకాయ తెమ్మంది. మోహగ్రస్థుడైన యువకుడు అందుకు సిద్ధపడ్డాడు. యింటికి వెళ్ళాడు. కన్నతల్లినే హతమార్చాడు. గుండెను కోశాడు. దాన్నిచేత బుచ్చుకొని వేశ్య యింటికి త్వరత్వరగా చేరాలని మెట్లుదిగుతూ జారిపడ్డాడు. చేతిలోని తల్లి 'హృదయం' జారి అల్లంతదూరాన పడింది. ఆ మాతృహృదయంలోంచి 'అయ్యో నాయనా జాగర్త ! జాగర్త !' అన్నమాటలు వినిపించాయి.

తల్లియొక్క హృదయం అది. అలాంటి మాతృహృదయులైన సద్గురువులందిస్తోన్న పరమ రహస్యమైన సూచనలివి. 'ప్రేమలేని నీ పాండిత్యము, భక్తి, సేవ, సాధన మొత్తం వృథానే. నువ్వు ప్రేమించేవాడు ఎలాంటి పనిచేసినా నిన్ను ఆట్టే బాధించదు.

నిద్రపోతున్న నిన్ను ఎవరన్నా గబుక్కున తట్టిలేపినా, పెద్ద శబ్దం చేసినా సహించవు. పక్కనే పడుకున్న పిల్లాడు కాలితో డొక్కలో పొడుస్తాడు. వాడ్నేం అనం పైగా గుర్తుపెట్టుకొని తెల్లారాక ఈ సంగతి నలుగురికీ చెప్తాం ఎంతో సంతోషంగా.

మన పిల్లాడు ఏదైనా ఒక వస్తువుని ముట్టుకొని పాడుచేస్తే ఒకరకంగా స్పందిస్తాం. అదే పక్కింటి పిల్లాడు మనకిష్టమైన వస్తువుని

ముట్టుకున్నా సహించలేం'. అని చెప్తూ మాష్టారు మనకో హెచ్చరికను కూడా చేశారు. **"మీలో ప్రేమరాహిత్యపు ప్రవర్తన ఎక్కడెక్కడుందో వెతికి గమనించుకొని అలాంటివాటిని వెంటనే సరిజేసుకోడానికి ప్రయత్నించకపోతే మీ ఆధ్యాత్మికత బిమ్మల్ని గంగలో దింపుతుంది. భ్రష్టుపట్టించి ఆడిస్తుంది.** ఈ ప్రేమకు నియమాలు, షరతులు ఏమీ ఉండవు. అలాంటి వేమన్నా మీ ప్రేమలో ఉంటే అది ప్రేమకాదని గ్రహించాలి.వాడు నన్ను ప్రేమించకపోతే నేను వాడినెందుకు ప్రేమించాలి ? అనేది సరికాదు. చీవిడిముక్కు, కళ్ళపుసులు, చింపిరిజుట్టుతో మన పిల్లాడు మురు క్కాలవ దగ్గర ఆడుతున్నాడు. వాడ్ని చూశాక వెంటనే కోపం వచ్చినా వాడు దగ్గరకు రాగానే ముద్దొస్తాడు. మన ముద్దుకు వాడికి మనపై కోపమొస్తుంది కూడా. అయినా మనం పట్టించుకోం.

**ఓ వాస్తవమైన రహస్యమేంటంటే మన కుటుంబాల్లో చాలాచోట్ల వచ్చే రకరకాల బాధలు, మనస్పర్థలు ప్రేమ రాహిత్యం వల్లనే వస్తున్నాయి.** అందుకే గురుదేవులంటుంటారు 'ఎప్పుడైతే మనం ప్రేమయొక్క ఆరా(పరిధి) లోకి వస్తామో తక్షణం ఆ వాతావరణంలో వసుధైక కుటుంబం ఏర్పడుతుంది. ఈ ప్రపంచం అంతా నావాళ్ళే అనిపి స్తుంటుంది. ఈ ప్రేమ బంధమే ఈ సృష్టికి కారణం. సూర్యుని చుట్టూ గ్రహాలు తిరగడానికీ అదే కారణం. కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్సూ అవీ తిరగడానికి కూడా కారణం అదే.

మనవాడు ఏ అమెరికాలోనో ఉంటాడు. ఓ రోజు పేపర్లో చదువుతాం 'అమెరికాలో భూకంపం' అని. వెంటనే మనకు అక్కడున్న మనవాడు గుర్తొస్తాడు. కంగారుపడతాం. అమెరికాలో కాకుండా యింకోచోట వచ్చిందనుకోండి. ఆ వార్త మనల్నంతగా స్పందింప చేయలేదు. ఎందుకు ? ఆ భూకంపం వచ్చిన చోట్ల నా వాళ్ళెవరూ లేరు. ఇది సరిఐనదేనా ? ఎవరికి వారం ఆలోచించుకోవాలి.



ప్రకృతిలో కొన్ని కొన్ని సందర్భాలలో ఈ ప్రేమ పరిధి అప్పుడప్పుడూ విస్తరిస్తుంటుంది. ఏ పెళ్ళికో వెళ్తాం. అదివరకు మనకు ముక్కు, మొహం తెలీని ఎంతోమంది ఏకంగా బంధువులైపోతారు. చాలా చిత్రమైనటువంటి మార్పు అది. ఒక్కసారి వందలకొద్దీ జనం బంధువర్గంలో కొచ్చేస్తారు. యింకప్పట్నించి వాళ్ళకే కష్టమొచ్చినా మనలో స్పందన వస్తూంటుంది. చాలా చిత్రంగా ఉంటుంది కదా !

చాలామంది మాష్టారి దగ్గరకొచ్చి మేము ప్రేమ అందరిమీదా చూపించలేక పోతున్నామని బాధపడుతుంటారు. అలాంటివారితో మాష్టారు 'మొదట్లో కొన్నాళ్ళు నటించండి నిజంగా ప్రేమించలేకపోతే. కానీ ఆ నటనలో కూడా జీవించేందుకు ప్రయత్నించండి. క్రమక్రమంగా మీకు గురువుల ఆశీర్వాదం, అనుగ్రహము లభిస్తాయి' అన్నారు.ఈ 'ప్రేమ' అనే చింతామణి (పరశువేది) మనకెప్పుడు వుపయోగపడు తుందంటే ఆ ప్రేమతత్వాన్ని పరాకాష్ఠకు చేర్చుకోగలిగినపుడు ఆ పరశువేది మహత్వం గోచరమవుతుంది. ఉదాహరణకు గురుదేవులు శ్రీపండిత శ్రీశ్రీరామ శర్మ ఆచార్యులవారు ఓ సారిలా సెలవిచ్చారు. 'ఎక్కడో కీకారణ్యంలో ఓ మల్లెపూవు పూసింది. అయినా అది వాసన వేయడం మానదు. నేనెక్కడో అడవిలో పూశాను. నావైపెవ్వరూ చూట్టంలేదు. నేనెందెకు వాసనరావాలి అనుకోదు. పైగా ఆ వైపై వెళ్తోన్న ఏ కోయవాడో, బందిపోటో దాన్ని కోసి నలిపి పారేశాడను కుందాం. అయినా అది సువాసనల్ని పంచుతూనే ఉంటుంది. ఓ భక్తుడు దాన్ని కోసి ప్రేమతో దేవుడికి సమర్పించినా, దానిని నలిపి పారేసినా దాని వాసనలో ఏమైనా తేడా వస్తుందా ? వారు 'నన్ను ప్రేమించడం లేదు. వీరు ప్రేమించడం లేదు అంటారెందుకయ్యా ! వాడి ప్రేమతో నీకు పనేంటి ? నువ్వు వాణ్ణి ప్రేమించు'. అని అన్నారు.

'అయ్యో పాపం మా పనిమనిషి అంట్లుతోముతోందే. తల్లీ నువ్వలా కూర్చో అవేవో నేనే తోమేస్తాను' అన్నారనుకోండి

యిబ్బందుల్లో పడతారు. లేకపోతే 'అయ్యో రిక్షాగారు! ఎండలో మీరు రిక్షా లాగలేకపోతున్నారు. మీరిలా వెనక్కొచ్చి కూచోండి ! నేను తొక్కుతాను' అని అనాలనిపిస్తుందేమో చూస్కోండి. మేడమ్ బ్లావెట్స్కీ మాత చెప్పినట్టు ఇంగితాన్ని (కామన్‌సెన్స్) ఉపయోగించడం అంటే ఏంటో అర్థమవాలి మరి ! **ఎప్పుడైతే మనం ప్రేమించడం మొదలు పెడతామో ఎదుటివాడు మనమనుకున్నట్టు మారాలి అననుకోం. పైగా వాడి కనుగుణ్యంగా మనం మారిపోతాం కూడా.**

రావుగారు ఉద్యోగరీత్యా పెద్ద కలెక్టరో-ప్రెసిడెంటో. ఓ రోజు ఆయన తన కూతురింటికెళ్ళాడు. అక్కడ మనవరాలు ప్రేమతో తాతను చుట్టేసింది. మధ్యాహ్నం భోజనాలయ్యాక అంతపెద్ద కలెక్టరో-ప్రెసిడెంటో మనవరాలికి గుర్రమయ్యాడు. మీదెక్కించుకొని సోఫాల చుట్టూ తిరిగాడు. సరిగ్గా అప్పుడు ఏ డిఐజీ నో వచ్చాడనుకుందాం. మళ్ళీ అ తాత ప్రెసిడెంటైపోతాడు. భగవంతుడు కూడా భక్తుడికి వశమైపోతాడన్నది ఈ ప్రేమ పరాకాష్టే. ఎదుటివాడు మారలేదు. మేం వాడికి లొంగిపోవాలా ? అనిపిస్తుంది. అసలా ప్రశ్నే ప్రేమ రాహిత్యం లోంచి పుడుతుంది. నీ నటనని బైటపెడుతుంది.

ప్రేమించేవాడు లొంగిపోతాడు. షిర్డిసాయి చరిత్రలో దీన్నే మనం చదువుతాం. ఓసారి కుస్తీపోటీల్లో ఓ పహిల్వాను బాబాను ఓడించాడు. ఓడిపోయాడు గనక నే చెప్పినట్టు వినాలంటాడు. అక్కడకొచ్చిన భక్తులకి తనే గురువునని చెప్తాడు. బాబాని శిష్యుడుగా అందరికీ పరిచయం చేస్తూ పక్క గ్రామానికి తీసుకెళ్ళి సేవలు చేయించుకుంటుంటాడు. ఈ సంఘటన బాబాపై ఏ మాత్రం ప్రభావం చూపించదు. అచ్చమైన శిష్యుడిలాగా ఆ పహిల్వానుకి సేవలు చేస్తూ చాలాకాలం అతనితో ఉండిపోతాడు. తర్వాత కథ తెల్సిందే. అదే **ప్రేమకు పరాకాష్ట.** పురాణాల్లో భక్తుడికీ, భగవంతుడికీ యుద్ధం సంభవిస్తే భక్తుడే గెలుస్తుంటాడు. భగవంతుడు ఓడిపోతుంటాడు. Love is God. ప్రేమేదైవం. అన్నారందుకే.



ప్రహ్లాదుణ్ణి తండ్రి రకరకాలుగా చావగొట్టి చెవులు మూస్తున్నాడు. ప్రహ్లాదుడు పారిపోవచ్చుగా ? ఆ పరిస్థితులనించి తప్పించుకోవచ్చుగా ? పైగా పల్లెత్తు మాటకూడా అనలేదు తండ్రిని. అదే ఈ కాలం పిల్లలు వాళ్ళనాన్న ఏడ్రస్సో, చెప్పులో కొనిపెట్టకపోతే 'నువ్వేం తండ్రివి ? నిజంగా తండ్రివేనా ?' అనడుగుతున్నారు. పోనీ యింకోచోట పుత్రరత్నం చెప్పిన పనేదైనా చేయలేదనుకోండి ! 'నా కడుపున చెడబుట్టావు. నా ఆస్తిలో చిల్లిగవ్వకూడా యివ్వను ఫో!' అంటాడు తండ్రి. డబ్బుమీదున్న ప్రేమ ఎప్పుడోప్పుడు విరిగిపోవల్సిందే. ఈ ప్రేమయొక్క పరాకాష్ట ప్రతి గురుచరిత్రలో మనకు స్పష్టంగా కనిపిస్తుంది. మనం కూడా మన ప్రేమ సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకోవాలి. అప్పుడు మనకు చింతామణి గృహంలో ప్రవేశం లభిస్తుంది. పరశువేది దొరుకుతుంది.

కల్పవృక్షం : కల్పవృక్షం కింద కూచొని ఏదనుకుంటే అది జరిగిపోతుంది. ఋషులు తపశ్శక్తి సంపన్నులు. వాళ్ళేమనుకుంటే అది జరిగిపోతుంది. తపస్సు చేశారు కనుక వారికీ శక్తి వచ్చింది. తపస్సు చేయనటువంటి వాళ్ళు ఏదనుకున్నా అది జరగదు. భౌతిక జగత్తులో ఏదైనా ఒక పని కావాలన్నా లేదా ఏ ఇంజనీరో, డాక్టరో కావాలన్నా కొన్ని సంవత్సరాలు తపస్సు చేస్తాడు. తపస్సు చేయందే జరగదు. అలా తపస్సు చేస్తున్నన్నాళ్లూ అతను చదువుతున్న ఇంజనీరింగ్ మీదే ఉంటుంది అతని తపస్సంతా. ఏ పండక్కో స్నేహితులతో సినిమా కెళ్ళాడనుకోండి! అక్కడ ఏ బాల్యమిత్రుడో, దూరపు బంధువో కనపడి యిప్పుడేం చేస్తున్నావన్నాడనుకోండి . స్నేహితులతో సినిమాకొచ్చాననడు. ఇంజనీరింగ్ చేస్తున్నానంటాడు కదా. అంటే అతని తపన అతను

పొందబోయే డిగ్రీపైనే ఉంది. చుట్టుపక్కల వాళ్ళమీదుండదు. మిగతా వాటిపైనుండదు. దాన్నే తపస్సంటారు. మరోలా చెప్పాలంటే అదే కల్పవృక్షము. ఈ తపశ్శక్తి ఎంత ఎక్కువగా ఉంటే కల్పవృక్షం మీకు అంత దగ్గరగా ఉంటుందన్నారు. 'చింతోపాటు తక్షణం పనిచేసేటువంటి మానసికస్థితి తోడైతే కల్పవృక్షం కింద మీరున్నట్లే' అన్నారు గురుదేవులు.

ఏ సంకల్పం మీ మనసులో దూరిందో తక్షణమే చేసేయడం మొదలుపెట్టాలి. ఉదాహరణకి ఏ సిగిరెట్టో కాల్చాలనిపించింది లేక ఎదుటివాడ్ని దవడ వాయించాలనిపించింది. అలాంటివి గాదు. కాస్త యింగితాన్నుపయోగించి(కామన్‌సెన్స్) పనిచేయాలి. వాయిదా పద్ధతి ఆధ్యాత్మికతలో విషంలా పనిచేస్తుంది. యిప్పుడు చేయదల్చుకున్నది 'సాయంత్రం చేద్దాంలే అప్పుడెలాగూ అటువైపెళ్ళాలి గదా !' అంటూ వాయిదా వేయడం కూడా సరికాదు. రెండుసార్లు తిరగండి. మరో నాలుగుసార్లు తిరగండి మరేం పర్వాలేదు. తరవాత తరువాత అదే క్రమక్రమంగా ప్రణాళికాబద్ధంగా రూపుదాలుస్తుంది. వాయిదా మనస్థత్వమే అనేక వత్తిళ్లకు దారితీస్తుందన్న సత్యాన్ని ఎంత త్వరగా అవగాహన చేసుకొంటామో అంతగా మన జీవితాల్లో శాంతి నెలకొంటుంది.

యిలా తక్షణమే పనిచేయగలిగే తపశ్శక్తి సంపన్నులు పదమును పదార్థముగా మార్చగలరు. కళ్ళుమూసుకున్న ఋషి ఉత్తినే అలా కూచోలేదు. అతనేం మాటన్నాడో అది జరిగిపోయేది. బ్రహ్మదేవుడు కోసం తపస్సు చేస్తే బ్రహ్మదేవుడు ప్రత్యక్షమయేవాడు. అతనుచ్ఛారణ చేసిన పదం ఎదురుగా సాక్షాత్కరించేది. గాయత్రీదేవి ఉపాసన చేస్తే గాయత్రిమాత ప్రత్యక్షమయ్యేది. గాయత్రీమంత్రము పదార్థముగా మారిందన్నమాట. తపస్సంటే పదమును పదార్థముగా మార్చడమే. యిదే కల్పవృక్షము.



# గాయత్రి వర్ణధ్యానము

ధ్యానవిధానాల్లో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ గాయత్రీ వర్ణధ్యానము మనకెంతో అద్భుతఫలితాలను ఇస్తుంది అని తెలియచేస్తూ వేదమూర్తి పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్యులు దీనిని అందించారు.

నిరంతరం ఒకే విషయాన్ని గూర్చి రకరకాల కోణాలతో ఆలోచించడం ధ్యానం. ధ్యానం గురించి రకరకాలుగా చెప్తారు. ఇక్కడ మనం ఓ రకమైన ధ్యానాన్ని గురించి తెలుసుకొని దాంతో మన జీవితంలో వచ్చే మామూలు సమస్యల్ని, పాపాలను, దోషాలను ఎలా పోగొట్టుకోవాలో తెలుసుకుందాం. పూజ్య గురుదేవులు గాయత్రీ వర్ణధ్యానము అనే అంశంపై మాట్లాడుతూ ఎన్నో రహస్యాలను బహిర్గత పరచారు.

గులాబి పువ్వు మీద ధ్యానం చేయాలంటే రకరకాల కోణాల్లో గులాబి గురించి చక్కగా ఆలోచించడం. ఆలోచనల మధ్యలో బ్రేకులు, అంతరాయము రాకూడదు. విషయం పక్కకి తప్పిపోకూడదు. గులాబి పువ్వు ప్రేమకి చిహ్నం. అందుకే జవహర్‌లాల్ నెహ్రూ ప్రతిరోజూ ఓ గులాబి పువ్వుని కోటు బటన్‌కి పెట్టుకునేవారు. ఆయనలాగే దాని ప్రాధాన్యత తెలిసిన వారు ఆ గులాబికి ప్రాధాన్యత నిచ్చేవారు. ఈ గులాబితో అత్తర్ తయారు చేస్తారు. ఆ అత్తరు చాలా రకాల రోగాల్ని పోగొడుతుంది. అద్భుతమైన దీని సువాసన ఎంతో శక్తివంతమైనదని చాలా మందికి తెలియదు. మనకి తెలిసిందేమంటే గులాబి సువాసన గల పువ్వు. చూడటానికి ఎంతో అందంగా ఉండే పువ్వు అని మాత్రమే తెలుసు ఈ గులాబీల్లో ఎర్ర గులాబీ, తెల్ల గులాబీ, ఆకుపచ్చ గులాబీ వంటి రంగులు ఉంటాయని తెలుసు.

కానీ చాలామందికి నల్ల గులాబీలు ఉంటాయి అని తెలియదు. ఈ మధ్య బెంగుళూరులో హైబ్రిడైజేషన్ చేసి వెరైటీగా నల్ల గులాబి తయారు చేసారు. ఇది కాకుండా మామూలు గులాబి సైజుకంటే చిన్నవి ఉన్నాయి. మరింత పెద్దవీ ఉన్నాయి. అనేక రకాల పూలున్నాయి. గులాబి పువ్వు అందరికి తెలిసిన పువ్వు. అందరికి నచ్చే పువ్వుకూడా గులాబీనే.

ఇదంతా గులాబీ మీద ధ్యానం. ఇదే ధ్యానాన్ని గులాబీకి బదులు గాయత్రీమాతపై చేయాలి. ధ్యానంలో గాయత్రీమాత గురించిన రకరకాల విషయాలను ఆలోచించుకుంటూ కూర్చోవాలి. మొదట పంచముఖి గాయత్రీ మాత్రమే మనకు తెలుసు. పరమపూజ్య గురుదేవులు శ్రీ పండిత శ్రీరామశర్మ ఆచార్య మనకు ఏకముఖ గాయత్రిని అందించారు. సాధనా జగత్తులో అడుగుపెట్టే ప్రాథమిక స్థాయి వారికిది ఎంతో ఉపయుక్తమైనది. ఏకముఖ గాయత్రీ ద్వారా ఓ విశేషమైనటువంటి శక్తి సాధకుణ్ణి ఆశ్చర్యకర రీతిలో ప్రభావితం చేస్తుంది. ఈ గాయత్రీ దేవి యొక్క సప్తముఖి, త్రిముఖి వంటి శక్తుల్ని ఇటీవల భగవాన్ శ్రీమారెళ్ళ శ్రీరామకృష్ణ గురుదేవులు అందించారు.

గాయత్రీ మంత్రానికి 24 అక్షరాలున్నాయి. అక్షరాలను వర్ణాలు అనీ అంటారు. ఈ వర్ణాలపై ధ్యానం చేయటం తెలుసుకోవాలి. ప్రతి అక్షరానికీ ఓ రంగు ఉంటుంది. అక్షరాల కలయికతో పదం ఏర్పడుతుంది. కొన్ని పదాలతో భావాన్ని మనం వ్యక్తం చేయగలుగుతాం. మన భారతీయ ఋషులయొక్క గొప్పతనాన్ని గురించి చెప్పేందుకు మనకు మాటలు చాలవు. గాయత్రీమంత్ర అక్షరాలతో ఏర్పడే శక్తి తరంగాలు (శబ్ద తరంగాలు) ఆకాశంలో గాయత్రీ మాత ఆకృతిని నిర్మిస్తాయి. గాయత్రీ మంత్రానికీ, గాయత్రీమాతకు ఏమీ తేడాలేదు. దీనిని యిటీవల శాస్త్రజ్ఞులు ధృవీకరించారు. స్పష్టంగా ఫొటోలు



కూడా తీశారు. ప్రతి అక్షరానికి రంగు ఉన్నట్లే గాయత్రీమంత్ర అక్షరాలకు కూడా రంగులున్నాయి.

గాయత్రీమంత్రం లోని మొట్టమొదటి అక్షరమైన 'తత్' సంపెంగ పువ్వులోని పసుపచ్చరంగులో ఉంటుంది. 'తత్' అంటే బ్రాహ్మీశక్తి, వైష్ణవీశక్తి, శాంభవీశక్తి అని అర్థం. ఎప్పుడైతే మనం పసుపచ్చరంగులోని తత్ అక్షరాన్ని కళ్లుమూసుకొని ధ్యానించామో పై మూడుశక్తుల ప్రభావం మనమీద పడుతుంది. మూలాధారం నుంచి ఆజ్ఞాచక్రం వరకు ఉన్న చక్రాల వంద దళాలనీ 'ఓం తత్' అనే శబ్దము ప్రభావితం చేస్తుంది. ఈ అక్షరాన్ని మూలాధారం దగ్గర స్వాధిష్ఠానం దగ్గర, మణిపూరకం దగ్గర, అనాహతం దగ్గర, విశుద్ధి దగ్గర, ఆజ్ఞా చక్రం దగ్గర దర్శించాలి. (భావన చేయాలి.) అదే మాదిరి తిరిగి ఆజ్ఞ నుంచి మూలాధారం వరకు అదే ధ్యానాన్ని చేయాలి.

అవిశపువ్వు లాంటి శోభ కలిగిన 'స'కారాన్ని మనస్సులో ధ్యానం చేసుకుంటే అనేక ఉపపాతకాలు నాశనమవుతాయి. చిరాకు, విసుగు వంటి పరిస్థితులు తొలగిపోతాయి. శాంతి, సౌమ్యత లభిస్తాయి.

'వి' అనే అక్షరాన్ని ధ్యానం చేయటం వల్ల మహా పాపాలు నాశనమౌతాయి.

ఇంద్రనీలమణి రంగుని ధ్యానం చేస్తూ 'తు' అనే అక్షరాన్ని భావంలో చూడటం వల్ల గ్రహదోష రీత్యాగానీ, మరేవిధమైనటు వంటి కారణం వల్లగాని వచ్చిన రోగాల్ని రకరకాల వ్యాధుల్ని నివారించుకోవచ్చు. 'ఇంద్రనీలమణికాంతి రోగగ్రస్తున్ని శరీరంపై ధారాళంగా పడుతోంది.' అని భావన చేసినా వారి వారి రోగాల్ని పోగొట్టగలుగుతాం.

తల్లిగర్భంలోని శిశువులను చంపటాన్ని భ్రూణ హత్యా అంటారు. ఈ హత్యాపాతకాన్ని 'వ' మీద ధ్యానం చేయటం వల్ల

పోగొట్టుకోవచ్చు. ఈ భ్రూణ హత్యతో సమానమైన హత్యను మనమందరం రోజూ చేస్తునే ఉంటాం. మనకొచ్చే సృజనాత్మకమైన ఆలోచన (క్రియేటివ్ ఐడియాస్)ను ఆచరణలో పెట్టలేకపోతే అది భ్రూణహత్యాపాతకాన్ని కల్గిస్తుంది. అలాంటి మహాపాతకాల్ని 'వ' కారాన్ని ధ్యానం చేయటం వల్ల నివారించుకోవచ్చు. ఎదురుగా ఓ నల్లటి తెరమీద తెల్లటి అక్షరం 'వ' ఉన్నట్లు భావించుకోవాలి. ఇలా ధ్యానం చేయటం వల్ల మంచి మంచి సృజనాత్మకమైన ఆలోచనలు మనలో పుడతాయి.

నిర్మలంగా శుద్ధ స్ఫటికంలా ఉన్న 'రే' అక్షరాన్ని ధ్యానం చేయటం వల్ల వెళ్ళగూడని ప్రదేశాలకు వెళ్ళటం వల్ల సంక్రమించిన పాపాలను పోగొడుతుంది.

సరిగ్గా అలాంటి శుద్ధస్ఫటికమును పోలిన 'ణి' అక్షరాన్ని ధ్యానం చేయటం వల్ల తినకూడని పదార్థాన్ని తినటం వల్ల కలిగిన పాపాలుపోతాయి. సమస్త రోగాలను ఉపశమింపచేయగల ఈ 'ణి' అక్షర ధ్యానము ప్రధానంగా గ్యాస్ట్రిక్ ట్రబుల్స్ త్వరగా పోగొడుతుంది.

'య' అను అక్షరమును ధ్యానము చేస్తే బ్రహ్మ హత్యా పాతకాన్ని పోగొట్టుకోవచ్చు. ఆ పై గొప్ప వరాల్ని కూడా పొందవచ్చు.

నీలమేఘము వంటి 'భ' కారమును ధ్యానించటం వల్ల పురుష హత్యాది పాపాలను నశింపచేసుకోవచ్చు.

అలాగే ఎరుపు రంగుగల 'గో' అక్షరమును ధ్యానించి గోహత్యాది మహాపాతకాలని వెంటనే పోగొట్టుకోవచ్చు.

అదే ఎరుపురంగు గల 'దే'కారాన్ని ధ్యానించి స్త్రీ హత్యాపాతకాన్ని పోగొట్టుకోవచ్చు.



మల్లెపువ్వులాంటి 'వ' కారాన్ని ధ్యానించటం వల్ల గురుహత్యా పాతకం వెంటనే నశిస్తుంది.

'స్య' కారాన్ని బంగారు కాంతితో ధ్యానము చేసిన సర్వ పాపాలను పోగొట్టుకోవచ్చు.

మల్లెపువ్వు వంటి తెల్లని 'ధీ'కారాన్ని ధ్యానించిన తల్లిదండ్రులను వధించుటవల్ల కలిగిన పాపాలు నశిస్తాయి. తల్లిదండ్రులను తిట్టినా చంపినట్లే లెక్క. మహాభారతంలో దీనికి సంబంధించిన ప్రత్యేక ఘట్టాలు ఉన్నాయి.

పద్మరాగం వంటి కాంతిగల దివ్యతేజస్సు కలిగిన 'మ' కారాన్ని ధ్యానించిన పూర్వజన్మ పాపాలు వెంటనే నశిస్తాయి.

పూర్ణ చంద్రుని వంటి కాంతిగల 'హి' కార ధ్యానము సమస్త పాపాలను పోగొడుతుంది.

పాండువర్ణముగల 'ధి' కార ధ్యానము. నాది నాది అనే భావనతో ఏర్పడిన సమస్త పాపాలూ, ప్రతిగ్రహము వల్ల కలిగిన సమస్త దోషాలూ పోతాయి.

ఎర్రని ఆరుద్ర పురుగు రంగు గల 'యో' కారమును ధ్యానించిన ముని పుంగవుల వంటి ప్రాణులను వధించిన పాపాన్ని పోగొడుతుంది.

తరువాతి రెండవ 'యో' కారము సమస్త పాపాలని పోగొడుతుంది. అంతేకాదు తిరిగి పాపాలని కలుగనివ్వదు.

ఉదయిస్తున్న సూర్యుని కాంతివంటి 'న' కారమును తూర్పుదిక్కుగా కూర్చుని ధ్యానం చేయటం వల్ల పరమపదమును పొందగలము.

నీలి కమలము వంటి శ్యామల వర్ణంలోని 'ప్ర' కారమును ధ్యానించిన అదుపు తప్పినటువంటి పరిస్థితుల మీద చక్కటి ప్రభావం చూపించి అనుకూల పరిస్థితులు ఏర్పడగలవు.

సౌమ్యమైన గోరోచనమువంటి పచ్చని వర్ణము గల 'చో' కారాన్ని ఒక్కసారి ధ్యానించినవాడు విష్ణుపదమును పొందగలడు. శుక్లపక్ష చంద్రుని వంటి కాంతిని పడమర వైపుకి తిరిగి 'ద' కారముతో ధ్యానించిన బ్రహ్మపదమును పొందగలరు.

'యాత్' అను అక్షరం బ్రహ్మ విష్ణు, మహేశ్వర కలగలపు అంశ గలది. కళ్యాణ కారకమైన 'యాత్' అక్షరాన్ని ధ్యానించిన ప్రత్యక్ష ఫలము నొసంగును.

ఈ విధంగా గాయత్రీమంత్ర 24 అక్షరాల్లో ఎప్పుడు ఏది అవసరమైతే వానిపై ధ్యానం చేసుకోవచ్చు. ప్రారంభ దినంలో ఒకో అక్షరం మీద ఓ 15 సెకన్లపాటు ధ్యానం చేస్తూంటే అలవాటు అవుతుంది. దీనిని ప్రతి పిల్లవాడి చేత చేయించటం ఈ ధ్యాన పద్ధతిని విద్యారినీ విద్యార్థులందరకు అలవాటు చేయటం వల్ల మంచి ఏకాగ్రత, అద్భుతమైనశక్తి వారికందజేసినవారమవుతాము.

పండిత శ్రీ శ్రీరామ శర్మ ఆచార్య గురుదేవులు, శ్రీమాతా భగవతీ దేవి ముఖ్యంగా మహిళల కోసమైన అనేక సూచనలు రహస్య సాధనలు తెలియజేశారు. ఒక పురుషుణ్ణి ఉన్నతునిగా మారిస్తే అతనొక్కడే మారతాడు. అదే ఓ స్త్రీ మారితే మొత్తం కుటుంబం మొత్తాన్నే మార్చేస్తుంది. రాబోయే రోజుల్లో ఆడవారిదే అత్యద్భుత పైచేయి అవుతుంది. ఓ విషయాన్ని డ్రాయింగ్ రూమ్ వరకు తీసుకువెళ్ళటం కంటే వంటింటి వరకు తీసుకువెళ్ళటం తెలివిగలతనం. మనకెంత ఉత్సాహంగా ఉన్నా ఓ చిన్న తలనొప్పి వస్తే ప్రణాళికంతా తారుమారవుతుంది. అస్తమానం



స్త్రీలు కుటుంబంలో ఆడపడుచులు, మరుదులు, అత్తమామలు, చుట్టు ప్రక్కలవారు, అమ్మలక్కలు వీరందరితో కలిసిమెలసి తిరగాల్సి ఉంటుంది. కలుపుగోలు తనంగా మాట్లాడాల్సి వస్తుంది. మగవారికంటే ఆడవారికే జాగ్రత్త అవసరం. ఎక్కువ మాట్లాడినా, తక్కువ మాట్లాడినా ఇబ్బందే. ఓ చిన్నమాట సంపూర్ణ కుటుంబంలో కలహానికి కారణం కావచ్చు. గాయత్రీశక్తిని ఉపయోగించుకోదలచిన వారెవరైనా ఆ తల్లి యొక్క శక్తి చేత మనోనిగ్రహాన్ని ఎలా పొందవచ్చో చూద్దాం !

మామూలుగా గాయత్రీ స్వరూపాన్ని ధ్యానించాలి. ఆవిడ తెల్లని బట్టలు కట్టుకొన్నట్లు నాలుగు భుజాలు కలిగి వున్నట్లు భావించాలి. ఓ చేతిలో జపమాల, రెండవచేతిలో కమండలం, మూడవ చేతిలో పుస్తకం, నాల్గవ చేతిలో కమలం వున్నట్లు భావనలో స్పష్టంగా చూడగలగాలి. ఇలా నాలుగు భుజాలు కలిగిన శ్వేత వస్త్రధారి అయిన గాయత్రీమాత పరమేశ్వరుని వలె వృషభ వాహనం మీద కూర్చుని వున్నట్లు ఊహ చేసుకుంటూ కనీసం 24 సార్లు గాయత్రీ మంత్రాన్ని ఉచ్చరించాలి. ఈ రకమైన ధ్యానం వల్ల ఆందోళనగా ఉన్న పరిస్థితులు, తారుమారవుతున్న కుటుంబ వ్యవహారాలు చక్కబడి మనస్సుకు ఊరట కలిగిస్తుంది.

కుటుంబంలో పెళ్ళికావాల్సిన పిల్లలు ఉంటారు. వయస్సు మించిపోతుంటుంది. తగిన సంబంధాలు రాక మనస్సు అగమ్య గోచరంగా ఉంటుంది. 'పెళ్ళి ఎప్పుడౌతుందో రాబోయే వరుడి యొక్క స్వభావం ఎలా ఉంటుందో' వంటి ప్రశ్నలతో కుటుంబంలోని పెద్ద వారికి పెళ్ళి కావల్సిన వారికి ఆందోళనగా ఉంటుంటుంది. అలాంటప్పుడు కన్యలచేత ప్రతిరోజూ ఈ క్రింద చెప్పబడిన సాధన చేయిస్తే వారి భవిష్యత్తు ఖచ్చితంగా ఆనందమయముగాను, ఆశ్చర్యకరమైన మార్పులతో శుభప్రదంగాను మారిపోగలదు.

ఓ గాయత్రీ మాత చిత్రపటాన్ని చక్కగా అలంకరించి గురుప్రార్థన చేశాక పంచోపచార పూజ చేయాలి. అర్ఘ్యము, పాద్యము సమర్పించాక దీపారాధన చేసి, అగరువత్తి వెలిగించి ఏదైనా తనకి నచ్చిన ఓ పదార్థాన్ని నివేదన చేయడం. ఈ ఐదు పనులని పంచోపచారాలు అంటారు. ఈ పంచోపచారపూజ చేశాక కళ్ళు మూసుకొని ఏక ముఖి గాయత్రీ మాతను ధ్యానం చేయాలి. హంస వాహిని, రెండు భుజములు, ఒక చేతిలో కమండలము మరియొక చేతిలో పుస్తకం చిరునవ్వుతో వున్న అమ్మవారి ముఖాన్ని చక్కగా ధ్యానంలో చూస్తూ ఓ 24 సార్లు గాయత్రీమంత్ర జపం చేయాలి. ఇలా చేసుకుంటూ ఉంటే వారి భవిష్యత్తు ఆనందమ యంగా, సుందరంగా తీర్చిదిద్దబడగలదు. యిందు ఎలాంటి సంశయము లేదని ఎన్నో నిదర్శనాలు ఋజువు చేస్తున్నాయి.

కుటుంబంలో స్త్రీకి ఎదురయ్యే సమస్యలు ఎన్నో ఉంటాయి. ప్రధానంగా ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న వారెవరైనా ఈ సాధన చేయాలి.

కుటుంబంలో భర్త ౖటెముకురాడు. అనేక వ్యసనాలకు లోనై ఉన్నాడు. లేక కుటుంబంలో యుద్ధవాతావరణం నెలకొని ఉన్నది. లేకపోతే గృహస్థజీవితం ఆందోళనగా అస్తవ్యస్తంగా ఉంది. ఇలాంటి పరిస్థితిలో గాయత్రీమాత చిత్రపటానికి,పూజావేదికకు పసుపురంగు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. పసుపురంగు వస్త్రము పరచి దానిపై చిత్రపటాన్ని అలంకరణ చేయాలి. సింహవాహనం మీద రెండు భుజాలు కలిగినటువంటి గాయత్రీమాత ఓ చేతిలో త్రిశూలం మరో చేతిలో ఢమరుకం పట్టుకొని పసుపురంగు బట్టలు ధరించి మన ఎదురుగా సాక్షాత్కరించినట్లుగా భావించాలి. మన పరిస్థితులను బట్టి గాయత్రీ మంత్రజపం ఎంత ఎక్కువ చేయగలిగితే అంత-కనీసం



24 సార్లు చేస్తూ సింహవాహిని గాయత్రీమాతను ధ్యానించాలి. ప్రతి పౌర్ణమికీ, అమావాస్యకీ ఉపవాసముంటూ ఓ నెలరోజులపాటు దీక్షగా చేయగలిగితే అమోఘమైన మార్పులు వస్తాయి. సంతానం కావలసిన వారు సత్ సంతానము కొరకు లేదా కుటుంబంలో ఉన్న సత్సంతానం చెప్పిన మాట వినకుండా ఓ కళంకంగా తయారవుతున్నప్పుడు భార్యాభర్తలు ఇద్దరూ యీ సాధనని చేయగల్గితే సత్ఫలితాలు త్వరగా వస్తాయి.

జలుబు, కఫం, జ్వరం వంటి చలి వల్ల ప్రకోపింపబడిన వాటి నివారణ కోసం గాయత్రీ మంత్రంలో 'ఐం' అనే బీజాక్షరాన్ని ఉచ్చరించటం ద్వారా తగ్గించుకోవచ్చు. ఓం భూర్భువః స్వః ఐం ఐం ఐం. తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

ఇలా ఐం బీజాక్షరాన్ని 3 సార్లు అనుసంధానం చేసి కనీసం 24 సార్లు గాయత్రీ మంత్రజపం చేయాలి. ఆకుపచ్చ రంగు బట్టలు ధరించిన వృషభ వాహిని గాయత్రీ మాతను జప సమయంలో ధ్యానం చేయాలి.

విషరోగాలు, గాస్ట్రిక్ ట్రబుల్స్, అల్సర్‌లు, అజీర్తివల్ల, వైరస్‌వల్ల వచ్చినటువంటి రకరకాల రోగాల నివారణ కోసం 'హూం' అనే బీజాక్షరాన్ని 3 సార్లు గాయత్రీమంత్రానికి అనుసంధానం చేయాలి. కనీసం 24 సార్లు మంత్రజపం చేయాలి. జపం చేసేప్పుడు పైన చెప్పినట్లు వృషభవాహినీ, ఆకుపచ్చ వస్త్రధారిణి, చేతిలో త్రిశూలం, ఢమరు ధరించి వున్న గాయత్రీ మాత స్వరూపాన్ని ధ్యానం చేయాల్సి ఉంటుంది. ఓంకారం తరువాత భూర్భువఃస్వః 3 వ్యాహృతులు. ఆ తరువాత మన సమస్య నివారణకు బీజాక్షరాలు స్పష్టంగా ఉచ్చరించాలి.

తులసిఆకు, మిరియాలపొడి నీటిలో కలిపి ప్రతి రెండు మూడు గంటల కొకసారి రోగికి ఇవ్వవచ్చు. దీనితో మరిన్ని ప్రయోజనాలున్నాయి.

తేళ్ళు, పాములు, జర్రులు వంటి విషక్రిములు కాటు వేసినప్పుడు మనకు ఏ స్వరం నడుస్తోందో ఆ వైపు చేతితో యజ్ఞభస్మాన్ని తీసుకొని గాయత్రీమంత్రోచ్చారణ చేస్తూ పురుగుకుట్టిన చోట రెండు మూడు సార్లు రాయాలి.

'పిల్లలు సరిగ్గా చదువుకోవటం లేదు. పరీక్షల్లో సరిగ్గా మార్కులు రావటం లేదు'. అని చాలా మంది తల్లిదండ్రులు పిల్లల విషయంలో కలవరపడుతుంటారు. అలాంటివారు ఈ క్రింది సాధనను వాళ్ళ పిల్లలచేత చేయించి ఆశ్చర్యకరమైన మార్పులు పొందవచ్చు.

ఉదయం పూట సూర్యుడివైపు చేతులు చాచి, అర చేతులపై సూర్యకిరణాలు పడేలా పెట్టాలి. చేతులు అలాగే ఉంచి పన్నెండుసార్లు గాయత్రీ మంత్రాన్ని యిలా ఉచ్చరించాలి.

ఓం ఓం ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ॥

యిలా పన్నెండు సార్లు జపం చేశాక సూర్యకిరణాలు పడ్డ ఆ రెండు అరచేతుల్నీ తల పైభాగంలో, రెండు కళ్ళకు, రెండు నాశికా రంధ్రాలకు, నుదుటికి, ముఖానికి రాసుకోవాలి. అలా రాసుకున్నాక మళ్ళీ సూర్యుడివైపు అరిచేతులు చూపిస్తూ సూర్యకిరణాలు పడేలాగా ఉంచి పన్నెండు సార్లు పైన చెప్పినట్టు గాయత్రీ మంత్రోచ్చారణ చేసి అరిచేతుల్ని తలకు ముఖానికీ రాసుకోవాలి. యిలా ఎన్నిసార్లు చేయగలిగితే అంత అద్భుతమైన ఫలితాలనిస్తుంది. ఈ సాధన చేసి విద్యార్థులు నెల రోజుల్లోనే అమోఘమైన మార్పులు చవిచూసినవారున్నారు.



తరువాత ఆర్థిక యిబ్బందులు, అవసరమైనప్పుడు అవసరమైన వస్తువులు దొరకకపోవడం చూస్తుంటాం. కొంత మంది లక్షాధికారులు ఉంటారు. పది పన్నెండు లక్షలు ఎడంచేత్తో విసిరిపారేయగలరు. అలాంటి వారికి కూడా ఓ విశేషమైన సమయంలో కొద్దిపాటి డబ్బుకూడా అవసర పరిస్థితుల్లో దొరక్కపోవచ్చు. దీన్ని దరిద్రం అంటారు. దరిద్రం అంటే లేమి కాదు. అవసరమైనపుడు బంగళాలు, కార్లు, స్కూటర్లు, పనివాళ్ళు ఉండికూడా అవసరమైన పని మీద బయటికెళ్ళాల్సి వస్తే కారుంటుంది. కాని డ్రైవరుండడు. డ్రైవరు, కారు వున్నా పెట్రోలుండకపోవచ్చు. స్నేహితులు తీసుకెళ్ళిన స్కూటరు సమయానికి అందించ లేకపోవడం. యిలాంటి పరిస్థితుల్లో అప్పుల బాధలు ఎక్కువై అశాంతిగా ఉన్నా, ఉద్యోగం లేకపోవడం వల్ల సమస్యలు కలిగినా యిలాంటి వాటన్నిటికీ -'శ్రీం' బీజాక్షరాన్ని మూడు సార్లు గాయత్రీ మంత్రం చివర అనుసంధానం చేసి జపించడం ద్వారా సత్వర శుభఫలితాల్ని అందుకోగలగడం ఎన్నో చోట్ల మనం ప్రత్యక్షంగా గమనిస్తున్న సత్యం. **ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ శ్రీం శ్రీం శ్రీం.** ఈ సాధన ఫలితాన్ని మరింత తొందరగా పొందాలనుకున్నవారు తొమ్మిదిరోజుల ఉపాసనాదీక్ష చేయాల్సి ఉంటుంది. దీని గురించి సమర్థ సద్గురు వేదపీఠం వారికి వ్రాసి తెలుసుకొనగలరు. ప్రచండమైన శక్తిధారలతో పరమాశ్చర్యకర మార్పులతో జీవితాన్ని నందనవనంగా మార్చివేయగల అనుష్ఠానమిది. అదృష్టవంతులు అందుకొంటున్నారు. మీరూ ప్రయత్నించండి!

ఈ ధ్యాన విధానాలు - సాధనా విధానాలు ఉపయోగించు కొని మన జీవితాల్లో వచ్చేటటువంటి సమస్యలు, బాధలు, కష్టాలు నివారణ చేసుకోవచ్చునని దివ్యాత్ములు - దయాసాగరులు ఐన ఋషులు సూచించినవే కదా ! కాబట్టి ప్రకృతి నాకిస్తోన్న కష్టాలు నేను భరించాల్సిందే Nature is always right అనుకొని రోగగ్రస్థ

జీవితాలను కష్టకాలాన్ని ఈడుస్తూ ఏడుస్తూ బ్రతకమనికాదు. అలాంటి వేదనా భరిత జీవితం మనకెలా వున్నా మనచుట్టు ప్రక్కల వాళ్ళకు చూట్టానికి కష్టమనిపిస్తుంది. దానికంటే మాతృహృదయులైన మహాత్ములు మన దయనీయస్థితిని చూసి తట్టుకోలేరు. అందుకే మనకి పైన వివరించిన ఎన్నో రహస్య సాధనలు, బీజాక్షర వినియోగము, ధ్యానవిధానాలు తెలియజేశారు. మనం వాటిని చక్కగా వినియోగించుకొని మహాకాలుని ఆశీర్వాదంతో క్రమ క్రమంగా మహాశక్తివంతులమౌదుముగాక !

అలెగ్జాండర్ క్యాజాబిజర్ దయవల్ల ఓ ప్రాంతాన్ని చేరుకున్నాడు. అక్కడ ఒకచోట అమృతం ప్రవహిస్తోంది. బాగా దప్పిగొన్న అలెగ్జాండరు ఆ ప్రవాహాన్ని చేరి అమృతం తాగబోతుంటే ఓ కాకి అక్కడ చేరి గట్టిగా యిలా అరిచింది. "ఓరి దౌర్భాగ్యుడా ! నా మాటవిని వెనక్కి వచ్చేయ్ ఆ నీటిని త్రాగవద్దు" అంటూ పిచ్చెత్తినట్టరిచింది కాకి. 'ఏం ఎందుకు ?' అన్నాడు అలెగ్జాండర్ ఆశ్చర్యపోతూ. 'ఓ సారెప్పుడో "నేనొక చుక్క ఈ నీటిని తాగాను అంతే. నాకు మృత్యువు రావడం లేదు. ఇప్పుడు నేను పండు ముదుసలిని. పైగా బలహీనమైపోయాను. నా తోటివారు - కూడా పుట్టినవారు ఎప్పుడో చనిపోయారు. నా పిల్లలు వాటి పిల్లలు కూడా ఎప్పుడో పోయారు. నేను మాత్రం ఒంటరిగా యిలా మిగిలి పోయాను. పోయిన వాళ్ళని గుర్తుచేసుకొని బాధపడటం నా నిత్యకర్మ అయింది. నాకు జీవించాలని లేదు. మృత్యువురాదు. జాగ్రత్త ! నువ్వు కూడా ఈ అమృత జలాన్ని తాగావో నా గతే నీకూ పడుతుంది" అంది. కాసేపు ఆలోచించి అలెగ్జాండరు ఆ అమృతం తాగకుండా వెనక్కి వెళ్ళిపోయాడట.

శారీరక అమరత్వం ఎప్పుడో అప్పుడు తీరని దుఃఖాన్నిస్తుంది. ఆధ్యాత్మిక అమృతం మనిషికి శాంతిని, సంతోషాన్ని యిస్తుంది. దీన్నే



యింకొక పేరుతో బ్రహ్మ జ్ఞానం అంటారు. ఆ బ్రహ్మజ్ఞానాన్ని బ్రహ్మ విద్య ద్వారా పొందగలం. ఆ బ్రహ్మ విద్యకు సంబంధించిన అమృతాంశాలే 'గాయత్రి' గా అందించబడుతున్నాయి.

అనేక మంది మహాత్ములు అమరులయ్యారు. అనేకమంది గురువులు కూడా అమరత్వం పొందారు. రాముడు, కృష్ణుడు, క్రీస్తు, మహమ్మద్ యింకా అనేక మంది యోగులు, అవతార పురుషులు, దేవదూతలు, పరమగురువులు మృత్యువును జయించినవారే. రమణ మహర్షి - షిరిడీ సాయి వంటి వారు కూడా అమృతత్వప్రాప్తి పొందినవారే. యిలాంటి మాటలు విన్నాక సామాన్యులకు ఓ సందేహం కలుగుతుంది. సాధారణంగా మరి అలాంటి చిరంజీవులు శరీరాన్ని వదిలేశారేమని. ఉండి పోవచ్చుగా అనిపిస్తుంది. శరీరాన్ని వదిలి వెళ్ళిపోవాల్సిన అవసరం ఏమొచ్చిందనిపిస్తుంది. పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్యగానీ, మరొకరెవరైనా గానీ షిరిడీ సాయిగానీ మరొకరైనా గానీ వారు చెప్తోన్నది ఆచరిస్తుండేవారున్నంతవరకు దేహత్యాగం చేయరు. అలాంటి శిష్యులననలు వదిలి వెళ్ళలేరు. 'యింకెవరూ మనమాట వినడం లేదు. ఎవరి హడావిడిలో వాళ్ళు ఉండిపోయారు' అని అనుకొన్నప్పుడు శరీరం వదిలేస్తారు. లేకపోతే వెళ్ళరు. ఉండి పోతారు. యీ మహాసత్యాన్ని మనం గ్రహించి తెలిని వారికి తెలియజేయాలి. యీ విషయంలో పూజ్యగురుదేవులు శ్రీ పండిత శ్రీశ్రీ పండిత శ్రీశ్రీరామశర్మఆచార్యుల వారు ఆయన అనుకొన్న దానికంటే ఓ ఏడేళ్ళు పొడిగించుకొని మరీ వుండిపోయారు. యిది వారి శిష్యుల గొప్పదనమేమరి.

యికపోతే శారీరకమైన ఆరోగ్యముతో దీర్ఘ జీవనం గడుపుతూ ఎలాంటి మానసిక ఆధ్యాత్మిక ఎదుగుదల లేకపోవడం కూడా జీవచ్ఛవంతో సమానము అని తెలుపబడింది. శారీరక అమరత్వం కోరుకోవడం

బాధలని కొని తెచ్చుకోవడమే. భగవంతుడు సమస్త సృష్టినీ సృష్టించాక తృప్తి కలగక తనను తెలుసుకొనే శక్తిగల మనిషిని సృష్టించాడు. అలాంటి మనిషికి ఊహించడం తెలును. నిజంగా ఊహించగల్గడమనేది మనిషికివ్వబడ్డవరం. 'కల్పన అనే వరంతో గొప్ప గొప్ప పనులు చేయవచ్చు. పనికిమాలిన పనులూ చేయవచ్చు. మనకివ్వబడిన ఈ 'ఊహ' అనే వరం ఈ సృష్టిలో మరి ఏ ప్రాణికీ లేదు. నేడు మనిషి ఆధునిక యుగం అంటూ చెప్పుకుంటున్న ఈ స్థాయికి చేరాడంటే ఊహ అనే వరాన్నుపయోగించుకునే.

ఉదాహరణకి ఏ పులికో ఈ వరం యివ్వబడితే అది కూడా మన ఊహకందని విధంగా ఊహించి మనల్ని మించి ఎంతో ఎత్తుకెదిగి మనిషి చేత తోకకు మాలిష్ చేయించుకుంటూనో, కాళ్ళు పట్టించుకుంటూనో ఉండి ఉండేది. కానీ భగవంతుడు ఊహ అనేది మనకే యిచ్చాడు. యిక వేటికీ యివ్వలేదు. సక్రమంగా కల్పన చేయడం సంకల్ప మౌతుంది. సత్+కల్పన.

మన కల్పన సక్రమమైనదైతే అంటే మనిషి యొక్క సంకల్పం సరిగ్గా ఉండి వుంటే నేడింత వినాశకరమైన పరిస్థితులుండి ఉండేవి కావు. ఏనాడో బ్రహ్మాండమైన స్వర్గసీమ ఏర్పడి ఉండి ఉండేది. మనిషి యొక్క ఆలోచనలు - సంకల్పాలు నీరు ఆవిరై ఎలా మేఘాల్లా ఆకాశంలో ఓ చోట ఎలా చేరతాయో అదే విధంగా ఆలోచనా తరంగాలు కూడా మన మెదడు నుంచి విపరీతమైన వేగంతో ఆకాశంలో ఓ చోట చేరతాయి. అది మంచి ఆలోచనగానీ, చెడు ఆలోచనగానీ అవి ఎన్నటికీ నశించవు. అవి ఎంత వేగంగా ప్రయాణం చేస్తాయంటే కొద్ది సెకన్లలోనే ఈ పృధ్వని చుట్టిరాగలవు. అంత వేగంగా ప్రయాణించే మన ఆలోచనా తరంగాలు ఆకాశంలో సార్టింగ్ చేయబడి (ఏ కోవకు చెందిన ఆలోచనలు ఆ వైపు ప్రోధి చేయబడి) అలా



ఆకాశంలో ఎన్నటికీ చెడని విధంగా, నశించని విధంగా అలానే ఉండిపోతాయి. ఈ విశ్వంలో ఎన్నో రకాల శక్తులున్నాయి. అయినా ఈ ఆలోచనా శక్తిని మించిన శక్తి మరొకటి లేదు. ఆ శక్తే నేడింత వినాశనం కల్గిస్తోంది. రాబోయే రోజుల్లో ప్రచండరూపం దాల్చనున్నది.

ఓం సర్వవ్యాపకమైన **భూర్భువః స్వః** - మూడులోకాలనీ ఆవరించి ఉన్నటువంటి **తత్సవితుర్వరేణ్యం** - ఆ శ్రేష్ఠమైన సవితా తేజస్సు **భర్గోదేవస్య ధీమహి** - మన అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి **ధియోయోనః ప్రచోదయాత్** - మా బుద్ధులను సన్మార్గము వైపు ప్రేరేపించుచున్నది.అనే చక్కటి భావన-ఆలోచన-ఊహ మన జీవితాల్ని మార్చివేయగలదు. (పైన ఎలాఐతే వుందో ఖచ్చితంగా అలాగే భగవాన్ శ్రీమారెళ్ళ మనల్ని అర్థంతో సహా జపం చేయమంటున్నారు కొన్నాళ్ళపాటు)

ఇదీ గాయత్రి మంత్రము. కొన్ని వేల సంవత్సరాల నుంచీ కోటాను కోట్లమంది, లక్షలాదిమంది యిదే గాయత్రీ మంత్రాన్ని చేస్తున్నారు. 'మాకు మంచి ఆలోచనలనివ్వు సూర్యభగవానుడా !' అని ఎలుగెత్తి ఆర్తితో పిలుస్తూనే వున్నారు. వశిష్ఠుడు, విశ్వామిత్రుడు వంటి వారు కూడా ఉన్నారందులో ఋషి - మహర్షి - రాజర్షి - దేవర్షి - బ్రహ్మర్షి వంటి స్థాయిల్లో వున్న మహామహులెందరో వేలకి వేల సంవత్సరాల నుంచి యిదే గాయత్రీమంత్రోచ్చారణ చేస్తూనే వున్నారు. నేటికీ హిమాలయాల్లో వశిష్ఠుడు, విశ్వామిత్రుడు వంటి వారి నివాస కేంద్రాలున్నాయి. అక్కడి నుంచీ యిదే గాయత్రీ మంత్ర జపంతో విడుదలవుతున్న శబ్దతరంగాలు, నేడు మనం చేస్తోన్నటువంటి గాయత్రీ మంత్రోచ్చారణా తరంగాలు ఈ మహాకాశంలో ఓ చోట ప్రోధి చేయబడుతున్నాయి. బ్రహ్మాండమైన మేఘాల్లా ఏర్పడి ఉన్నాయి.

మానవులమైన మనము ఆనందంగా లేకపోవడానికి, దుఃఖితులమై ఉండడానికి కారణము అజ్ఞానమే తప్ప మరొకటి గాదు.

సవితా దేవతను మనం ప్రార్థన చేస్తున్నదేమంటే మా దుఃఖాన్ని (అజ్ఞానాన్ని) పోగొట్టు! మంచి ఆలోచనలనివ్వు ! అనే ప్రార్థన అమోఘమైన ఫలితాలనిస్తుంది. పరమ పూజ్యగురుదేవులు శ్రీపండిత శ్రీ శ్రీరామ శర్మ ఆచార్య తెలియజేసిందేమంటే 'నాయులారా! నేడు మీరుచ్చరిస్తున్న గాయత్రీ మంత్రం యొక్క శక్తి అలనాడు వశిష్ఠుడు, విశ్వామిత్రుడు వంటివారు చేసినప్పటి గాయత్రీ మంత్రానికన్నా ఎన్నో రెట్లు ఎన్నెన్నో రెట్లు అధికమైవున్నది. మంత్రమదే అయినా మీ భాగ్యవశమున దానియొక్క శక్తి విపరీతంగా పెరిగిపోయివున్నది. దీనిని మీరు వృథా చేసుకోకండి !' అని చెప్పారు.

మామూలుగా ధ్వని తరంగాలు నలువైపులా వ్యాపిస్తాయి. కానీ గాయత్రీమంత్ర ధ్వని తరంగాలు సర్పిలాకారంగా (స్ప్రైరల్) గుండ్రంగా తిరుగుతూ తిరుగుతూ సూర్యుణ్ణి చేరుతుంది. తిరిగి అదే వేగంతో కిందకు ప్రయాణించి సాధకుని శరీరంలో వేడినీ, కాంతినీ, విద్యుత్తునూ వర్షింపజేస్తాయి. ఈ వర్షపు అణువులు సాధకుని శరీరాన్నే కాకుండా మనస్సునీ, అతని ఆత్మయొక్క శక్తుల్నీ జాగృతం చేస్తాయి. అంతేకాదు సాధకుడు చేసే ప్రతి ఉచ్చారణా (అది గాయత్రి మంత్రమే కానక్కరలేదు.) మొత్తం బ్రహ్మాండం మీద దాని ప్రభావం చూపిస్తుంది. అయితే గాయత్రీ మంత్రాన్ని చక్కటి భావనతో ఉచ్చరించడం వల్ల అత్యద్భుత ఫలితాన్ని తక్కువ సమయంలోనే చవి చూడగలం.

గాయత్రీమంత్రానికి 24 అక్షరాలున్నాయి. రోజుకు 24 గంటలు. గాయత్రీ ఛందస్సుతో రూపొందించబడ్డ ఈ అద్భుత మంత్రం సమత్వాన్ని తీసుకొస్తుంది. బాహ్య జీవితంలోనూ మన శరీరం లోపల కూడా దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ మంత్రం ద్వారా మన శరీరంలో కరెంటు (విద్యుత్తు) ఉత్పత్తి అవుతుంది. ప్రపంచంలో ఎక్కడైనా కరెంట్ (విద్యుత్తు) ఉందంటే అక్కడ రెండే రెండు



ధారలుంటాయి. అది 110 ఓల్టు కావచ్చు - 220 ఓల్టు కావచ్చు - 1,32,000 కిలో ఓల్టు కావచ్చు. పాజిటివ్-నెగిటివ్ రెండుంటాయి. మన శరీరంలో రకరకాల వృత్తాలున్నాయి. ఆ మాటకొస్తే సృష్టిలో ప్రతిదీ వృత్తాకారమే. ప్రతి అణువు గుండ్రంగానే ఉంటుంది. సూర్యుడు-గ్రహ గోళాలన్నీ అట్లాగే ఉంటాయి.

ట్రాన్స్‌ఫార్మర్స్‌ని కనక మనం చూస్తే అందులో వైర్లు చక్రీయ పద్ధతిలోనే వృత్తాకారంగా చుట్టబడి ఉంటాయి. దీన్ని బట్టే కరెంటు యొక్క ఓల్టేజి పెరగడం గానీ, తగ్గడం గానీ జరుగుతుంటుంది. దాన్నే స్టెప్‌డౌన్ ట్రాన్స్‌ఫార్మర్స్, స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్స్ అంటాం. వైరు యొక్క చుట్లు పెంచితే ఓల్టేజి పెరుగుతుంది. ఆ వైరు చుట్టలు తగ్గితే ఓల్టేజి తగ్గుతుంది. కాబట్టి కరెంటు యొక్క ఓల్టేజి మార్చడం మన చేతిలో పనే. దాని శక్తిని ఎంత కావాలంటే అంత పెంచుకోవచ్చు - తగ్గించుకోనూవచ్చు.

గాయత్రీ మంత్రాన్ని వృత్తాకారంగా ఉండే మాలతోనే జపిస్తాం. ఆ మాలకుండే పూసలు కూడా వృత్తాకారంగానే ఉంటాయి. ఈ వృత్తాకారము యొక్క రహస్యాలు యింకా ఎన్నో ఉన్నాయి. అయినా మనక్కావలసిందింతవరకే. మన నోట్లోంచి వచ్చే గాయత్రీ మంత్ర శబ్దాన్ని చెవుల ద్వారా వింటం వల్ల అక్కడో వృత్తం ఏర్పడుతుంది. జపవిధానంలో యిది శక్తివంతమైన ఫలితాలనిస్తుంది. మంత్రోచ్చారణ జరుగుతుండాలి. - ఆ శబ్దాన్ని మనం వింటుండాలి. ఒక మాల (108) చేస్తే సరిపోతుందా ? పది మాలలు (1008) చేయాలా ? 24 సార్లు చేస్తే సరిపోదూ! అనుకుంటూంటాం. విద్యుదుత్పాదకత గురించి తెలిసిన వాళ్ళు ఆ ప్రిన్సిపుల్ అర్థం అయితే వైరును ఎన్ని చుట్లు చుడితే వాళ్ళకి సరిపడే కరెంటు తయారు చేసుకోగలుగుతారో మనం కూడా యిక్కడంతే చేస్తాం. మనకున్న సమస్యను బట్టి, మనమున్న

వాతావరణాన్ని బట్టి మనకు మనం నిర్ణయించుకోవడమే. పదిమాలలు చేయాలో, కేవలం పదిసార్లే చేయాలో ? కానీ మహాత్ములు చెప్పేదేంటంటే 'శ్రద్ధగా ఒక్కసారి చేసినా ఆ గాయత్రీ మంత్ర సాధన వృధా అవదు' అని.

### As above so below

### అణోరణీయాం మహతో మహీయాన్

మనకు బయట ఉన్నదంతా ఖచ్చితంగా మన లోపల గూడా సరిగ్గా అలాగే ఉన్నాయి. అని ఋషుల యొక్క అద్భుతమైన స్టేట్‌మెంట్. మన అజ్ఞానంచేత బయటకు చూడ్డం అలవాటు చేసుకున్నాం. లోచూపు మర్చిపోయాం కాని మనం మనలో ఉన్న ఆ జ్ఞానాన్ని ఆ వేదాన్ని చూడగల్గితే అదే మన లక్ష్యమౌతుంది అని చెబుతూ శ్రీరామశర్మ ఆచార్య యిలా అన్నారు. "మీ రెంతటి మాయా మోహితులై ఉన్నారో మీకు తెలియటంలేదు. నేనైనా ఈ ప్రపంచంలో పడితే మీలానే వ్యవహరిస్తాను. నాకు తెలియకుండా మీ వలె నేను కూడా గతంలో చాలా జన్మలు వృధాచేసుకున్నాను. కబీరు దాస్‌గా జన్మ తర్వాత చాలా జన్మలు పరమ దద్దమ్మలా బ్రతికాను. సమర్థ రామదాస్‌గా జన్మ తీసుకున్నాక నా లక్ష్యం నాకు మళ్ళీ గుర్తొచ్చింది" అని చెప్పుకున్నారు. యిలా లక్ష్య హీనంగా మరుపుతో వెళ్ళబుచ్చిన జన్మలు మేడమ్ బ్లావెట్స్కీకీ ఉన్నాయి. థియోసాఫికల్ గ్రంథాలయంలో The 48 lives of ALCYONE అనే జిడ్డు కృష్ణమూర్తి పుస్తకం ఉన్నది. ఆయన కూడా ఏ రెండో, మూడో జన్మలలో కొన్త చెప్పుకోదగ్గట్టుగా బ్రతికాడట. ఓ 45 జన్మలు మాత్రం పరమ అజ్ఞానంతో జీవించాట్ట. ఇలాంటి విషయాలు మనకు మహనీయుల జీవితచరిత్రల్లోనూ దొరుకుతాయి. అంచేత అజ్ఞానం అనేది సహజం. కాని జ్ఞానాన్ని సముపార్జించు కునేందుకు నిరంతరం ప్రయత్నిస్తూండాలి.



మహాకుంభమేళ అనే ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ రోజుల్లో త్రివేణిస్నానం చేయాలి. అలహాబాద్ వెళ్ళాలి. టికెట్లు రిజర్వు చేయించుకోవాలి. సెలవు పెట్టుకోవాలి. ఇక ఆ పై అంతా మామూలే. ప్రయాణం దిగ్విజయంగా సాగుతుంది. యాత్ర పూర్తి చేసుకొని ఇంటి కొస్తాము. ఏం జరుగుతుందక్కడా అంటే అనేక వ్యయ ప్రయాసల కోర్చి మురికినీళ్ళలో స్నానమాడివస్తాం. కాని అజ్ఞానులమైన మనకు తెలియాల్సిందే మంటే. గంగా, యమున, సరస్వతులు అంటే ఇడ, పింగళ, సుషుమ్న అనీ- త్రివేణి అంటే అదేననీ అక్కడ స్నానం చేస్తే అంటే ఆజ్ఞాచక్రం దగ్గర ధ్యానాన్ని చేయగల్గితే కాకి కోకిలవుతుందని తెలియాలి ! కొంగ, హంస అవుతుంది. ఆ మహాకుంభమేళ బాహ్య ప్రపంచంలో జరుగుతూ ఉన్నరోజుల్లో ఖచ్చితంగా మన అంతరాంతరాలలో కూడా మనకు అనంత మహాప్రయోజనాల్ని అందించే అనుకూల వాతావరణం ఉంటుంది. దాన్ని మనం ఎంత వినియోగించుకుంటే అంతగా ధన్యులమౌతాము.

గోడ అవతల పెరుగుతున్న మొక్క గోడకంటే ఎత్తు పెరిగాక మాత్రమే యివతలవైపున్న మనకు కనబడుతుంది. అప్పుడుగానీ తెలీదు మనం పెంచుతోన్న మొక్క గోడవతల బాగానే పెరుగు తోందని. అలాగే మనం చేస్తోన్న జప, తప సాధనలు ప్రతిసారీ చక్కటి ఫలితాలనిస్తూనే ఉంటాయి. ఎటొచ్చీ ఆ వచ్చినటువంటి ఫలితాలు మనక్కనిపించాలంటే కాస్త ఓపిక పట్టాలి మరి. కాబట్టి మన క్కనిపించడం కోసం కొద్ది కాలం పాటు నిరీక్షించాల్సి వచ్చినా ఫలితాలు రాకుండా మాత్రం ఎన్నటికీ జరగదు. ఋషులు, మహాత్ములు గాయత్రీ మంత్ర జపానికి ఎలాంటి ఫలితాలనైతే చెప్పారో అవన్నీ ఏ రోజు కారోజు వృద్ధి పొందుతుంటాయని మర్చిపోకూడదు. ఈ విషయమై మాట్లాడుతూ గురుదేవులు ఓ చోట జరిగిన సంఘటనను చెప్పారు.

గాయత్రీమంత్ర జపం చాలా శక్తివంతమైన ఫలితాలనిస్తుందని ఎవరో చెప్పుకుంటుండగా విని ఓ రోజు మంచి ముహూర్తంలో దీక్ష తీసుకొని మంత్రజప సాధన చేయడం మొదలు పెట్టాడట ఒక భక్తుడు. చక్కటి భావనని జోడించి గాయత్రీమంత్ర జపాన్ని కొద్ది రోజులు ఎంతో శ్రద్ధగా చేశాడు. ఓ పదిహేను, యిరవై రోజులు అలా చేశాక అతనికిలా అనిపించింది.

ఫలానా వాళ్ళు భేతాళ మంత్రసాధన చేస్తున్నారు. చాలా త్వరగా సిదిస్తుందట. నేను కూడా ఆ మంత్రం చేస్తే సరిపోతుంది గదా ! ఆ మంత్రాన్ని శ్రద్ధతో జపిస్తే ఆ భేతాళుడో, భైరవుడో త్వరలోనే ప్రత్యక్షమై ఎదుటనిలిచి కోరిన కోరికలు తీరుస్తాడంటారు. ఈ మంత్రం కన్నా ఆ భేతాళ మంత్రం చేస్తే బాగుండునని అనుకున్నాడు. అనుకోటమే గాకుండా ఆ మరుసటి రోజు నుంచి గాయత్రీ మంత్రానికి బదులు ఆ భేతాళమంత్రమేదో జపించడం మొదలుపెట్టాడు.

పట్టుదలతో శ్రద్ధగా ఆ మంత్ర జపం చేయడం మొదలు పెట్టాక అతనికొక కంఠస్వరం వినపడింది. అస్పష్టంగా వినిపిస్తోన్న ఆ గొంతు ఎవరిదా అని ఆలోచించాడు. సహజంగా ధైర్యస్థుడు కావడం వల్ల 'ఎవరది ? మాట్లాడుతోంది ఎవరు?' అంటూ అడిగాడు. దానికి జవాబుగా నేను ఫలానా. నీవు జపిస్తోన్న మంత్రాధిదేవతను అంటూ వినిపించిందట. అందుకతను అదేమిటి ? నేను చేస్తోన్న ఈ మంత్ర ప్రభావంతో నా ఎదుట ప్రత్యక్షమౌతారని చెప్పారే ? మరి నువ్వు అందుకు భిన్నంగా కనపడకుండా ఉండి వినిపిస్తున్నావేమిటనడిగాడు.

అందుకీ మంత్రాధిదేవత అన్నది కదా ! 'నాయనా ! నీవు విన్నది నిజమే. నేనసలు నీ ఎదుటే నిలిచి మాట్లాడాల్సింది. కానీ నీవు గాయత్రీ అనుష్ఠానము చేసినవాడివి. అందుకే నీకు ఎదురు నిలబడే శక్తి నాకు



లేదు. యిక మాట్లాడడం ఎక్కడ ? అందుకే నీకు దూరంగా వెనుకవైపు నుంచి మాట్లాడుతున్నాను.' అని వినిపించిందట. అప్పుడు ఈ భక్తుడన్నాడు గదా 'నేను గాయత్రీ సాధన పెద్దగా ఏమీ చేయలేదే? కొద్ది కాలం మాత్రమే కదా చేశాను. దానికే యింత శక్తి వచ్చిందా ?' అని తన సందేహాన్నడిగాడు. అందుకా అశరీరధారి కంఠస్వరం యిలా వినపడింది. "నాయనా నీవు చేస్తోన్న గాయత్రీ మంత్రం తొందర పాటుతో మధ్యలో వదిలేసి నా వైపు దృష్టిపెట్టావు. అలా కాకుండా యింకొద్ది కాలం అదే నిష్ఠతో కనక నీవు ఆ గాయత్రీ మంత్రాన్నే జపించి ఉంటే ఎంతో శక్తి నీవశమై ఉండేది. మధ్యలో ఆపడం వల్ల ఓ గొప్ప సదవకాశాన్ని పోగొట్టుకున్నావు" అంటూ వినిపించింది.

అలాగే మనం చేస్తున్న జప, తప సాధనలన్నీ వాటి వాటి నియమం ప్రకారం చక్కటి ఫలితాలనిస్తూనే ఉంటాయి. ఎటొచ్చీ మనం కాస్త ఓపిగ్గా, శ్రద్ధగా చేయాల్సి ఉంటుంది. షిరిడీసాయి దీన్నే 'శ్రద్ధ, సబూరి'గా చెబుతుండేవారు. సబూరి అంటే ఓపికగా ఉండడం - శ్రద్ధ అంటే మనస్సునుపయోగించుకోకుండా ఉండడం. యీ శ్రద్ధ అనే మాటకు యింకేదో అర్థం చెబుతారు. కానీ శ్రద్ధ అంటే మనసు పక్కనపెట్టి పనిచేసుకొంటూ వెళ్ళడం అనే అర్థమే చాలా సరిఐనదని గ్రహించాలి. ఈ శ్రద్ధకు సంబంధించిన మరో విశేషసాధన ఈ క్రింద వివరించబడింది.

అలా ఈ మనసును ఉపయోగించుకోకుండా ఓపికతో చేసేటువంటి, పట్టుదల కలిగినటువంటి మంత్రజప సాధన మిక్కిలి ప్రభావవంతమైన ఫలితాలనిస్తుంది. అంటే మంత్ర జపం చేస్తున్నంతసేపు ఉచ్చారణ అయితే జరుగుతుంటుందిగానీ మన మనసులో ఎలాంటి భావాలు, ఆలోచనలు, ఊహలు, కల్పనలు దృశ్యాలు ఏవీ ఉండవు. అలాంటి శూన్యమనసుతో జరపబడే గాయత్రీమంత్రామో లేక మరో మంత్రమో అత్యంత శక్తివంత మైనది. మంత్రంలో లీనమవ్వాలి - జపం

చేస్తోన్నప్పుడు (శూన్య మనస్సుతో) మంత్రం పెదవులపైన నడుస్తూంటుంది. మనస్సు శూన్యస్థితిలో ఉండిపోతుంది. అలాకనుక చేయగలిగితే ఒక స్థితిలో మంత్ర జపం ఆగిపోతుంది. అది అసలైన స్థితి. ఆ స్థితి కోసమే మన సాధనలు - తపస్సులు. మంత్రము ఆగిపోవాలి. తెల్సికాదు. మనకి తెలీకుండానే మంత్రమాగిపోయిన అద్భుతవేళ ఆ దేవతాశక్తి పెదవి విప్పి పలకడం మొదలౌతుంది. ఆ స్థితి శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు ప్రతినిత్యము పొందేవారు. 8 గంటల పాటు జపం ఆ స్థితిలో జరిగేది. అలారం పెట్టుకొనేవారు. జపం ఆపి యీ లోకానికి తెప్పించేందుకు అలారం - అభ్యాసముతో వస్తుందా స్థితి. ఏళ్ళతరబడి అభ్యాసం చేయాల్సిన పనిలేదు.

**"సూర్యఆత్మా జగతస్థుషశ్చ"** ఈ సంపూర్ణ సౌరమండలం సూర్యుడి దయవలనే పుట్టింది. ఆయన కరుణా కటాక్షం వల్లనే మనగలుగుతోంది. భూమి మీదే కాకుండా ఇతర గ్రహాల్లో కూడా ఉన్న ఖనిజ, వృక్ష, జీవాలన్నిటికి ఆ సూర్యుడే శక్తినిస్తున్నాడు. ఇటీవల శాస్త్రజ్ఞులు కూడా ధ్రువీకరించిందేమంటే మనకొస్తున్న ఆలోచనలు, భావాలు ఆ సూర్యుడి వల్లనే పుడుతాయి. **సంపూర్ణ సూర్యమండలంలో జరిగే ప్రతి చిన్న మార్పులకు చేర్పులకు కారణం ఆ సూర్యుడే. ఇది భౌతికంగా ఆ సూర్యభగవానుని యొక్క స్థూలపరిచయం మాత్రమే.**

అతని సూక్ష్మమైన ఆధ్యాత్మిక స్వరూపాన్ని దర్శించిన మన ప్రాచీన ఋషులు మన అంతఃకరణల్లో (మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారంలలో) ప్రకాశము, ప్రేరణ, సాహసం, ఉత్సాహం. పరాక్రమం ఇవ్వగలుగుతోంది ఆ సూర్యుడే అంటున్నారు. సూర్యుని యొక్క ఈ సూక్ష్మ స్వరూపాన్ని 'సవిత' అంటారు. సాధకునిలో ఓజస్సు, తేజస్సు, వర్చస్సు, ఈ సవితాశక్తి వల్లనే వస్తుంది. కర్ణుడికి కవచ కుండలాలు లభించినా, మన పురాణాల్లో వర్ణించిన మహత్తరమైన



శమంతకమణి, కామధేనువు, కల్పవృక్షము పరశువేది వంటివి పొందగలిగినా యీ సవితాశక్తితోనే. ఆ సవితాశక్తిని-అలాంటి అమోఘప్రద సౌరశక్తిని పొందాలంటే గాయత్రీమంత్రమే శరణ్యము. ఇది ప్రతి మనిషికి జన్మతః లభించిన వరము. అలాంటి గాయత్రీ మంత్రాన్ని ఫలానా వారే ఉచ్చరించవచ్చు మిగిలినవారు అనర్హులనే వూహే వినాశకరమైనది అని గ్రహించాల్సివున్నది.

ఇదిలా ఉండగా ఓ సారి వేదపండితుల మనుకొనే కొందరు వ్యక్తులు ఆ త్రోవ వెంట వెళ్తూ గుంటూరు సప్తర్షి ఆశ్రమానికి వచ్చారు. చూసి వెళ్దామని వారు రావడం జరిగిందట. అక్కడ ఓ చోట గాయత్రి మంత్రము వ్రాసి ఉంది. దాన్ని చదువుకొని 'తప్పురాశారు ఇలా కాదు. వీరికి ఏమీ తెలీనట్లుందే' అని అదోరకంగా చులకనగా మాట్లాడుకొంటూ (వారిలోవారే) ఆ వచ్చిన నల్గురు తిరిగి వారి తోవన వారు వెళ్ళారు.

ఓ సారి విదేశీ వ్యక్తి అక్కడి పత్రికల వాళ్ళు మన దేశానికి పంపగా వచ్చాడు. అలా వచ్చినవాడు శ్రీ భగవాన్ రమణమహర్షి శిష్యుడై ఎంతో ఖ్యాతి గడించాడు. పాల్ బ్రంటన్ అతని పేరు. గాయత్రి మంత్ర సాధన చేసిన మహనీయుడాయన - అలాంటి మహావ్యక్తి గాయత్రీ మంత్రాన్ని వాళ్ళ భాషలో తయారు చేసుకొని జపించాడు. ఆయన ఓ సందర్భంలో యిలా చెప్పాడు. **'సంస్కృతంలో ఉన్న ఆ గాయత్రి మంత్రమే జపించాలని లేదు. అదే అమోఘప్రదమైన భావనతో ఇంకోలా ఆ గాయత్రిని జపించినా అనేక ఫలితాలు - అదే విధంగా వస్తాయి'** అంటూ తెలియజేశాడా మహనీయుడు పాల్‌బ్రంటన్. భావన ప్రధానమైనది. వత్తులు, పొల్లులుకాదు అని గ్రహించాలి. (అలా అని తప్పుగా ఉచ్చరించమని కాదు. అర్థం చేసుకోగలరు.)

మన మస్తిష్కం నుంచి ఉద్భవించే విద్యుత్ ప్రవాహాలు గోళాకారంగా ఉంటాయి. అదే. గాయత్రీ ఛందస్సులోని గాయత్రీ

మంత్ర శబ్ద తరంగాలు అంతకుమించి 10 వేల రెట్లు శక్తితో ప్రయాణించి వేగంగా ఆకాశంలో పయనించి తిరిగిరాగలవు. అంతటి అమోఘప్రదమైన గాయత్రీ మంత్రాన్ని సాధారణంగా ఏకాంతంలో ఒంటరిగా చేసుకుంటుంటారు. కానీ మంత్రంలో 'ధీమహి' - నః వంటి బహువచన ప్రయోగాలున్నాయి. 'ధీమహి' అంటే మేము ధ్యానం చేస్తున్నాము. 'నః' అంటే 'మా.'ఇలాంటి అద్భుత సామూహిక మంత్ర రాజాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా సమాజం యొక్క శ్రేయస్సు కోసం చేయగల్గితే ఇకదాని ఫలితాలు ఇన్నని చెప్పలేం. 'సూర్యుని యొక్క శ్రేష్టమైన తేజస్సు మాలో నింపుకుంటున్నాం. ఆ సూర్య తేజస్సు మాలో పేరుకుపోయిన అజ్ఞానాన్ని ఛేదించి పారేస్తోంది.' అనే భావనతో (సామూహికత భావనలో) చేసుకోగలిగితే ఎంతో ప్రభావాన్నిస్తుంది.

'నా మనోవాక్కాయ కర్మలలో ఆ శ్రేష్ఠమైన సవితా తేజస్సును అజ్ఞానాంధకారమును పోగొట్టే దివ్యమైన శక్తిని ధారణ చేయుచున్నాను. అది మా బుద్ధులను సన్మార్గము వైపు ప్రేరేపించుచున్నది. ఇది మంత్రార్థము. యీ భావనతో మంత్రజపం సాగాలి.

గాయత్రీమంత్రం ఉచ్చారణ చేస్తున్నపుడు మన మనసులో పై భావన ఉండాలి. గాయత్రీ మంత్రానికి మూడు పాదాలున్నాయి. అలాగే మనలో కూడ మూడు దైవీగుణాలుండాలి. వాక్కు-ఆలోచన-ఆచరణ.

ప్రేమగా, మంచిగా మాట్లాటం - మన ఆలోచనలకు, మాటకు చక్కటి పొంతన ఉండడం- మాటల్లోనివే ఆచరణలోనూ కనబరచడం వంటి లక్షణాలు మహాత్ముల లక్షణాలుగా చెబుతారు.

అలాంటి వారివల్లే ఏవైనా సృజనాత్మక మైన పనులు జరుగుతాయి. త్రికరణ శుద్ధిలేని అంటే మన మనసులో ఉన్నది వేరు,



పైకి మాట్లాడేది వేరు ఆచరణ కూడా అందుకు తగినట్లుండదు. యిలాంటి వారు కోటానుకోట్ల గాయత్రి చేసినా ఋషులు చెప్పిన ఫలితాలనివ్వదు.

కౌరవుల, పాండవుల యుద్ధం నిర్ణయమైనది యుద్ధానికి ఫలానా భూమి అని నిర్ణయం జరగాల్సివుంది. అలాంటి యుద్ధ భూమి కోసం వెతికేందుకు బాధ్యత శ్రీకృష్ణుని మీద ఉంచారు. ఓ చోట ఇద్దరు సొంత అన్నదమ్ములు ఘర్షణపడి, భీకరంగా పోట్లాడుకుని అతి భయానకంగా పొడుచుకు చచ్చారు. దాంతో ఆ స్థల వాతావరణం ఘర్షణ పూరితంగా మారి అన్నదమ్ములు కలహించుకునే సంస్కారక్షేత్రంగా మారిపోయింది. అలాంటి భూమి కురుక్షేత్ర యుద్ధానికి కేటాయించబడింది.

శ్రవణ కుమారుడు తన తల్లిదండ్రులపట్ల విపరీతమైన ప్రేమాభిమానాలు ఉన్నవాడు. ఈ విషయం అందరికీ తెలిసిందే. తన గుడ్డి తల్లిదండ్రుల్ని తీర్థయాత్రలను చేయించేందుకు కావడిలో మోస్తూ తిప్పాడు. అలాంటి ప్రేమగల శ్రావణ కుమారుడు ఓ చోట తన తల్లిదండ్రుల్ని కావడి నుంచి దించి వారిని కఠినమైన పదజాలంతో తిట్టాడు.

నోటికొచ్చినట్లు తన తల్లిదండ్రుల్ని నిందించాక తిరిగి ప్రయాణమై కావడి భుజానికెత్తుకుని కొద్దిదూరం నడిచాక అంత క్రితం తన ప్రవర్తన గుర్తుచేసుకొని ఎంతో కలత చెందాడు, ఏడ్చాడు, పశ్చాత్తాప పడ్డాడు. అప్పుడు అతని తండ్రి అతన్ని ఓదారుస్తూ 'నాయనా నీవు మమ్మల్ని నిందించినందుకు బాధపడుతున్నావు.అది నీ పొరపాటు కాదు. ఆ స్థలంలో ఒకప్పుడు మయుడు అనే రాక్షసుడు అతని తల్లిదండ్రుల్ని బంధించి చిత్రహింసలు పెట్టి చంపేశాడు. అప్పటి సంస్కారపూరిత వాతావరణం అలాగే నిలచి ఉన్నది. దాని ప్రభావమే

నిన్ను లొంగదీసుకున్నది తప్ప నీ తప్పు ఏదీలేదు.' అంటూ వోదార్చాడు. మన పురాణాల్లో కుంతీదేవి గురించి వ్రాస్తూ కూడా ఇలాంటి సంఘటనే చెప్పబడింది.

వెళ్ళగూడని ప్రదేశాలకు వెళ్ళటం వల్ల ఎన్నో కుసంస్కారాలు అక్కడ మనల్ని అంటుకుని మనల్ని తీవ్ర అశాంతికి గురిచేస్తాయని చెప్తూ గురుదేవులు ప్రస్తుత కాలంలో సినిమాహాలు పరమ ప్రమాదకరమైన కుసంస్కారిత స్థలమని పేర్కొన్నారు. అలాంటిది నేడు ఆధునికత పెచ్చు పెరిగిన మనం ఆ కుసంస్కార పూరిత ప్రమాదకరపు పెట్టె ఏకంగా ఇళ్ళలోనే బిగించుకున్నాం. అదే టెలివిజన్, కేబుల్ టి.వి. కనక్షన్‌లు లేని ఇళ్ళు లేవు. పరమ ప్రమాదకర ఈ స్థితిని పేలబోతోన్న అగ్నిపర్వతంగా పరమగురువులు ఆందోళనతో పేర్కొన్నారు. అభంశుభం తెలియని పసిపిల్లల జీవితాలు, విద్యార్థుల అందమైన భవిష్యత్తు కాలరాశే 'పెంతపెట్టె' ఇంట్లో లేకపోవడం, ఉన్నా కేబుల్ టి.వి. కనక్షన్ లేకపోవటం చిన్నతనంగా భావిస్తున్నారు. ఇది ఎంత మూర్ఖత్వమో కదా ?

అత్యంత ప్రభావవంతమైన మన ఆలోచనాశక్తి ఉపయోగించుకొని స్వర్గాన్ని నిర్మించాల్సింది, అగ్నిపర్వతాన్ని పేల్చేందుకు ఆ పర్వతం చుట్టూ చేరి అమాయక మొహాలతో విఫల ప్రయత్నం చేస్తున్నాం. ఇది తెలివిగలతనమా? మూర్ఖత్వమా? 'ఆధునికం' కావచ్చు !

ఓ చోట ఓ కోతో మరో కాకో చచ్చిపడివుంటే ఆ శవాన్ని చూసిన కాకి పిచ్చి పిచ్చిగా అరుస్తూ తన తోటి కాకుల్ని ఎలా ఐతే ఓ చోట చేరుస్తుందో మన ఆలోచనలు కూడా అంతే. మన ఆలోచనలకి ఎంత శక్తి ఉందంటే అత్యంత ఆశ్యర్యకరంగా ఉంటుంది. (దీని గురించిన ఎన్నో విషయాలు 'రహస్యవాణి' అనే పుస్తకంలో వివరించబడ్డాయి) అలాగే మన ఆలోచనలు కూడా అంతరిక్షంలో అత్యంత వేగంగా ప్రయాణించి దానికి తగిన అలాంటి ఆలోచనలనే మూకుమ్మడిగా కిందకి ఈడ్చుకొస్తాయి.



ఉదాహరణకి 'నాకన్నీ కావాలి-నాకున్న దాన్ని కొంచెం కూడా ఎవ్వడికీ ఇవ్వను'. అనే తరహా ఆలోచనలు మనలో ఈర్ష్యా ద్వేషాలను పెంచుతాయి. తగాదాలు, కొట్లాటలకు దారితీసే పరిస్థితులు తయారవుతాయి. ఇదే రకమైన ఆలోచనలు ఒక్కడు చేస్తే అతని ఆలోచనాశక్తి ప్రభావాన్ని బట్టి పక్క వాళ్ళమీద కూడా ప్రభావితమౌతుంది. దురదృష్టవశాత్తు అదే తరహా ఆలోచనలు సామూహికంగా, ఎక్కువగా గనక చేస్తే దగ్గరలో ఉన్న దానకర్ణుడైనా సరే అతని దయాగుణం అడుగంటిపోవటం ఖాయం. ఇలాంటి సామూహిక ఆలోచనల ప్రభావం వాతావరణాన్ని విపరీతంగా ప్రభావితం చేస్తాయి. చేసేశాయి కూడా. ఏకంగా సమాజాలు, ఊళ్ళు, రాష్ట్రాలు, దేశాలకి దేశాలే దీని ప్రభావం ముందు ఎందుకూ పనికిరావు. బుద్ధుడు, శంకరాచార్యులు, వివేకానందుడు, గాంధీ, అరవిందులు మొదలైన వారు సృష్టించిన ఆలోచనల వేడి స్వాతంత్ర్య సంగ్రామం నుంచి ఇవాల్టి వరకు ప్రభావాన్ని చూపిస్తునే ఉంది.

ఈ ఆలోచనా తరంగాలు చూస్తూ చూస్తూండగానే వాతావరణాన్ని ఊహించని రీతిలో మార్చిపారేస్తాయి. యుద్ధం జరుగుతున్నప్పుడు దేశంలోని ప్రజలంతా ఒక రకమైన యుద్ధోన్మాదగ్రస్థులై ఎవరూ ఏమీ చెప్పకుండానే ఓ విచిత్రమైన ఆవేశానికి లోనై ప్రాణాలనైనా ధారపోసేందుకు సిద్ధమవుతారు. అలాంటి ఆలోచనా తుఫాను ఆ యుద్ధవాతావరణంలో లక్షల మందిని జన ప్రవాహంగా మార్చి యుద్ధరంగంవైపు పరుగులు పెట్టిస్తుంది. కాబట్టి మనమెలాంటివారమైనా వాతావరణ ప్రభావం ముందు ఎందుకూ పనికిరాము. ఎంత బుద్ధి

మంతులమైనా రాబోవు రోజుల్లో వున్మాదగ్రస్తుల్లా ప్రవర్తిస్తూ ఉగ్రవాదుల్లా ప్రవర్తిస్తాము. ఇది భావకాలుష్య మహిమ. దాని ముందు మన ప్రస్తుత శక్తి చాలదు. ప్రస్తుతపు మన శక్తి యుక్తులు వాతావరణ కాలుష్యం ముందు ఎందుకూ కొరగావు.

రాబోయే రోజుల్లో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయి. అనేక మంది భవిష్యత్ ద్రష్టలు (భవిష్యత్‌ను చూసి చెప్పిన వాళ్ళు) నాస్టర్‌డామస్, మదర్ షిష్టన్ వంటి మహామహులు, వీరబ్రహ్మంగారి వంటి కాలజ్ఞానులు తెలియజేసినట్టుగా యీ ప్రస్తుతపు కాలము మానవజాతికి మాత్రమే కాక పృథ్వీ గ్రహానికే పరీక్షా సమయము. ముఖ్యంగా ఈ సమయాన్ని ఆధ్యాత్మికతకే ఎమర్జన్సీ (అత్యవసర పరిస్థితి) లాంటిదన్నారు. ఈ విషయమై గురుదేవులు మాట్లాడుతూ ఓ అరవైవేల సంవత్సరాల క్రితం జరిగిన ఓ అద్భుత సంఘటనలను యిలా వివరించేందుకు కలవరపడ్డారు.

ఋషుల యొక్క ప్రణాళికలు, వారి శక్తి సామర్థ్యాలు ఎలా ఉంటాయో ఆ సంఘటన ద్వారా తేటతెల్లమౌతుంది. ధృవ నక్షత్రానికంటే ఎంతో ఎత్తున ఉన్న సిరీస్ నక్షత్రం నుంచి పరమగురువుల ప్రత్యేక ఆహ్వానంపై ఈ భువిపైకి విచ్చేసిన దివ్యాత్ముడైన డాక్టర్ మారిశ్శ శ్రీరామకృష్ణ గురుదేవులు మనస్థాయికి దిగి ముచ్చటించిన మహావాక్యాల్లోని పరమ సత్యాల్ని గ్రహిద్దాం.

"ఈ విశాల విరాట్ విశ్వంలో మీ ఊహలకందని అనంతా కాశంలో ప్రతిఒక్క గ్రహం నుంచి ఒక్కో ప్రతినిధి చొప్పున హాజరు కాబడిన ఆ సమావేశంలో దాదాపు అందరు ప్రతినిధులూ ఉన్నారు. "ఈ పృథ్వీగ్రహము నాశనమవబోతోందనీ - మానవజాతి బ్రతికి బట్టకట్టగలిగే పరిస్థితులే లేవనీ - దాన్ని రక్షించడం కూడా ఎవ్వరి



వల్లా కాదనీ - అనవసరంగా పృథ్వీగ్రహ రక్షణ విషయమై కాలాన్ని, శ్రమను వృధా చేసుకోవడం శుద్ధ దండగనీ - భూ గ్రహాన్ని రక్షించడం అసంభవమనీ' తీర్మానాలు జరుగుతున్నాయక్కడ. సరిగ్గా ఆ సమయంలో పృథ్వీగ్రహానికి సంబంధించిన ఏడుగురు ఋషులు కల్పించుకున్నారు. "అది అసంభవమేమీ కాదు. ఈ అనంతమైన విశాల అంతరిక్షంలో వేరే చోట ఎక్కడో యింకో పృథ్వీ గ్రహాన్ని సృష్టించక్కర లేదు. ఈ భూమినే మనం రక్షించుకోవచ్చు" అన్నారు.

అప్పుడు ఈ సమావేశం ఏర్పాటు చేసిన అగ్ర నాయకుడి స్థానంలోని ఓ పెద్దాయన (ఇంటర్ గెలాస్టిక్ లీడర్ అనుకుందాం) ఆయనిలా అన్నారు. "మీరు ఏడుగురూ చాలా చక్కగా చెప్పారు. ఎంతో సంతోషం. అయితే మీరు చెప్పినట్టు కనుక మీ మీ తపశ్శక్తులతో పృథ్వీగ్రహాన్ని సంరక్షించగలిగారే అనుకుందాం ! ఎంత మంది సజీవంగా బ్రతికుంటారు ? అనేది కనుక మీరు అంచనా వేసి చెప్ప గలిగితే దాన్ని బట్టి మనందరం కలిసి ఏం చెయ్యాలో - ఎలా చెయ్యాలో నిర్ణయిద్దాం" అన్నాడు. అందుకు ఆ ఏడుగురు ఋషులు "రాబోవు రోజులలో మీరు చెప్పినట్టు పృథ్వీ గ్రహాన్ని సమూలంగా నాశనం చేసే ప్రచండ కారుమేఘాలు భూమిని అతలాకుతలం చేయుటం ఖాయమే. అలాంటి విపత్కర వాతావరణంలోంచి తప్పుకొని బయటపడగలిగేది - తట్టుకు నిలబడగలిగేది కేవలం నూటికి ఒకటి నుంచి - పది మంది మాత్రమే. మిగతా సుమారు 90 శాతం మంది ఎవరి ఆలోచనల ప్రభావంతో వారే మాడి మసైపోగలరు. వేరే ఎక్కడినించో వారిని తుదముట్టించే వాయువులు రావు. వారికి వారే కల్లోలాలు సృష్టించుకొని ఏకంగా తామున్న పృథ్వీగ్రహానికే కాలంచెల్లేట్టు చేస్తారు. వారి అహాయకవు, అజ్ఞానపు దుష్ట చేష్టలతో భూమిని అంతమొందించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తారు.' అని వివరించారు.

కానీ 1972లో ఓ మహాద్భుతం జరిగింది. అది నిజంగా పృథ్వీ గ్రహానికే చాలా ఆనందదాయకమైన సంవత్సరం. ఇక్కడ ప్రస్తావించబడిన విషయాల్ని గురుదేవులు సూచనప్రాయంగా వెల్లడించారు. దీన్ని కడు జాగ్రత్తతో గ్రహించాల్సి ఉంది. పృథ్వీ చుట్టూ ఓ అబేధ్యమైన రక్షణ కవచం ఏర్పాటు చేయబడింది. భూమిని సర్వనాశనమవకుండా కాపాడేందుకే దీనిని ఏర్పాటు చేశారు. మహామహులంతా కలసి మోస్తున్నారు యీ కార్యభారాన్ని. అనేక గ్రహాలనుంచి అవతరించిన మహానుభావులు, ఋషులు అంతా కలసి ఈ రక్షణ కవచాన్ని నిర్మించారు. ఇది ఎంత అద్భుతంగా ఉందంటే ఎన్నో కోట్ల సంవత్సరాల మన పరిణామ క్రమంలో ఎంతో ముందున్నటువంటి వ్యక్తులు వచ్చి దాన్ని చూసివెళుతున్నారు. కాబట్టి నేటి విశేషకాలంలో మానవుడు తాను చేసుకున్న కర్మఫలంతో నాశనమవ్వాలే కానీ మరొకటి కారణం కాబోదు. ఆ రక్షణ కవచం యొక్క ప్రభావం ఎంతో అమోఘమైనది.

దానికితగ్గట్టు మనుషుల అజ్ఞానము రానురాను నృతిమించింది. స్వార్థం పెచ్చు పెరిగిన వ్యక్తులు నాయకులై కూర్చున్నారు. అది రాజకీయ రంగమో మరో రంగమోఏదైనా సరె. వారి చేతుల్లో మిగతావారి భవిష్యత్తు ఉన్నది. ఇటీవల యింకొక తరహా చిత్రాలు కూడా జరిగాయి. వీటిని మనం పత్రికల్లో ఈ మధ్య రకరకాలుగా చదివాం. తెలుసుకున్నాం. ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే.

వేరే గ్రహాల నుంచి కొందరు వ్యక్తులు వచ్చి మన భూగ్రహ వాసులను కలవటం జరిగింది. మొదట్లో భయకంపితులైనా తర్వాత, తర్వాత వారిచ్చే సైగల్ని అర్థం చేసుకున్నారు. 'మేము మీ మిత్రులమే మా వల్ల మీకెలాంటి హానీ జరగదుగాక జరగదు.' వారి భావాన్ని అర్థం చేసుకున్న మన వాళ్ళు (భూగ్రహవాసులు) 'మీకేంకావాల'ని అడిగారు. అప్పుడు వారిచ్చిన సమాధానం ఇలా ఉంది. "మీ సైన్సుగానీ, టెక్నాలజీగానీ మాముందు ఎంతో అల్పమైనవి. మీ విజ్ఞానపు స్థాయిని మేమేనాడో దాటేశాం. మీరు గనక మాతో చేతులు కలిపితే మీ జీవితాలని నందనవనంగా మార్చేయగలం. అంతేకాదు ఈ పృథ్వీ గ్రహాన్నే ఆనందమయంగా తీర్చిదిద్దగలం" అని పరిపరి విధాల తెలియజేశారు. శతవిధాల ప్రాధేయపడ్డారు. ఆందోళనతో తెలియజేశారు.



అయినా మనవాళ్ళు స్వార్థచింతనతో మొండి వైఖరితో వారి ఆధిక్యాన్ని ఊహలో కూడా సహించలేక తరిమికొడుతూ వచ్చారు. తాము కూర్చున్న కొమ్మల్ని సొంతం నరుక్కోవడంలో తిరిగి నిమగ్నమైపోయారు. ఇది పరమ దయనీయమైన పరిస్థితి. ఎవరో చేసిన పాపానికి అమాయకులు, అబలలు బలైపోబోయే వినాశన హేతువైన కాలమాసన్నమైనది. దీని నుంచి రక్షింపబడాలంటే ప్రతి మానవుడూ తక్షణం ఉన్న ఫళంగా ఈ వైపు దృష్టి సారించాలి. అశృనయనాలతో కొంగుచాచి అర్థిస్తోన్న ఋషులు, కాలపురుషుని ఆవేదనాపూరిత వాక్యాలు, దివ్యాత్మల ప్రాధేయపూర్వక అభ్యర్థన కనిపిస్తాయి. మాతృ హృదయులైన వారంతా మనల్ని ఉద్దేశించి ఇచ్చిన చిట్టచివరి శంఖారావము, గురువుల ఘోష వినపడతాయి. "నాయన లారా తక్షణం మానవ అయస్కాంతాన్ని తయారు చేసుకోండి. మీకు బతికి బట్టకట్టాని ఉంటే మా మాటని వినండి మీరు ఉన్న పళంగా మీ శరీరాల్ని అయస్కాంతంగా మార్చుకోండి. ఈ అనంత విశ్వంలో ప్రాణశక్తి పుష్కలంగా ఉంది. ఎటొచ్చీ దాన్ని పీల్చుకొనేవారే లేరు. స్వీకరించే వారే లేరు. శ్రద్ధాపూర్వకంగా చక్కటి భావనతో గాయత్రీమంత్ర జపం మమ్మల్ని ఉద్ధరించగల అమోఘ ప్రదమైన మంత్ర రాజము అయినా అది మీకు దాని శక్తి అందించలేకపోతోంది. కారణం దాన్ని జపిస్తోన్న మీలో దానికి ఖచ్చితంగా వ్యతిరేకమైన భావనల్ని - ఆలోచనల్ని ఉంచుకొని

చేస్తున్నారు. లక్ష్యం ఓ వైపు-మన దృష్టి (చూపు) దానికి వ్యతిరేక దిశలో. రెండడుగులు ముందుకి-18 అడుగులు వెనక్కి. అలాంటి మీ నడక మీకు నడకను నేర్పిన గురువులనే కదిలించేస్తోంది. విలపింప చేస్తున్నాయి. ఆధ్యాత్మికత అనేది ఓ మానసిక స్థితి. గాయత్రీమంత్ర సాధన దానికి ప్రాథమికమైన దశ అనేది మర్చిపోయి మనం సాధించేదేంటి ?

యజ్ఞము తండ్రి అయితే **గాయత్రీ మహా మంత్రము** తల్లి వంటిది. సాధనలో గానీ, భౌతిక జీవితంలోగానీ ఎదురయ్యే అడ్డంకుల్ని యజ్ఞము ద్వారా అధిగమించవచ్చు. ఈ యజ్ఞాలను గురించి చెప్తూ గీతలో జపయజ్ఞమే నేనన్నాడు జగద్గురువు. యజ్ఞానికి త్యాగమని పేరు. నీ కవసరమైనదాన్ని సైతం యితరుల కివ్వగలగడం త్యాగమని పించుకుంటుంది. "సవితా తేజస్సు నాపై పుష్కలంగా ప్రసరింపజేసి నా అజ్ఞానాన్ని పోగొడుతోంది.' అనే భావన సంతతధారగా, అఖండంగా సంకల్పిస్తూ చేయడం అసలైన జప యజ్ఞము. అలాంటి జప సాధనకు ఫలితాలు వస్తాయి కానీ రకరకాల విరుద్ధమైన ఆలోచనలతో చేసే జపము యజ్ఞము మనల్ని ఏమి వుద్ధరించగలదు ? 'యజ్ఞో భువనస్య నాభిః' అన్నారు. అలాంటి యజ్ఞము విశ్వానికి కేంద్రము వంటిది.

ఆ మధ్య తిరుపతి నుంచో మరెక్కడి నుంచో కొందరు వేద పండితులమని చెప్పుకుంటూ చక్కని వేషధారణతో యిల్లిల్లూ తిరుగుతూ చక్కని కంఠస్వరంతో వేదమంత్రాలు ఉచ్ఛరిస్తున్నారు. సరిగ్గా ఆ సమయంలో గురుదేవులు ఎవరింట్లోనో ఏదో విషయమై సమావేశమయ్యారు.

స్వరయుక్తంగా వేదమంత్రోచ్చారణతో ఉచ్ఛరించడం మాష్టారికి చాలా ఆనందాన్ని కలుగజేసిందట. వారు చేస్తున్నది శ్రీ సూక్త పారాయణ. చాలా బాగా చేశారట. వారా పారాయణ అయ్యాక ఓ



పదిరూపాయలు యిప్పించమన్నారు. శ్రీ సూక్త పారాయణ చేస్తోన్న ఆ వేదపండితులు నిజానికి యితరులకు ఆ 'శ్రీ'ని (డబ్బుని) పంచగలిగే శ్రీ సూక్తాన్ని పారాయణ చేశారు. వారు ఆ స్థాయికి వచ్చి వుండాలి కదా ! అది రానపుడు వారి వేషధారణ - స్పష్టమైన ఉచ్ఛారణ అడుక్కునేందుకా ? అలాంటి వేదపండితులు శ్రీ సూక్తాన్నే గాదు మొత్తం ఆధ్యాత్మికతను - వేదాల్ని నవ్వులపాలు చేసిన వాళ్ళవుతున్నారు' అంటూ ఎంతో ఆవేదన చెందారు.

చక్కటి పంచెకట్టు, మెరిసేబొట్టు, చొక్కా లేకుండా, గర్భగుడిలో క్కూడా ఎలాంటి ఆటంకమూ లేకుండా వెళ్ళ గలుగుతూ - వేదమంత్రాల్ని మైకు లేకపోయినా ఎక్కువ దూరము వినపడ గలిగేలా అరిచి చదవగలడం పూజారి లక్షణాలుగా భావిస్తున్న రోజులివి. పూజారులంతా పురోహితులుగా మారాలి. పురోహితు లంటే అగ్ని వలె ముందుండి దోవ చూపించేవాడు. మరో అర్థం కూడా ఉంది. పురము యొక్క హితము కోరువాడు పురోహితుడు. నీవు అర్చన చేస్తున్న గుడిని కట్టించిన ధర్మకర్తో - ఆ ఊరి పెద్దో ఆలయానికొచ్చి భగవంతుని సేవా కార్యక్రమాలకు అవరోధం కలిగించినా, అడ్డమొచ్చినా లాగి దవడ పళ్ళూడిపోయేలా కొట్టగలిగే దమ్మున్న పురుషులు పురోహితులుగా నియమింపబడడం రాబోవు రోజులలో మనం చూస్తాం, వింటాం. అంతవరకూ మనమిపుడు సినిమాలో చూస్తున్నట్టే పిలక, జంధ్యంతో విచిత్ర పగటి వేషగాళ్ళ మాదిరి కన్పిస్తూ, వాళ్ళ మీద, వీళ్ళ మీద ఉన్నవీ లేనివీ కల్పించి చెపుతూ, అవతలివాళ్ళు విదిలించే ముష్టి చిల్లరతో జీవనం సాగించేవాడు పూజారి. గాయత్రిమంత్రము ఈ అసహ్యకర పరిస్థితి నుంచి అనూహ్యకరమైన ఉన్నత స్థితికి తక్షణం తీసుకెళ్ళగలదు. దాన్ని మనం వదిలేయడం వల్ల యీ నీచపుబ్రతుకులు బతుకుతున్నామని ఎంత త్వరగా గ్రహిస్తే అంతగా బ్రతికి బయట పడగల్గుతాము. యీ

వాక్యాలెవరినైనా బాధిస్తే క్షమించమని • ప్రార్థిస్తున్నాము. యివి గురువుల ఋషుల యధాతథ వాక్యాలేనని మనవి చేసుకొంటున్నాము.

ఈ గాయత్రి మంత్రజపము తర్వాత అంతకుమించిన శక్తినిచ్చే అమోఘప్రద విధానాన్ని అందిస్తున్నారు పరమ పూజ గురుదేవులు భగవాన్ శ్రీ మారెళ్ళ శ్రీ రామకృష్ణులు. వైఖరీ-మధ్యమ-పశ్యంతి-పర యిలా వాణి నాలుగు విభాగాలుగా ఉంటుంది. మామూలుగా నోటినుంచి వచ్చే మాటలు చెవులతో వినగలిగే వాక్కును వైఖరీవాణి అంటారు. దీనికి ముందుస్థితి సంకేతము ద్వారా ముఖాకృతి వల్ల నేత్ర భావ భంగిమల ద్వారా తెలియజేయబడేది. భావప్రకటన అనచ్చు. అదే మధ్యమావాణి. దీనికి ముందు స్థితి మనసు చేత గ్రహింపబడి మనసు చేతనే ప్రసారం చేయబడేది పశ్యంతి వాణి. దీనినే ఆలోచన అనచ్చు. ఇక నాలుగవ స్థితి సంకల్పము - ఆకాంక్ష-కోరిక-నిశ్చయము-ప్రేరణ -శాపము-వరము ఇలా రకరకాల రూపాల్లో మనలో మెదులుతూంటుంది. దీన్ని ఒక్క మాటలో చెప్పుకోవాలంటే సంకల్పము అని చెప్పచ్చు. (దీని గురించి రహస్యవాణి పుస్తకంలో మరిన్ని లభ్యమవుతాయి.)

ఈ నాలుగు రకాలైన వాక్కులు (వాణులు) ఆకాశంలో తరంగాల నేర్పరుస్తాయి. వ్యక్తి యొక్క శక్తిని బట్టి అతడు ప్రసారం చేసిన శబ్దంగానీ, భావంగానీ, ఆలోచనగానీ, సంకల్పముగానీ ఆకాశంలో తరంగాల రూపాన్ని ఏర్పరుస్తుంది. చక్కటి భావన ధృడ సంకల్పానిస్తుంది. ఆకాశంలో ప్రచండంగా పయనించి మరింత ప్రబలమై లక్ష్యాన్ని ఛేదిస్తుంది. ఈ విషయమై పూజ్యగురుదేవులు ఓ మహత్తర రహస్యసూచన చేశారు. **గాయత్రీ మంత్రలేఖనం ఎంత ఉత్కృష్టమైనదంటే మహాద్భుతమైన ప్రచండ శక్తి తరంగాల్ని సృష్టించి తక్కువ కాలవ్యవధిలో లెక్కకు మించిన వరదానాల్ని అందజేయగలదన్నారు.**



నిర్ణీత సంఖ్యగల కాగితాలపై అతి సరళమైన కొన్ని నియమాలతో రాయబడిన గాయత్రీ మంత్ర లేఖనము కేవలము కొద్ది గంటలలోనే 24,000 మంత్రజపానికి సమానమవుతుంది. యీ మహాద్భుత రహస్య సూచనను అర్హిగల వారికందించమన్నారు. నేడు **తక్షణం మానవ ఆయస్కాంతాన్ని తయారుచేసుకోండి** అనే పిలుపు వినిపించుకొన్న అదృష్టవంతులు వెంటనే సమర్థసద్గురు వేద పీఠము వారికి వ్రాసి అమృతమయ సమాధానాన్ని పొందగలరు. పర -పశ్యంతి - మధ్యమ-వైఖరీ రూప శబ్ద తరంగాల మహాద్భుత ప్రభావం గాయత్రీమంత్ర లేఖనంతో అనుభూతి చెందుదాం. ఋషి ప్రణాళికలో భాగం పంచుకుటూ పరమ గురువుల - దివ్యాత్మల ఆవేదనను అర్థం చేసుకొని ముందుకు కదులుదాం. మీ లేఖకై సమర్థ సద్గురు వేదపీఠము వారే కాదు. సకల సమర్థ సద్గురువులంతా వేయేసి కళ్ళతో ఎదురుచూస్తుంటారని మరవకండి ! మీమీ అభిప్రాయాన్ని వెంటనే సమర్థసద్గురు వేదపీఠము వారికి రాయండి !

ఋషులేం చెప్తున్నారంటే 'ఈ విశాల విశ్వంలో ఎన్ని రకాలైన ఆధ్యాత్మిక శక్తులున్నా ఎన్ని విధాలైన జ్ఞాన విజ్ఞానాలున్నా అవన్నీ కూడా గాయత్రీ మంత్రంలో నిబిడీకృతమైవున్నవే. 24 అక్షరాల గాయత్రీమంత్రంలో మొదటి ఎనిమిది ప్రకృతిలో ఎలా జీవించాలి అనేది చెప్తాయి తర్వాత ఎనిమిది అక్షరాలు మన చుట్టూ వున్న సమాజంలో ఎలా జీవించాలో చెప్తాయి. చివరి ఎనిమిది అక్షరాలు ఆధ్యాత్మిక సాధకుడైనవాడు ఎలా జీవించాలో చెప్తాయి. గాయత్రీ గీతలోని ఓ ఆయువుపట్టులాంటి విశేషమైన జ్ఞానాన్ని గ్రహిద్దాం. ఉద్ధవగీత, రామగీత, అనుగీత, విశిష్టగీత, భగవద్గీత యిలా గీత అనే శబ్దం మనకి జీవించే విధానాన్ని తెలియజేస్తుంది. ఈనాడు మానవజాతి ఒక విచిత్రమైన దిశారహితమైన లక్ష్యహీనమైన జీవితాన్ని జీవిస్తోంది.

ఏదో ఆశించి కర్మ జేస్తున్నాడే తప్ప స్వలాభాపేక్ష లేకుండా పనిచేయడం చేతగావడం లేదు. ఒకవేళ చేస్తోన్నపని అనుకున్న ఫలితాలను యివ్వకపోతే తన కర్మను, దురదృష్టాన్నీ తిట్టుకుంటూ, రోదిస్తూ యితరుల్ని నిందిస్తూ జీవితాల్ని బరువుగా దిగులుగా భారంగా అసహనంగా ఈడుస్తున్నారు.

యికపై అలాకాక జీవితాన్ని ఒక పాటగా, సంగీతంగా ఒక క్రమబద్ధమైనటు వంటి, లయబద్ధమైనటువంటి, ఛందోబద్ధమైనటువంటి అర్కెస్ట్రాలాగా ఎలా జీవించాలో గాయత్రిమంత్రం చెబుతోంది. దానికి సంబంధించిన ఎన్నో రహస్య సూచనలు గాయత్రీమంత్రంలో నిక్షిప్తం చేయబడి ఉన్నాయి. గాయత్రీ మంత్రాన్ని 13 ఖండాలుగా తెలియజేస్తూ 13 రకాల మానసిక స్థితుల్ని అందించే ప్రయత్నం చేశారు. భగవద్గీతలో కూడా 13వ అధ్యాయమైన క్షేత్రక్షేత్రజ్ఞ విభాగంలో మనం ఏ మానసిక స్థితిలో ఉంటే ఆ సద్గురుని దర్శనం పొందగలుగుతామో ఏ మానసిక స్థితి ఉంటే మనకు సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వసమర్థుడు అయిన గురుని దర్శనభాగ్యం కలుగజేస్తుందో తెలియజేయ బడింది. పరమపూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్యులు గాయత్రికే జగమగాతే హీరే అంటూ తాపత్రయపడుతూ తెలియజేసిన రహస్యాంశాలు మస్తారి ప్రవచనాల్లో మెరిశాయి. వాటిని ఏరి కూర్చి వజ్రాల హారంగా మార్చి, వారి ఆదేశంతోనే సాధకులందరికీ పంచబడు తోంది.

> ఓ మిత్యేవ సునామధేయ మనఘం విశ్వాత్మనే బ్రహ్మణః
> సర్వేష్వేవహితస్య నామ సురసా రేతత్ప్రధానం మతాం ।
> యం వేదా నిగదంతి న్యాయనిరతం శ్రీ సచ్చిదానందకం
> లోకేశం సమదర్శినం నియమనం చాకారహీనం ప్రభుం



ఓంకారాన్నైతే తేలిగ్గా ఉచ్చరిచేస్తాంగానీ దాని శక్తి పట్ల పరిపూర్ణ అవగాహన లేని మనకు మేడమ్ బ్లావెట్స్కీ అనే రష్యన్ వనిత ఈ ఓంకారోచ్చారణ గురించి చెప్తూ 'మామూలు శబ్దము కాదది. ఈ ఓంకారోచ్చారణ శబ్ద తరంగాలతో చనిపోయిన ప్రాణిని బ్రతికించవచ్చు. నేను ఏడుసార్లు చచ్చి బతికాను' అన్నారామె. యిదే ఓంకారాన్ని ఉపయోగించుకొని ఆశ్చర్యకర ఫలితాల్ని చవిచూస్తూ పత్రికా ముఖంగా, టీవీల ద్వారా వారి ఆనందపు వెల్లువలు వ్యక్తపరుస్తున్నారు అమెరికన్లు. ఈ మధ్య వార్తాపత్రికల్లో కూడా చదివాము : లెక్కకు మించి పెరుగుతోన్న 'సహస్ర శీర్షా హౌసెస్' అన్న వ్యాసాలు ప్రచురించబడ్డాయి.

ఓ పెద్ద విశాలమైన హాలు నిర్మించుకుంటున్నారు. 1000 మంది విశాలంగా కూర్చోడానికి అనువైన ఆ హాలులో ఓ నిర్ణీతమైన సమయానికి ప్రతిరోజూ 1000 మంది కలిసి ఓంకారోచ్చారణ చేసికొని ఆ ఓంకార శబ్ద తరంగాల ప్రభావంతో అనేక క్రానికల్ డిసీజెస్ (దీర్ఘవ్యాధుల్ని)ని ఆశ్చర్యకర రీతిలో నిర్మూలించుకొని పరిపూర్ణ ఆరోగ్యవంతులౌతున్నారు. పై శ్లోకాని కర్థమేంటంటే 'నిరాకారమైన సాకారమైన చతుర్దశ భువనాలలో నిండి నిబిడీకృతమై వుండి సమస్త జీవకోటినీ రక్షిస్తోన్న ఆ ఓంకార స్వరూప పరబ్రహ్మను గుర్తించు ! అర్థము చేసుకో !' అని భావము.

> భూర్మై ప్రాణ ఇతి బ్రువంతి మునయూవేదాంత పారంగతాః
> ప్రాణః సర్వవిచేతనేషు ప్రస్తుతః సామాన్యరూపేణచ ।
> విత్తైవ విసిద్ధ్యతేహి సకలం మానం సమానం జగత్
> ద్రష్టవ్యః సకలేషు జంతుషు జనైర్నిత్యం హ్యనుశ్చాత్మవత్

'భూః' ఈ అక్షరము ప్రాణశక్తి గురించి చెప్తోంది. అన్నిట్లోనూ ప్రాణముంది. అంతరిక్షంలో ఉన్న గ్రహగోళాలు, సూర్యుడు,

సౌరమండలం, సప్తఋషులు, ధృవనక్షత్రం, సిరీస్ నక్షత్రం యిలా విశాలమైనటువంటి నిర్మాణాలన్ని ప్రాణశక్తితోనే స్పందిస్తున్నాయి. ప్రతి జీవిలోనున్న ప్రాణశక్తిని సందర్శించగలగాలి. ఆ విధమైన దృష్టికోణం రావాలి. **కుండలినీ అన్నా ప్రాణశక్తి అన్నా ఒకటే.** కుండమంటే ఒక చోట కేంద్రీకృతమయేది. సర్వత్రా అఖండంగా వ్యాపించివుండేది ప్రాణశక్తి. **కుండలిని పాజిటివ్ కరంట్ అనుకుంటే ప్రాణశక్తి నెగటివ్ కరెంట్. ఈ రెండూ ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి.** అలాంటి ప్రాణశక్తిని మనలో పుష్కలంగా ధారణ చేసుకోవాలి.' అని భావము.

**భువోనాశోలోకే సకల విపదాం వని గదితః**
**కృతం కార్యం కర్తవ్యమితి మనసా చాస్యకరణం ।**
**ఫలాశాం మర్త్యాయే విదదతి నవమై కర్మనిరతాః**
**లభంతే నిత్య తే జగతిహిప్రసాద సుమనసాం ॥**

ప్రాణశక్తి పుష్కలంగా ఉన్నవాడు ఉత్సాహంగా పనిచేసు కుంటూ పోతాడు. మనమెలాంటి పనులు (కర్మలు) చేయాలి ? అనేది భువః మనకు చెప్తోంది. ప్రతిఫలాపేక్ష లేకుండా పనిచేయడమనేది కర్మ యోగము. సూర్యుడుదయిస్తున్నాడు. ఆయనేమీ ఆశించట్లేదు. చెట్లు పెరుగుతున్నాయి - ఫలాల నిస్తున్నాయి. అందుకవి ఏమీ ఆశించట్లేదు. భూమ్మీద నీళ్ళు నదులుగా ప్రవహిస్తున్నాయి. పంటలు పండిస్తున్నాయి. దాహం తీరుస్తున్నాయి. అయినా ఏమీ ఆశించట్లేదు. పండ్ల చెట్టుకి రాళ్ళేసినా కమ్మటి ఫలాలనిస్తున్నాయి. రాక్షసత్వంతో వాటిని నరికేసినా దూలాల నిస్తున్నాయి. నీడనిస్తున్నాయి. భగవద్గీత రెండో అధ్యాయంలో, ప్రకృతిలో ఏదో ఆశించి పనిచేసే ఈ మానవుణ్ణి ఉద్దేశించి ఫలాపేక్ష రహితమైన కర్మయోగ సాధనను అందించాడు గీతాచార్యుడు. గాయత్రీ మంత్రంలోని భువః అనే అక్షరం చెప్తోందదే.



**సర్వేషా వైశసీబ్డో నిగదతి మనస్థైర్యకరణం**
**తథాసౌఖ్యం స్వాస్థ్యం ప్రదిశతి చిత్తస్వలోలతామ్ ।**
**నిమగ్నత్వం సత్యవ్రత సరసి చాచక్షతి ఉత**
**త్రిథాశాంతం హ్యేతాంభు విచల భతే సంయమరతః**

ఈ స్వః అనే అక్షరం ఏం చెప్తున్నదేమంటే "ప్రతిఫలాపేక్ష లేకుండా పనిచేస్తున్నావు సరే. నీ యింద్రియాలకు నీవు లొంగిపోయావో అనారోగ్యంతో నీ శరీరం నాశనమైపోతుంది జాగ్రత్త ! ఏ లక్ష్య సాధనకై మానవ శరీరాన్ని ధరించావో ఆ లక్ష్యాన్ని నీవు సాధించలేవు. కనుక ప్రకృతి నియమాలను తెలుసుకొని ఆరోగ్యాన్ని రక్షించుకో. ఆ పై ఋషి ప్రణాళికలో భాగం పంచుకో."

ఓంకారము ఆ తర్వాత భూః భువః స్వః అనే మూడు వ్యాహుతుల ఆ తరువాత గాయత్రీమంత్రము ప్రారంభమౌతుంది.

**తత్సవితుర్వరేణ్యం**
**భర్గోదేవస్య ధీమహి**
**ధియో యోనః ప్రచోదయాత్**

**'తత్'** అనే అక్షరం చావుకు భయపడద్దని చెప్తుంది. గాయత్రీ దీక్ష అంటే 'కొత్తజన్మ' అని అర్థం. ఈ జన్మలో చచ్చిపోతే ఆ రెండో జన్మ వస్తుంది. ఈ అహంకారాలు, ఈ అలవాట్లు, ఈ లక్ష్యహీనత, ఈ ప్రేమరాహిత్యము, ఈ దారిద్ర్యము, ఈ దురదృష్టము, ఈ కుసంస్కారాలు వదిలిపోతేనే గాయత్రి అందేది. గాయత్రి అంటే 'శ్వాస' అని, అందరూ ఆ గాయత్రివల్లే జీవిస్తున్నారనీ, ప్రతి ప్రాణిలో అజపా గాయత్రిగా ఆ శక్తే సంచరిస్తోందని తెలుసుకోకుండా, ఆ శ్వాస మహావిజ్ఞాన్ని అవగాహన చేసుకోకుండా, ఎన్ని మాలలు గాయత్రి చేసినా, గాయత్రీ ఉపాసకుణ్ణని కనబడ్డ వాళ్ళందరికీ చెప్పుకున్నా,

జంధ్యమేసుకున్నా, నేను బ్రాహ్మణుడనని విర్రవీగినా అది ద్విజత్వ మనిపించుకోదు. బ్రాహ్మణత్వం కాదు. పిచ్చి భ్రమ అవుతుంది.

**తత్** అనే శబ్దము మృత్యు భయాన్ని పోగొడుతుంది. మనకు తెలియాల్సినదేమంటే మృత్యువుకెప్పుడూ కూడా బాహ్య పరిస్థితులు కారణం కాదు. ఇంజక్షనిస్తే వికటించడం, ఆకలితో చచ్చిపోవడం, కత్తితో పొడిస్తే చనిపోవడం యివి పైకి మనకి కనిపిస్తోన్నా కూడా అసలు కారణం అది కాదంటున్నారు. మీలో ప్రాణశక్తి లోపిస్తే చనిపోతారు తప్ప మరో కారణం లేదు.' అంటున్నారు ఋషితుల్యులు, దివ్యాత్మలు.

**సవితుః** ఆకాశంలో సూర్యుడు ఉదయించకపోతే సృష్టి మొత్తం ఆగి పోతుంది. నెలల తరబడేం అక్కర్లేదు. ఆ సూర్యకిరణాల వల్లే ఈ ప్రపంచం యిలా ఉంది. ఆ సూర్యుణ్ణి కూడా నడిపిస్తున్న శక్తి 'సవితా శక్తి' సూర్యుని ఆత్మ. ఆకాశానికి కూడా స్పందన కలుగజేసేటువంటి శక్తి అది. *సెకనుకు కొన్ని వేల కిలోమీటర్లు వ్యాకోచిస్తూ సాగుతోంది ఆకాశం. దానికీ ఆ సవితే కారణం.* ఈ 'సవితుః' అనే శబ్దం 'ఓ మనిషీ! నీవు కూడా ఆ సూర్యునివలే శక్తి వంతుడుగా, తేజస్విగా మారు అని చెప్తుంది. **సవితస్తుపదం వితనూతి ధ్రువం మనుజో బలవాన్ సవితేత్త భవత్.** ఆ సవితుః అనే శబ్దము మనల్ని సూర్యునిగా మార్చేస్తుంది. సంపూర్ణ సృష్టిని నియామకం చేసే సూర్యుడిలా మనల్ని శక్తివంతులుగా మారుస్తుంది.

ఒకసారి పరమపూజ్య గురుదేవులైన శ్రీ పండిత శ్రీ శ్రీరామశర్మ ఆచార్య దగ్గరికి కొంతమంది సైంటిస్టులొచ్చారు. ఏవో మాటల సందర్భాన **శాంతికుంజ్‌లో కూర్చున్న గురుదేవులు సూర్యుడియొక్క టెంపరేచరును 5 డిగ్రీలు తగ్గించారాయన.** అలా తగ్గిస్తూ ఆ అధునిక సైంటిస్టులకు యిలా చెప్పారు. "ఈ సూర్యుడి వేడిని (Temperature) యింకా తగ్గించవచ్చు నాయనా! కానీ ప్రపంచం అతలాకుతలమవుతుంది." అన్నారాయన. ఈ సూర్యుడి శక్తిని తగ్గించిన మన గురుదేవులు ఏ స్థాయిలోని వారో కదా! అలాంటి మహాత్ముడికి శిష్యులమని చెప్పుకుంటూ, భక్తులమని చెప్పుకుంటూ ఎలాంటి కోరికలు కోరుకుంటున్నామో చూడండి. 'నా తలనెప్పి తగ్గించు!' 'మా అమ్మాయి పెళ్ళి చేయి!' 'మా అబ్బాయికి ఉద్యోగం వేయించు' యివి మన కోరికలు వాడెవడో ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకెళ్ళాట్ట. నీకేం కావాలోయ్! అన్నాట్టాయన. 'ఓ నాలుగైదు రూపాయలిప్పించండి కూరలు కొనుక్కెళ్ళి మా ఆవిడచేత కూరచేయించుకుంటూన'న్నాట్ట. అలా ఉంటాయి మన మూర్ఖపుటాలోచనలు. సవితుః అన్న శబ్దం మనల్ని ప్రాణశక్తి వంతులుగా తయారు చేస్తుంది.

**'వరేణ్యం'** : ముళ్ళు గుచ్చుకుంటాయని గులాబిచెట్టు పెంచుకోకుండా ఉండంగదా ? ముళ్ళు ముట్టుకోకుండా గులాబి కోసుకుంటాం. అలాగే ఎదుటివాడి చెడును పట్టించుకోకుండా అతనిలో ఉండే మంచినే చూడగలగటం నేర్పిస్తుందీ 'వరేణ్యం' అనే పదం.

మనిషి మనస్తత్వాన్ని గురించి చెప్తూ ఓ ప్రముఖ కవి 'అందరికంటే ముందు రా. అందరి కన్నా చివరన వెళ్ళు' అన్నాట్ట. ఏ పేరంటంలోనో, సభలోనో అందరూ కూర్చొని ఉండగా అప్పుడే వచ్చి కూర్చున్న అక్కయ్యగారి గురించి అమ్మలక్కలంతా చర్చించుకునేందుకు తెగ ఉబలాట పడిపోతారు. ఆవిడలో ఉన్న చెడు మొత్తం ఎంతో చాకచక్యంగా వెలికితీసి పంచుకోజూస్తారు. అలాగే ఏ సభలో పొరపాటున ఏపనో గుర్తొచ్చి ముందు లేచి వెళ్ళిపోతే ఆ వ్యక్తి యొక్క గుణగణాలు, చెడు అలవాట్లు చక్కగా తేటతెల్లం చేస్తూ ఓ పెద్ద చర్చ జరుగుతుందక్కడ. యిది చాలా అసహ్యాకరమైన విషయం. యిలాంటి మనస్తత్వం ఆధ్యాత్మికతకు అసలు పనికిరాదు. మన

**ఆలోచనలలో, మాటలలో శ్రేష్ఠత ఉండాలి. ఎప్పుడూ మనం అందరిలోనూ మంచినే చూడగలగటం ముందు మనకే మంచిది. మనకే మంచి జరుగుతుంది.** గాయత్రీమంత్రంలోని 'వరేణ్యం' అనే ఈ శబ్దము మనకలాంటి శ్రేష్ఠత్వాన్ని, తేజస్సునూ యిచ్చి వజ్రంగా మారుస్తుంది.

భర్గో : పాపము, పుణ్యము అనే పదాలు కేవలం భారతీయ సంస్కృతికి చెందినవి. మిగతా దేశ భాషలలో కనబడనటువంటివి. SIN అనే పదం ఇంగ్లీషులో పాపము అనే అర్థాన్నిచ్చినా పుణ్యమనే మాటకి పాపం వాళ్ళ డిక్షనరీలో ఏ పదమూ లేదు. దాన్ని బట్టి మనం ఎంత పుణ్యవంతులమో తెలుస్తుంది. కేవలం భారతీయ శబ్దావళిలోనే ఉన్నటువంటి పుణ్యమనే ఈ మాటయొక్క శక్తి, భావము ఈ పుణ్య భూమిలో పుట్టిన మనకు తెలుస్తుంది. ఈ 'భర్గో' అనే పదము పాపరహితుడుగా జీవించు అని చెప్తుంది.

ఆ మధ్య ఒకావిడ మాష్టారి దగ్గరకొచ్చి ఏదో సందర్భంలో "దోమను చంపుతుంటే నాకు చాలా బాధనిపిస్తుంది మాష్టారూ !" అందిట. దోమని చంపితే పాపమొస్తుంది కదా ! అందుకని చంపకూడదని ఆవిడ భావన. కత్తితో పొడవడం, విషంపెట్టి చంపడం లాంటివి మాత్రమే హింసనుకుంటాం. పరుషమైన మాటలతో తిడుతూనో యితరుల్ని బాధపెట్టడం, ఏడిపించడం అన్నిటికన్నా పెద్ద హింస. అలాంటివారు ఎంతో పాపాన్ని మూట కట్టుకున్నవాళ్ళవుతారు. మాష్టారి దగ్గరకొచ్చి దోమల్ని చంపడం బాధేస్తున్నదని చెప్పినావిడ కోడలు బయటపెట్టిందసలు రహస్యం. అత్తగారి చండ ప్రచండ వీరంగం, తిట్లను శాస్త్రోక్తంగా, రాగ యుక్తంగా, సందర్భోచితంగా వాడడంలో ఆవిడను మించిన వారు అసలెవరైనా ఉంటారా ? అనిపిస్తుందట. కోడలుగారు వివరించారు ఆశ్రమంలో ఖాళీ చూసుకొని.



అలా గాకుండా ఏ విధమైన పాపాలను మూటకట్టుకోని పుణ్యవంతులు తనలోని ప్రాణశక్తిని అధికం చేసుకోగలుగుతారు. మనకు ముఖ్యంగా తెలియాల్సిందేమంటే మనం చేసే పూజలు, ఉపాసనలు, దీక్షలు యివన్నీ పుణ్యానికి సంబంధించినటువంటివి కాదు. భగవద్గీతలో దీన్ని చాలా స్పష్టంగా చెప్పాడు. వేదాలు చదివినా, యజ్ఞాలు చేసినా 'నన్ను' తెలిసికోలేడని చెప్పాడాయన. **ఈ సుదీర్ఘ విశాలమైన మానవ పరిణామక్రమంలో మానవ శరీరధారిగా ఉన్న నేను చేయవలసిన పని ఏమిటి ? అది ప్రధానమైనది.** ఈ 'భర్గ' అనే శబ్దము దాన్ని తెలియజేస్తుంది.

దేవస్య : హిందీలో 'దేనా' అంటే యివ్వడం. నీ దగ్గరున్నది, నీ కెంతో వనికొచ్చేది అవతలివాడు కనీసం అడిగినవ్వుడైనా యివ్వగలగడం 'దేవస్య' అనే పదం తెలియజేస్తుంది. శిబి చక్రవర్తి ఓ డేగ కోసం తన శరీరంలోంచి మాంసం తీసిచ్చేస్తాడు. ఏమీ ఆశించ కుండా మనక్కావల్సింది దేవతా శక్తులు యిస్తూ ఉంటాయి. మనలో చాలా మంది దానాలు అవి చేస్తుంటారు.'వీడికిది ఇవ్వవచ్చా, వాడికిస్తే ఎలా ఉంటుంది.' అంటూ ఆలోచించి ఇస్తుంటాం. ఇది సరియైనది కాదని ఈ దేవస్య అదే పదం తెలుపుతుంది. మన ఇళ్ళలో కొందరు ఆడవారు 16 ఫలాల నోము వంటివి చేసుకొంటుంటారు. కాస్త ఖరీదు ఎక్కువైనా పెట్టి కొని తెచ్చి వాటిని పంచే నోమది. చూస్తూ-చూస్తూ అంతరేటు చెల్లించికొన్న మంచి మంచి పళ్ళు, ఫలాలూ పరాయి వాళ్ళకివ్వడానికి పాపం వారికి మన సొప్పదు. అందుకే వాళ్ళు కాస్త ఆలోచించి అత్తగారికి, అక్కచెల్లెలకి, చెల్లెలు అక్కకి, తల్లి కూతురుకి, కూతురు తల్లికి పంచుతుంటారు. ఇలాంటి స్వార్థపూరిత దానాలతో చేసే నోములు వొట్టి నిరర్థకము. అలాంటి వాటివల్ల ఏ విధమైన ఫలితాలూ రావు.

ఇంకో వర్గం వారున్నారు. వీరు మరీ ఆశపోత్తనంతో గోదానాలు అవి ఇవ్వడానికి సిద్ధమవుతారు. చవకగా ఓ వొట్టి పోయిన ఆవును తెగ బేరమాడి కొంటారు. ఆ బక్కచిక్కిన పాలివ్వని ఆవును తింటానికి తిండే సరిగ్గా లేని ఓ బక్కచిక్కిన బ్రాహ్మణుడికి దానం ఇస్తారు. దానం ఇచ్చిన వాడికీ తెలును ఇదెటూ పాలివ్వదు. బ్రాహ్మణుడికి ఉపయోగపడదు అదేరోజున అమ్మేసుకుంటాడని. దాన్ని కొనుక్కున్న వాడు ఖచ్చితంగా కసాయవాడేనని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దాని చర్మం వొలిచి సొమ్ము చేసుకుంటాడని విడమరచి చెప్పక్కర్లేదు. అందరికీ అన్నీ తెల్సినవే ఇవి. మరప్పుడు ఈ గోదానం చేసినవాడికి గోదాన ఫలితం వొస్తోందా? పాపమొస్తోందా ? మామూలు పాపం కాదు. తిరుగు లేని గోహత్యాపాపం వస్తుంది. అది గ్రహించుకోవాలి.

అన్నమయ కోశము దెబ్బతినటంవల్లే ఏ రోగమైన వచ్చేది. **అన్నదానం చేస్తే అన్నమయకోశములోని సమస్త దోషాలు పోతాయి. అన్నదాన విషయంలో బీద, గొప్ప తారతమ్మత అవసరం లేదు. ఆకలిగా ఉండటమే అర్హత.** పెళ్ళిల్ళు, పేరంటాళ్ళు. జరిగే చోట వద్దు, వద్దు అంటున్నా బలవంతంగా తినిపించటం సరియైనదికాదు. మన బంధువర్గాల్లోవారికి మనం అన్నం పెట్టటం అన్నదానం ఎలా అవుతుంది? ఇంగితాన్ని ఉపయోగించి దానధర్మాలు చేయటం "ఈ దేవస్య" అనే పదం చెప్తుంది. ఫలానా వాడికి ఈ వరం ఇవ్వడం వల్ల వాడు ఏదోరోజు నాకే ఎసరు పెడతాడు అని తెల్సినా దేవతలు వరమిస్తూనే ఉంటారు. అంతటి శక్తినిచ్చేది ఈ గాయత్రి మంత్రంలోని "దేవస్య" అనే శబ్దం. మనం కూడా యివ్వడం నేర్చుకోవాలి. తీసుకోవడం ఆపాలి. ఈ మానసికస్థితి లేనివారికి దేవతల సహాయం లభించదు. అంతటి ఉన్నత స్థితి నందజేయగల శబ్దము గాయత్రీమంత్రంలోని 'దేవస్య' శబ్దము.



**ధీమహి :** భగవద్గీత 16వ అధ్యాయమైన 'దైవీ సంపద్విభాగ యోగం'లో దైవీ గుణాల యొక్క పట్టిక ఉంది. దైవీ గుణాలను, దైవీ సంపత్తులను మనము ఎంత ఎక్కువగా అలవరచుకోగలిగితే ఆధ్యాత్మికతలో అంతగా అభివృద్ధిని సాధిస్తాం. అంతటి సామర్థ్యాన్ని ఈ 'ధీమహి' శబ్దం మనకిస్తుంది.

**ధియో :** బుద్ధిని వికసింపజేసుకోమని హెచ్చరి కజేస్తుందీ పదం. వేదాలు, శాస్త్రాలు మథించి జ్ఞానాన్ని పొంది స్వాధ్యాయంతో అను నిత్యం వివేకవంతుడిగా యింగితంతో బుద్ధిని వికసింప జేసు కుంటూండడం ప్రయత్న పూర్వకంగా జరగాలి. ఈ 'ధియో' అనే శబ్దము మనకా సామర్థ్యాన్నిస్తుంది.

'**యోనః** : అనే పదం యోగసాధకులుగా మన భౌతిక జీవితంలో ఎలా జీవించాలో చెప్తుంది. మన శక్తియుక్తులు, సాధనా సంపదలు అవి కొద్దిగానీ, గొప్పగానీ మనకోసం తక్కువ భాగాన్నుపయో గించు కోవాలి. మిగిలినదంతా ప్రపంచానికి పంచి పెట్టేయగలగాలి. **అలాంటి వారిని గాయత్రీ ఉపాసకులంటారు.** గాయత్రీ మంత్ర సాధన చేస్తోన్నవాడు అలా జీవించాలి. పూర్వం బ్రాహ్మలు అలాంటి విశేషమైన జీవితాన్ని గడిపేవారు. అందుకే అంత మర్యాద లభించేది వారికి. తన దగ్గరున్న జ్ఞానాన్ని విద్యార్థులను పోగుచేసుకొని వారికి పంచిపెట్టేవారు. ఆఖరికి వారి దగ్గరున్నవన్నీ అలా చుట్టుపక్కల వాళ్ళకి పంచేసేసి రాత్రి పడుకునే వేళకు ఖాళీ చేసేసేవారు.

రాత్రివారు భోజనం చేశాక కట్టుకున్న బట్టలు, పక్క బట్టలు, తోమిన గిన్నెలు తప్ప మిగతా సమస్తమూ పంచేసేవారు. పప్పు, ఉప్పు, ధాన్యాలు ఏమీ ఉండేవి కావు. మొత్తం ఖాళీ. శుభ్రంగా కడిగి బోర్లించేవారు. సుధాముడి గురించి మనకి తెలిసిన కథ దరిద్రంగా

బతికాడని. అతనిలో బ్రాహ్మణత్వం ఉండేది. అందుకే శ్రీకృష్ణుణ్ణి మెప్పించగలిగాడు.

షిర్డిసాయిలో బ్రాహ్మణత్వం ఉంది. ఆ రోజుల్లోనే రెండు మూడు వందల రూపాయల దాకా దక్షిణ వచ్చేది. ఆ రోజుల్లో ఆ డబ్బు చాలా ఎక్కువ యీ రోజులతో పోలిస్తే. ఆ మొత్తం పంచేసేవాడాయన. ఆ సమయానికి వచ్చిన వాళ్ళదృష్టం. గాయత్రీ స్వరూపుడాయన. బ్రాహ్మణత్వం స్పష్టంగా కనిపిస్తుందాయనలో మహమ్మదీయుడా ? హిందువా ? చౌదరిగారా ? మాలవారా ? అనేది కాదక్కడ. **బ్రాహ్మణత్వం అనేది ఓ మానసిక స్థితి. శ్రేష్ఠమైన' దైవీ గుణాల రాశి.** ఏసుప్రభువులో కనిపిస్తుందది. మహమ్మదులో కనిపిస్తుందది. వాళ్ళకోసం చాలా తక్కువుపయోగించు కుంటారు. యితరులకోసం ఎక్కువ శాతం వినియోగిస్తారు.

గంగానది ఒడ్డున ధునీవాలా బాబా ఉండేవారు. ఎవరికేది కావాలన్నా ఆ నది ఒడ్డున చిన్న గుంటతీసి అందులోంచి తీసిచ్చేసేవారు. పిల్లల పెళ్ళిళ్ళ వంటి వాటి ఖర్చుకు అవలీలగా యినుకని బంగారు రజనుగా మార్చేసి పంచేసేవారు. అన్న సంతర్పణలు, అనేక మహత్యాలు చేసిన ఆ మహనీయుడు చెట్ల కిందే ఉండేవాడు. అదే చాలనిపించే దాయనకి. అదీ బ్రాహ్మణత్వం.

మనకు ఫ్రిజ్‌లు, బ్యాంక్‌లు, బీరువాలు, లాకర్లు వచ్చాక దాచుకోవడం అలవాటైంది. బ్రాహ్మణత్వం స్విస్ బ్యాంక్ లాకర్లలో బంధింపబడింది. గాయత్రి మంత్రంలోని 'యోనః' శబ్దము మనకా విశాల మానసిక స్థితి నందిస్తుంది.

**ప్రచోదయాత్ :** పూజ్యగురుదేవులు ఓ సందర్భంలో "భారతీయుల్లో ఉన్న పెద్ద రోగం పక్కవాళ్ళని ప్రోత్సహించ లేకపోవడం



ఉత్సాహపరచ లేకపోవడం. మంచి మార్గంలో వెళ్తున్న వాళ్ళని కూడా ప్రోత్సహించ లేకపోవడం చాలా అసహ్యకరమైన రోగం." అన్నారు. ఒకే కుటుంబ సభ్యుల్లో కూడా మంచి పని చేస్తున్నప్పటికీ ఏడ్చావులే అనో, గొప్పేలే అనో అంటూ నిరుత్సాహ పరచడం, ప్రోత్సాహాన్నందించ లేకపోవడం చాలా విచారకరం. ప్రపంచాన్ని తన ఉపన్యాసాలతో ఉర్రూత లూగించిన వివేకానంద మొదట్లో తన జ్ఞానాన్ని భారతీయులకే పంచేందుకై ప్రయత్నించాడు. ఒక్కడూ వినిపించుకోలేదు. దానిపట్ల ఎవరూ ఉత్సాహం చూపించలేదు. పాపమా మహనీయుడు ఎంతో వ్యధచెందాడు. ఆయన ప్రతిభను గుర్తించిన విదేశీయులు బ్రహ్మరథం పడుతున్నప్పుడు 'ఓహో ఆయన చెప్పే విషయాలు చాలా గొప్పవి కాబోలు' అనుకొని విదేశీయుల గొంతుతో మనవాళ్ళూ గొంతు కలిపారు జై జై అని. యిది చాలా సిగ్గుపడాల్సిన అంశము. ఒకే కుటుంబ సభ్యుల్లా చుట్టపక్కల వాళ్ళతో కలిసిమెలిసి ఒకరినొకరు ఉత్సాహ పరచుకుంటూ ముమ్ముందుకు కలిసి మెలిసి సాగిపోయే పెద్ద మనసును ప్రసాదించే శబ్దము ఈ "ప్రచోదయాత్". అనే శబ్దము.

అంతటి గాయత్రీ మంత్రాన్ని ఎవరికివారు విడివిడిగా చేసుకోవడం గమనించిన గురుదేవులు ఎంతో ఆవేదన చెందారు. అది సామూహిక మంత్రం. ప్రతి మానవుడూ సాధ్యమైనంత మందిని సమీకరించుకొని చేయవలసినది. గాయత్రీ మంత్రార్థంలో కూడా ధియో యోనః అని ఉంటుంది. మా బుద్ధులను సన్మార్గమువైపు మళ్ళించుగాక ! అనే ప్రార్థనది. పూజ్యగురుదేవులు యిక్కడో రహస్యాన్నందించారు. ఒక్కొక్కరూ ఒక్కో కొవ్వొత్తి చీకటిపడ్డాక ఎవరింట్లో వారు వెలిగించుకొని చదువుకుంటే ఒక్కొక్కరికీ ఒక్కో కొవ్వొత్తి వెలుగే వస్తుంది. అలా కాకుండా 24 మంది విద్యార్థులు తలా ఒక కొవ్వొత్తి తెచ్చుకొని ఒకే చోట వెలిగించుకు పెట్టుకొని

చదువుకుంటే అక్కడి వాళ్ళకి ఒక్కొక్కరికీ విడి విడిగా 24 కొవ్వొత్తుల వెలుతురు అందిందికదా ! దీన్ని అర్థం చేసుకోవాలి.

అలాగే ఉదాహరణకు ఓ 24 మంది కలిసి ఏదో ఒక మంత్రాన్ని (గాయత్రీ మంత్రమే కానక్కరలేదు.) ఓ వెయ్యి సార్లు ఉచ్చారణ చేయగలిగితే ఆ మంత్ర శక్తి మహిమ ప్రతి ఒక్కరి మీద విడివిడిగా ప్రభావం చూపిస్తుంది. ఒక్కొక్కరూ 24000 మంత్ర జపం చేసిన వాళ్ళవుతారు. అదే గాయత్రీ మంత్రమైతే ఓ గంట జపం 24 మంది కలిసి చేయగలిగితే ఒక అనుష్ఠానానికి సమానమవుతుంది. సాధారణంగా ఒక గంటకి వేయి సార్లు ఉచ్చరించగలుగుతాం. 24 మంది ఓ గంట సేపు గాయత్రీ మంత్రజపం చేయగా వచ్చిన ఆ అద్భుతమైనటువంటి శక్తి తరంగాలు ప్రతి ఒక్కరికీ విడివిడిగా అంతంత శక్తినిస్తుంది. దానికన్నా యింకా శక్తివంతమైనదేమంటే గాయత్రీమంత్ర లేఖనం. ఒక్కరికన్నా ఎక్కువమంది సామూహికంగా ఓ చోట చేరి గాయత్రీ మంత్రాన్ని చక్కటి ఏకాగ్రతతో వ్రాయడం వల్ల ఎన్నోరెట్ల గాయత్రీశక్తిని ప్రోది చేసుకున్నవారవుతాము. ప్రాణవంతులుగా తీర్చిదిద్దబడతాము. దీనికి మించిన అనంతమైన శక్తిని సము పార్జించుకునే విధివిధానాలు యింకా ఎన్నో ఉన్నాయి. వాటిని తెలుసుకోవాలనే ఉత్సాహం ఉన్నవారు సమర్థసద్గురు వేదపీఠం - తెనాలి వారికి వ్రాసి తెలుసుకోగలరు. యిక్కడ ప్రధానమైన ఉద్దేశం ఏమంటే సామూహికత. దానిలో ఉన్న గొప్పదనమును అందరికీ పంచేందుకే యీ తపనంతా అని విజ్ఞులు గమనించ ప్రార్థన.

నేడు గురువుల యొక్క ప్రజ్ఞావిశేషం చేత పృథ్వి స్వర్గంగా మార్చేటువంటి బృహత్ప్రణాళిక సాగుతోంది. పృథ్వీగ్రహ చరిత్రలో సకల సమర్థ సద్గురువులు, ఋషికూటములు వీరందరి తపశ్శక్తి దీనికై ధారపోస్తున్నారు. భూమిని స్వర్గంగా మార్చాలంటే ముందు మనమంతా



అమరులం అవాలి. అంతేగానీ మనందరం స్వర్గంలోకి వెళ్ళడం కాదు. లేకపోతే అక్కడెక్కడో ఉన్న స్వర్గాన్నిక్కడ పెట్టడంకాదు. ప్రస్తుతం భూమ్మీదున్న వారెలాంటి వారంటే స్వర్గాన్ని కూడా నరకం చేయగల శక్తివంతులు. కాబట్టి మనకు మనంగా మొట్టమొదట అమరులమవాలి. అమరత్వం రావాలంటే కామధేనువు యొక్క పాలు తాగాలి. నేను ఆత్మను అనేటువంటి జ్ఞానం ఏ క్షణంలో వస్తుందో ఆ క్షణంనుంచీ మీలో అమరత్వం వచ్చేస్తుంది. నేను ఈ శరీరాన్ని అనే భావనున్నంతవరకూ చచ్చిపోతూనే ఉంటాం. అందుకే జ్వాలాకూల్ మహర్షి మనల్నుద్దేశించి 'మీరు చచ్చిపోడానికలవాటుపడి చచ్చిపోతున్నారు. కావాలని చచ్చిపోతు న్నారు. అలవాటుపడ్డ ప్రాణం మాటిమాటికీ పోతూ వస్తూ ఉంది. ఆ అలవాటు మానుకుంటే నీవమరుడవే' అన్నారాయన. అది విన్నప్పుడు 'ఛ ఊరుకోండి! మరీ మాటిమాటికీ చచ్చిబతికే అలవాటు అంత యిదిగా ఎందుకవుతుంది ?' అనడిగారట ఎవరో గురుదేవుల్ని.

కేవలం కొన్ని సంవత్సరాల క్రితం మాత్రమే అలవాటయిన మనకున్న ఏ కాఫీతాగే అలవాటో, నశ్యం పీల్చే అలవాటో, మానుకోలేని వాళ్ళం వేలవేల సంవత్సరాలపాటు, జన్మలు జన్మలు చచ్చిపోతూ, బ్రతకుతూ అలవాటయిన మనల్ని మానమంటే ఎలా మానగలుగుతాం ? కాబట్టి ఏ కామధేనువునో ఆశ్రయించాల్సిందే తప్ప మనం అమరులం కాలేం. అతి సమీప కాలంలో ఈ భూమ్మీద మానవులుండరు. దేవతలే ఉంటారు. దేవతలు అమరులు. అమృతపానం చేసినవారు. కామధేనువు వారి సొంతము. కామధేనువు అంటే 'నేను అమరుణ్ణి. నేను ఆత్మను అనేటువంటి ఎరుకును కలిగి వుండడం.

కాబట్టి యింతవరకు ఉపేక్షించిన ప్రకృతి యికపై మనమీద కనికరం చూపించదు. మొట్టమొదటి ఆధ్యాత్మిక సంస్థల్లో ఈ మూడింటినీ నేర్వాలి.

మొట్టమొదటి ప్రేమ-పరశువేది. రెండవది తపస్సు-( వృక్షము. మూడవది నేను ఆత్మను అనే ఎరుక-కామధేనువు.

**ఈ మూడు మానసిక స్థితులు కలిగినటువంటి వ్యక్తి య అనబడతాడు.** అంటే ప్రేమతో అందరినీ కలుపుకుంటూ మెలిగేవా తక్షణం పనిచేయగలగడం, లక్ష్యంకోసం తపించడం వంటి లక్షణా కలిగినవాడు-నేను అమరుణ్ణి, ఆత్మస్వరూపుణ్ణి. అంతటా వ్యాపి ఉన్నవాడిని అనేటటువంటి జ్ఞానం ఉన్నవాడు. వాడి దగ్గర పరశు లేక చింతామణి ఉన్నట్టే. కల్పవృక్షం కింద ఉన్నట్లే. వాడిద కామధేనువు కూడా ఉన్నట్లే. అలాంటి యోగాన్ని గాయత్రీ మ జపంతో సాధించవచ్చని అతిశయోక్తులు చెప్పడం గానీ, అసత్యమాడ గానీ చేతగాని ఋషులు, సత్యవాక్పరిపాలకులైన గురువులు మన ప్రబోధిస్తున్నారు.

యీ పైవాక్యాలకు స్పందించినవారు మీ మీ అభిప్రాయ వెంటనే సమర్థసద్గురు వేదపీఠము - తెనాలి వారికి వ్రాయండి ! మీ సలహాలు, సూచనలు కూడా ఎంతో అవసరమని తెలి జేస్తున్నాము. యీ ఉత్తరం కోసం ఎందరో దివ్యాత్మలు కు వేచివున్నారని మరవకండి !

ఓం శాంతిః శాంతిః శాంతిః

జై మహాకాల్ ! జైజై మహాకాల

mission
SSS-Hyderabad,
Phone: 2383